# తెలుగు జ్యోతి

తెలుగు కళా సమితి వారి సారస్వత మాస పత్రిక

# TELUGU JYOTHI

*A Literary Magazine*

*from The Telugu Fine Arts Society, Inc.*

మీ యందరకూ ప్రజోత్పత్తి దీపావళి మరియు ఆంధ్రప్రదేశ్ అవతరణ శుభాకాంక్షలు





[redacted]

Non-Profit
Organization
Bulk Rate
U.S. Postage
PAID
[redacted]

NOVEMBER 1991

Address Correction Requested

# SWARNA JEWELERS

*Dealers in*

## 22 Kt/24 Kt Jewelry & Gold

* Bangles
* Chains
* Rings
* Necklaces
* Coins
* Bars
* Kadas
* Chains
* Laxmi & Ganesh Coins
* Corals & Jades
* Silverware

* ALSO DIAMONDS & DIAMOND JEWELRY BY ORDER

invite you to their new show room at

284 Queen Anne Road
Teaneck, NJ 07666

11 AM to 7 PM EVERYDAY EXCEPT TUESDAY

**Phone: (201) 836-8802**
**Fax: (201) 836-4640**

Latest Designs
Excellent Workmanship
Reasonable Prices
Guaranteed Quality

Directions: **From Route 80 East & NJ Turnpike North:** Take exit 70 and follow 70B for Teaneck - Turn left at third light onto Queen Anne Road. **From Route 4:** Take exit for Queen Anne Road. **From NY City:** GW Bridge to Route 80 local and exit 70. Left on 1st light and left on third light onto Queen Anne Road.

*We also specialize in Mail Order & Exhibition Sales*
Krishna Rao & Jayabharahi Korapati

# తెరతీసి చూడు...

ఆ రోజు చక్రవర్తికీ, నాకూ చాలా సేపు వాదోపవాదాలు జరిగాయి.

"రచయితగా నేను సంపాదిస్తున్న డబ్బును, కీర్తిని చూసి అసూయతో నన్ను విమర్శిస్తున్నావే తప్ప నీ వాదనలో అర్థం లేదు" అన్నాడు చక్రవర్తి చివరికి. నాకు ఒళ్లు మండింది ఆ మాటలతో. బాల్యం నుండీ స్నేహితుడు చక్రవర్తి నాకు. ఇదా వీడు నన్ను అర్థం చేసుకున్నది!

"రచయితగా నువ్వు డబ్బు సంపాదిస్తున్నావంటే అంగీకరిస్తాను కాని, కీర్తిని సంపాదిస్తున్నాననుకుంటే అది కేవలం నీ భ్రమ. నీ రచనలు సమాజానికి ఎంతవరకు ఉపయోగపడుతున్నాయని ఒక్కసారైనా ఆత్మ విమర్శ చేసుకున్నావా? మానవత్వపు విలువలను, నైతిక ధర్మాలను విస్మరింపచేస్తూ యువతీ యువకుల మనస్సులను కలుషితం చేస్తున్నది నీ సాహిత్యం. సమాజానికి హితవు బోధించవలసినది సాహిత్యం అంటే, ఆ సూత్రాన్ని నువ్వు నిర్లక్ష్యం చేసి సంఘానికి తీరని ద్రోహం చేస్తున్నావు. యువతను కర్తవ్యం నుండి, బాధ్యతల నుండి దారి మళ్లించి వాళ్లను అందమైన వూహా లోకాల్లో విహరింపచేస్తున్నావు. నువ్వు ఒప్పుకున్నా, ఒప్పుకోకపోయినా నా అభిప్రాయం యిదే!"

నా మాటలకు ముఖం మాడ్చుకున్నాడు చక్రవర్తి. ఆ తర్వాత లేచి వెళ్ళిపోయాడు. నవ్వుకున్నాను నేను. నిజం నిష్ఠూరంగానే వుంటుంది మరి! అయినా మా యిద్దరికీ యిది మామూలే. ఇద్దరం కలిసినప్పుడల్లా యిలా వాదించుకోవడం, వెంటనే దాన్ని మర్చిపోయి స్నేహితుల్లా కలిసిపోవడం అలవాటే! అయినా నేను అంత సూటిగా, నిర్మొగమాటంగా మాట్లాడి వుండకూడదేమో అనిపించింది చక్రవర్తి వెళ్లిపోయాక. ఎంత స్నేహితుడైతే మాత్రం నొచ్చుకోకుండా వుంటాడా?

* * *

తలుపు దబదబా తడుతున్న శబ్దం విని నిద్ర మేల్కొన్నాను. లైటు వెలిగించి టైం చూశాను. పన్నెండు కావస్తోంది. ఇంత రాత్రప్పుడు ఎవరై వుంటారా అనుకుంటూ వెళ్లి తలుపుతీశాను. ఎదురుగా చక్రవర్తి. చాలా ఆందోళనగా వున్నాడు మనిషి.

"ఏమిట్రా యింత వేళప్పుడు వచ్చావు?" ఆశ్చర్యంగా అడిగాను. "రవిని పోలీసులు పట్టుకెళ్లారట. ఏదో వీడియో పార్లర్‌లో బ్లూ ఫిలిమ్ చూస్తుంటే అందరినీ త్రీ టవున్ స్టేషన్లో మూసేశారు. ఆ స్టేషన్ సబ్ ఇన్‌స్పెక్టర్ మనోహరం నీకు మంచి ఫ్రెండు గదా! వెళ్లి విడిపించుకొద్దాం పద" కంగారుగా అన్నాడు చక్రవర్తి. రవి చక్రవర్తి పెద్ద కొడుకు. పదహారేళ్ల కుర్రాడు. ఇంటర్మీడియెట్ చదువుతున్నాడు.

మనోహరంతో మాట్లాడి రవిని స్టేషన్ నుంచి విడిపించుకొని బయటకు వచ్చాము. ఏడుపొక్కటే తక్కువ రవికి. తలెత్తి మా ముఖాలు చూడటానికి కూడా జంకుతున్నాడు.

"రవీ! చదువుకోవలసిన వయసులో యిలాంటి ఆలోచనలు ఎందుకొచ్చాయి? స్నేహితులు బలవంతం చేసి తీసికెళ్లారా?" అనునయంగా అడిగాను. కాసేపు ఏమీ మాట్లాడలేదు రవి. తర్వాత మెల్లగా అన్నాడు.

"ఎవరూ బలవంతం చేసి తీసికెళ్లలేదు అంకుల్! నాకై నేనే వెళ్లాను. ఈ రోజు నేను చదివిన ఒక నవల్లో బ్లూ ఫిలిమ్స్‌ను గురించి, అందులోని దృశ్యాలను గురించి ఎంతో వివరంగా వ్రాశారు. ఆ నవల చదివిన తర్వాత అలాంటి చిత్రాలు చూడాలని నాలో ఆసక్తి కలిగింది. అందుకే ధైర్యం చేసి వెళ్లాను" అన్నాడు.

"ఏం నవల అది?" యథాలాపంగా అడిగాను.

"తెర తీసి చూడు" గొణిగాడు రవి. తలెత్తి చక్రవర్తి ముఖంలోకి చూశాను. తెల్లగా పాలిపోయి వుంది వాడి ముఖం! ఆ నవల వ్రాసింది చక్రవర్తి!


— ఇ.టి.రామారావు


WE ARE #1 AND THE OLDEST GOLD DEALER IN TOWN

**JEWELS INDIA INC.**
**at Sam & Raj**

The Trendsetters in diamond & Gold jewelry

**24 KT. Bangles**
CHAINS & KARA BARS & COINS
**22 KT. Jewelry**
CORAL JADE PEARLS ETC.



Gold $20.00 oz over the London Closing Rates
All merchandise sold will even be guaranteed & approves in India by
**Jewels de paragon** Bangalore - 560 001

GOLD LINES
(718) 507-1222
(718) 507-1523

MAIL ORDERS ACCEPTED
Closed Tuesdays

**In case of any problem, just tell us and we will make good your loss even after you return from India.**
**We trust and respect your word why go somewhere else?**
**DO NOT SETTLE FOR LESS—BUT THE BEST**

**37-08 74th Street, Jackson Heights, NY 11372**




*While You Are in India Visit:*
**JEWELS DE PARAGON**
Diamond Merchants, Jewelers & Manufacturers
Ranthnam's Complex, 10/5 Kasturba Road
(Opp. Mahatma Gandhi Park) Bangalore-560 001
TEL: 577024 - 579636
JEWELRY PIONEERS IN U.S.A. & INDIA




# తెలుగు జ్యోతి

**********************

సంపుటి:8 నవంబరు 1991 సంచిక: 11

**********************

**THE TELUGU FINE ARTS SOCIETY, INC.**

(A TAX EXEMPT AND NOT FOR PROFIT CORPORATION)
P. O. Box 11104, New Brunswick, NJ 08906.

**తెలుగు కళాసమితి**



**Board of Trustees**
**1990 & 1991**

*President*
Dr. M. P. Bhavaraju
1061 Vail Road
Parsippany, NJ 07054
(201) 334-4586

*Vice President*
Mr. Mahesh Saladi
(718) 728-4928

*Secretary*
Dr. K. V. Rao
47-07, Burling St
Flushing, NY 11355
(718) 886-4647

*Treasurer*
Mr. Krishna S. Vemuri
(908) 249-8468

**Committees**

*Annual Events & Youth Activities*
Ms. Kalpana Chamarthi
(201) 473-0798

*Membership Services*
Mr. Venkata N. Meka
(201) 947-0910

*Special Programs*
Dr. M. D. N. Rao
(812) 378-4927

*Philanthropic Projects*
Mr. Munagala V. Ramana
(908) 888-9548

*Community Affairs*
Mr. Satya N. Jasti
(718) 672-1024

**Editor, Telugu Jyothi**
Dr. Kidambi Raghunath
1 Woodlake Drive
Piscataway, NJ 08854
(908) 463-0876



We acknowledge with thanks Mr. Thotakura Raghu, Editor and the Management of Andhra Jyothi Weekly and Mr. K.V. Govinda Rao, Editor of Wisdom Magazine for permitting us to publish articles from their magazines.
-TFAS & TJ Committees.


## మామాట

ఇన్ని రోజులయిన తరువాత విజన్ పబ్లిషర్ అధినేతలు రాజారావు, శీహరిబాబులు ఇక్కడకు వచ్చి కావలసిన సహాయం చేశారు. ఇకమీదట సాధ్యమైనంతవరకు ఈ తెలుగు స్క్రిప్ట్ ఉపయోగించడానికి ప్రయత్నిస్తాము.

ఉత్తర అమెరికా తెలుగు సంఘం తమ తొమ్మిదవ సమావేశం విశ్వ తెలుగు ప్రజా సమ్మేళనముతో జతజేర్చి మన న్యూయార్క్ న్యూజెర్సీ ప్రాంతంలో జరుపడానికి మన ప్రాంతీయుల సమ్మతి పై నిశ్చయించారు. ఈ సమావేశం జయప్రదం కావడానికి మనందరి సహాయం అవసరం.

మహామనీషి ఆరుద్ర యికమీదట డయాలిసిస్ మీద ఉండాలని డాక్టర్లు నిర్ణయించారు. ద్రవ్య రూపేణ ఎంతో మీ సహాయం ఎంతో అవసరం.

ఏప్రిల్ 1992 తెలుగు జ్యోతి నూరవ సంచిక. ప్రతి నెలా క్రమం తప్పకుండా ఉత్తర అమెరికా లో వెలువడుతున్న తెలుగు పత్రిక ఇది ఒక్కటేనేమో! నూరవ సంచికను ప్రత్యేక సంచికగా వెలువడించవలెనని మా అభిప్రాయం. మీ సలహాలు, రచనలు కావాలి. పంపిస్తారుగా.

పాఠకులకు దీపావళి శుభాకాంక్షలతో —

అట్టమీదిబొమ్మ:
దీపావళి తిమిరావళి—
తురగాచలం, బొంబాయి
ఆంధ్రప్రదేశ్—
పబ్లిసిటీ శాఖ

## విషయ సూచిక


1. తెర తీసి చూడు . ..ఇ.టి.రామారావు ....3
2. మామాట....................................................4
3. దీపావళి....................................................5
4. కాలి మువ్వలు..కథ..ప్రషాడార్కె.........................6,7
5. ముత్యాలవాన..............................................7
6. 20 ప్రశ్నలు...కే.వి.రావు....................................9
7. కవి రుద్ర ..గేయం..ఈశ్వర వేణుగోపాల్..........11
8. రుద్రగీతి ..గేయం..విజయ వడ్లమాని...12
9. జాలికథ...సీయస్సీ మురళి.......................13,14,17
10. గండపెండేరం..........................................15,17
11. వ్యాసం....మూర్తి భావరాజు..............................19
12. అధ్యక్షుల నుండి.........................................20
13. నమోదు ఫారం...........................................21
14. దీపావళి..గేయం..జయసుధ..............................23
15. గళ్ళనుడికట్టు..బి. సరోజినీ దేవి.........................23
16. ఆ—కలికాలం..గేయం..ఇందిర............................23
17. ప్రియ ..కథ..ఇ.వి.యస్. అచ్యుతవల్లి......24,25,26,27
18. వివాహ వేదిక..............................................29
19. బెజవాడ కథలు......లల్లాదేవి....................30,31,32
20. తనదాకా వస్తే..కథ..ఎ. రంగ..............................32
21. అత్తగారూ...కథ..సుభద్ర నోరి...........................33
22. అమెరికా—అప్పల అప్పారావు..పిప్పళ్ల................33
23. మోజు....విశ్వనాథ పావని శాస్త్రి.......34
24. మానర్స్...కథ..ఎం. కమల...............................35
25. పురుగు..గేయం...కనకప్రసాద్..........................35
26. జవాబులు...................................................36



**EDITORIAL COMMITEE:** Dr. Kidambi Raghunath, Dr. Murty P. Bhavaraju, Mr. Rama K. Chalikonda, Dr. K.V. R. Chary, Mr. Venkaiah Dama, Dr. Ben Gupta, Dr. Rama K. Jonnada, Ms. Indira Kolli, Dr. K. V. Rao, Mr. Srinivasa Rao, Dr. P. Venugopala Rao, Mr. Mahesh Saladi, Mr. Laxminarayana Tangirala.


==================================


ADVERTISEMENT DONATIONS:
Inside Full Page: $300, Half Page: $175, Quarter Page: $100 per year. For cover ads please call the editor. Our year starts in January and we usually prorate the ads thru December.


********************************************** ****


The articles published and the views expressed are those of the authors only and not necessarily reflect the opinions of either the editors or The Telugu Fine Arts Society.

TELUGU FINE ARTS SOCIETY
proudly presents

## A GRAND DEEPAVALI PROGRAM

Saturday, November 9, 1991, 5:00 PM
New Brunswick High School, New Jersey

5:00 PM **Deepavali Feast**
**An Exhibit on Telugus**

6:30 PM **Business Meeting**

7:00 PM **Cultural Program**

**MC - Parvati Ponnaluri**

**"Tillana"** - Harini Kumar
Nina Sivadasan

**Skit** **"Noukaru Patlu"**

by Andra Bhaskara Rao
Nishtala Durgaprasad
Mallela Ramana Murthy

**"Brahma kadigina padamu"**
- Lakshmi Sharma

**Light Songs - Various**
- Prema Harkara, etc.

**Play** **"Pelli Roju"**

by Madduri Bala
Vemuri Madhavi
Yerraguntla Raghunatha Rao
Murukutla Rajagopal
Kalidindi Sanyasi Raju
**Direction:** Appajosyula Sathyanarayana
**Music:** Ramarao Pemmaraju
Krishnaveni Sastry
**Production Help:**
Seshagiri Rao Vemuri
Prasad Avatapalli

# తెలుగు కళా సమితి

సగర్వంగా సమర్పించు

# దీపావళి శోభ

శనివారం, నవంబరు 9, 1991
సాయంత్రం 5 గంటలకు
న్యూబ్రన్స్‌విక్ హైస్కూల్, న్యూజెర్సీ

—కార్యక్రమం—

5:00 దీపావళి విందు
తెలుగు శోభ – ఎగ్జిబిట్

6:30 తె.క.స. వ్యవహారాలు

7:00 సాంస్కృతిక కార్యక్రమం

సంధాత – పార్వతి పొన్నలూరి

తిల్లాన—హరిణి కుమార్
నీనా శివదాసన్

ఏకాంకిక నౌకరు పాట్లు

—ఆంధ్ర భాస్కరరావు, నిష్టలదుర్గాప్రసాద్
మల్లెల రమణ మూర్తి

బ్రహ్మ కడిగిన పాదము –
లక్ష్మి శర్మ

లలిత సంగీతం
ప్రేమా హర్కార, యితరులు

నాటిక పెళ్ళి రోజు

నటీనటులు: మద్దూరి బాల
వేమూరి మాధవి
ఎఱ్ఱగుంట్ల రఘునాథరావు
మురుకుట్ల రాజగోపాల్
కలిదిండి సన్యాసిరాజు

దర్శకత్వం – అప్పాజోష్యుల సత్యనారాయణ
సంగీతం – రామారావు పెమ్మరాజు
కృష్ణవేణి శాస్త్రి
సహాయం – వేమూరి శేషగిరిరావు
ప్రసాద్ అవటపల్లి

మీ యందరకూ ప్రజోత్పత్తి దీపావళి శుభాకాంక్షలు

# కాలి మువ్వలు - ప్రసాదార్కె

**అప్పుడే యవ్వనంలోకి అడుగుపెట్టిన పదారేళ్ళ ముద్దుగుమ్మ బుగ్గల్లో చిదిమిన సిగ్గులా ఆకాశం ఎర్రగా వుంది.**

ఆ అందాన్ని నలుదిక్కులా ప్రచారం చెయ్యాలన్న తపనలో పక్షులు కిలకిలమంటూ అరుస్తూ ఆకాశాన ఎగురుతున్నాయి. పెరట్లో గన్నేరు మొక్కకి యివతలగా కూర్చుని కొబ్బరాకుల సందుల్లోంచి ఆకాశం కేసి చూస్తున్న కవిత కవితా కన్యకలా సుతారంగా వుంది.

తమ్ముడు రాటకి కట్టిన లేగదూడ కట్లు విప్పినట్లున్నాడు. ఆ దూడ చెంగున గెంతుతూ దొడ్డంతా కలియ తిరుగుతూంటే దాని మెడలో కట్టిన మువ్వలు గలగలమని శబ్దం చేస్తున్నాయి. ఆ శబ్దాలు కవిత మనసుండే లోతుల్లో మల్లెలతో సుతారంగా కొడుతున్న అనుభూతికి లోను చేస్తున్నాయి.

ప్రతి కుర్రదాని జీవితంలోకి ఓ కుర్రవాడు హీరోగా, ప్రియుడై తొంగి చూడక తప్పదనుకుంట! అలాంటి కుర్ర హీరో క్రిష్ణమూర్తి గాడు ఉరఫ్ కిష్టాయ్ గాడితో కవితకి పెళ్ళి అనే కబురు ఎలా పైకొచ్చిందో ఏమో - అంతా వాళ్ళని వధూవరుల్ని చూసినట్లు చూడ్డం ఆరంభించారు. ఇంట్లోని బామ్మలు, అత్తలు, పిన్నులు, అక్కలు, చెల్లెళ్ళు, బాబాయ్‌లు మావయ్యలు తలో జోకూ విసిరేసరికి కిష్టాయ్‌గాడి సని సిగ్గెసోడం, చాటు మాటుగా కవిత ఎదురుపడితే హీరో అయిపోవడం జరుగుతూంది. కిష్టాయ్ గాడి వ్యవహారం అలా వుంటే అసలేవిటో అర్థమయ్యీ కాని వ్యవహారంలో పడి తడబడి పోతూ గిన్నెల్ని తన్నెయ్యడం, గడపల్ని తన్నెయ్యడం, హఠాత్తుగా వరిగెత్తెయ్యడం లాంటివి చేసేస్తూ చాటు మాటుగా దడదడలాడే గుండెని అదుముకుంటూ 'అమ్మో! పెళ్ళే!!?' అని బెదిరిపోవడం కవిత వంతయింది. సిగ్గులు బుగ్గల్ని కమ్మెయ్యడం, ముసిముసి నవ్వులు పంటికింద నొక్కెయ్యడం లాంటివి చేస్తున్న కవిత తన కాలి పట్టాల సవ్వడితో బావ మనసు గుంజేస్తుంది.

ఆ సవ్వడి ఎటు వినవస్తే అటు కిష్టాయ్ మెడ తిరిగిపోతుంది. కాని కవిత కనబడదు. మనసు విలవిల లాడుతుంది.

ఈ పెళ్ళి ప్రసక్తి రాకముందు - అంటే రెండేళ్ళ క్రితం వేసంగి శలవుల్లో కిష్టాయ్ బావ, అత్తయ్య వాళ్ళు వచ్చినప్పుడు 'ఒరేయ్ బావ, ఏరా బావ' అంటూ చెట్టా పట్టాలేసుకుని దొడ్డంతా కలయతిరుగుతూ ఆడుకునే వారు. ఊరవతల సెత్తోటలోకి పోయి సపోటా చెట్టెక్కి సరిగా పండీ పండని పళ్ళని సగం సగం కొరికి క్రిందకి గిరవాటేస్తూండేవారు. బావకన్నా కవితే చిటికెలో ఎలాంటి చెట్టైనా ఎక్కేసి బావని వెక్కిరించేది. బావ ఉడుకు మోత్తనంతో "క్రిందకి దిగు ఉం... తంతా" అనేవాడు.

"అట్టే వాక్కు. నువ్వే ఉం...ని... నువ్వే ఉం... కొడుకుని. చెట్టెక్కడం చేతకాక పైగా తిడతావెందుకు?" అని మరింత వెక్కిరించేది.

"నువ్వు ఆడపిల్లవి కావు. దెయ్యానివి, రాక్షసివి, శూర్పణఖవి - నీతో పచ్చి" అంటూ 'ఛా' కొట్టేసి పారిపోయేవాడు కిష్టయ్య.

ఇప్పుడు కిష్టయ్య గొంతు కీచుతనం పోయి బొంగురయింది. మూమూగు మీసాల నవయవ్వనం పొడచూపుతోంది. నిక్కర్లలొంచి పాంట్లలోకి వచ్చాడు. కవిత పెద్ద మనిషయి ఏడాదయింది. ఇప్పుడిప్పుడే బుగ్గలు నునుపుదేరాయి. భుజాలు గుండ్రమయాయి. గుండెలు ఎత్తయాయి. ఇప్పుడు గౌనులు వేయడం లేదు. లంగా జాకెట్టు వేస్తూంది. ఓణీ వేసినా ఎక్కువ సేపు వుంచుకోదు. చిరాకని తీసేస్తూ వుంటుంది.

కిష్టయ్య చూపులు తన కొంతల్ని వల్లెవేస్తున్నాయన్న సంగతి ఓరకంట కవిత కనిపెట్టినా తెలియనట్లు అతని ముందు నించి పరిగెడుతుంది.

ఇదివరకటిలా కాకెంగిలి తింటూ భుజాల మీద చేతులేసుకుని చెంగున గెంతుతూ కబుర్లాడే కవితలా లేదిప్పుడు. బయటికి పోతే పక్కింటి వర్ధనమ్మతో చింతపిక్కలాడుతుంది. ఇంట్లో వుంటే పెద్ద వాళ్ళ మధ్య చేరి వంటింట్లో వాళ్ళ కబుర్ల మధ్య మాట కలుపుతుంది. కిష్టయ్యకి ఒంటరిగా చిక్కడం లేదు. ఎప్పుడన్నా చిక్కినా ఇది వరకటంత ఫ్రీగా మాట్లాడలేకపోతున్నాడు.

ఏమిటీ మార్పు? ఏమిటిది?

ఏమో ...

ఏమీ అర్థం కావడం లేదు.

సరిగ్గా అలాంటి సమయంలోనే పక్కింటి సిలక మాష్టారి మూడో అమ్మాయి కిష్టాయ్‌ని పిలిచింది. కిష్టాయ్ కదల్లేదు. మళ్ళీ నవ్వుతూ సైగ చేసింది 'రమ్మ'ని. కిష్టాయ్ వీథి అరుగు మీంచి ఇంట్లోకి చూశాడు. ఎవరూ తనని గమనించడం లేదు. ఈ వీథి మొగనించి అటు వీథి మొగ వరకూ చూశాడు. ఎవరూ వస్తున్న జాడ లేదు. మళ్ళీ సిలక మేష్టారి మూడో అమ్మాయ్ కేసి చూశాడు.

ఆ అమ్మాయ్ కళ్ళతోనే గదమాయిస్తూ రమ్మని పిలిచినట్లయింది. గబగబా ఆమె దగ్గరకెళ్ళి సైమెట్టు మీద కుడికాలు పెట్టి, మెట్టును బొటన వ్రేలితో రాస్తూ 'ఎందుకు?' అన్నట్లు చూశాడు.

"రావోయ్, కిష్టాయ్!" అంటూ ఆమె అరుగుమీంచి ఇంట్లోకి వెళ్ళింది. అప్రయత్నంగానే ఆమె వెంట వెళ్ళాడు.

"మా నాన్న స్కూలు కెళ్ళాడు. మా తమ్ముడు స్కూలుకెళ్ళాడు. మా అమ్మ మా బంధువుల ఇంట్లో ఊరగాయ పెడ్తుంటే సాయానికెళ్ళింది. కాబట్టి ఎవరూ లేరు. ఫరవాలేదు లోపలికి రా" అంటూ హాలులోంచి పక్క గదిలోకి తీసికెళ్ళింది. "అలా కూచో" అంటూ పందిరి మంచం చూపించింది. మంచం అంచున కూర్చున్నాడు.

ఆ అమ్మాయి మాటలో ఏదో తియ్యదనంతో కూడిన శాసనం వుంది. మాట తియ్యగానూ వుంది. శాసిస్తున్నట్లూ వుంది. ఆ అమ్మాయి సన్నగా పొడుగ్గా రివటలా వుంది. ఆమె అంత అందగత్తె కాకపోయినా మంచి ఆకర్షణ వుంది. ఎందుకు పిలిచినట్లు? గుండె దడదడలాడుతూంది కిష్టాయ్‌కి.

"ఇదిగో, ఇటు చూడు" అంది.

తలపైకెత్తాడు.

"కవితకీ నీకూ పెళ్ళట గదా?"

ఏం చెప్పలేదు. తల దించుకున్నాడు.

"కవితంటే ఇష్టమేనా?"

భుజాలెగరేసి గోళ్ళు గిల్లుకుంటున్నాడు.

అది ఇష్టమా, అయిష్టమా అన్నది అర్థం కాలేదు.

"కవితని ప్రేమిస్తున్నావా?"

'ఏమో' అన్నట్లు పెదవి విరిచి భుజాలు ఎగరేశాడు.

"ఇన్ని ప్రశ్నలు వేస్తున్నా ఒక్క దానికీ సమాధానం చెప్పవేమయ్యా? సిగ్గా? భయమా?"

ఆమెకేసి చూసి, నవ్వి తలదించుకున్నాడు.

"బహుశా, నేను నీ వయసు దాన్నే అయినా — నాకు రెండేళ్ళ క్రితమే పెళ్ళైంది. కాబట్టి పెద్దరికంతో మాట్లాడుతున్నాను. ఇకనైనా సిగ్గుపడకుండా ఓ మగాడిలా సమాధానం చెప్పు" అంటూ అతని భుజం తట్టింది.

సరిగ్గా అప్పుడు గమనించాడు. తనకు పరిచయమైన కాలి మువ్వల సవ్వడి. గబగబా అటూ ఇటూ వెతికినట్లు చూశాడు.

ఆ అమ్మాయి నవ్వుతూ "ఇదిగో ఇటు చూడు" అంటూ తన లంగాని మోకాళ్ళవరకూ పైకెత్తి "నేనూ, కవితా ఒకేసారి ఒకే రకం సి.ఐ.ఆర్. వెండి పట్టాలు ఒకే కొట్లో కొన్నాం" అంటూ చూపించింది.

ఆమె కాళ్ళకేసే చూస్తున్నాడు.

"పట్టాలు సరిగా కనిపిస్తున్నాయా" విసురుగా కదపడంతో లంగా పైకి దొర్లింది. కిష్టయ్య గబుక్కున మంచం అంచునుంచి లేచి ఖంగారుగా ఆమెని దాటి ముందుకు పోబోయాడు. లంగాని దించేస్తూ అతని చెయ్యిని పట్టుకుని మంచం వైపు లాగి కూర్చోబెట్టి "ఖంగారు పడకోయ్" అంది కళ్ళెగరేస్తూ కొంటెగా.

'ఇదెక్కడి రెడీ పిల్లరా బాబూ' అనుకున్నాడు మనసులో.

"ఇదో కిష్టాయ్ బాబు, నువ్వు నన్ను కాసేపు ప్రేమించాలి. ప్రేమించడం అంటే మరేం కాదు - నువ్వు నన్ను గట్టిగా హృదయానికి హత్తుకుని మత్తుగా 'నా హృదయేశ్వరీ' అనాలి. నా నుదుటిని ఒక ముద్దు పెట్టుకోవాలి. నీ మునివేళ్ళతో నా కురులు సవరిస్తూ బుగ్గల్ని చుంబించాలి. అలాలా కౌగిలిలో కరిగిపోతున్న సమయంలో సినీ హీరోలా హఠాత్తుగా నా పెదిమల్ని నీ పెదాలతో హత్తి గాఢంగా ముద్దెట్టెయ్యాలి. అలా ప్రారంభమైన కథ దానంతటదే అప్రయత్నంగా ముందుకు సాగిపోతుంది. ఏమంటావ్? రెడీయేనా?" అంటూ అతనికి దగ్గరగా జరిగి ఓణీ తీసేసింది.

చేతిలోని కర్చీఫ్‌తో ముఖం తుడుచుకుంటూ "నే నెళ్తా" అన్నాడు లేస్తూ.

"నేనందంగా లేనా?" అడిగింది ఆమె.

"నే నెళ్తా"

"నేన్నీకు నచ్చలేదా?"

"నే నెళ్తా"

"పోనీ నన్ను నీ కవితనే అనుకో"

"నే నెళ్తా"

"నీ మీద నమ్మకంతో - ఎంతో విరహంతో పిలిచా-"

"నే నెళ్తా"

"నన్ను నిరాశ పరుస్తావా?"

"నే నెళ్తా"

"పోనీ రేపు సమయం చూసి పిలుస్తా వస్తావా?"

"రాను."

"నీ కిష్టం లేదా?"

"నాకిష్టమే."

"మరెందుకీ జాప్యం?"

"నీతో కాదు - నా కవితతో"

"ఆహా ఏం ప్రేమయ్యా? భేష్!"
"నే వెళ్తా."
"వెళ్ళు."

కిష్టాయ్ వెళ్ళిపోయాడని నిర్ధారణ అయిం తర్వాత పందిరి మంచం క్రింద నుంచి గలగలమని నవ్వుతూ కవిత బయటికొచ్చింది.

పిలక మేష్టారి అమ్మాయి కవితని గట్టిగా కావలించుకుంటూ "నీ బావ అమర ప్రేమికుడోయ్. నిర్భయంగా నువ్వతన్ని నమ్మేసి పెళ్ళాడేసెయ్యొచ్చు. మంచి అందగాడు. పైగా మంచివాడు. అపర శ్రీరామచంద్రుడంటే నమ్ము. నువ పరీక్షలో నెగ్గేడంటే నీ బ్రతుక్కేం ఢోకా లేదని నా హామీ" అంటూ మళా రంగా కవిత తల మీద మొట్టింది.

ఆ కథ ఆ రోజుకలా సుఖాంతమవగా మరుసటి రోజు ......

పిలక మేష్టారి ఇంట్లో ఆయన మూడో అమ్మాయి లోపలి గదిలో పందిరి మంచం మీద అదమరచి నిద్రపో తుంది. పమిట పక్కకి తొలగి ఊపిరి పీలుస్తుంటే గుండెలు ఎగిరెగిరి పడు తున్నాయి. పసుపు రంగు మీద వల్లి పూల లంగా మోకాళ్ళ పైగి తొలగి వుంది. కుడి చేతి వేపుదిండు కీవలగా సగం పేజీలతో బోర్లించి వుందో నవల.

ఆమెకు వున్నట్టుండి గుండెలు బరు వెక్కినట్లవుతూంది నిద్రలో. మోకాళ్ళ పైన ఏవో తడుముతున్నట్లు మధురాను భూతికి లోనవుతూంది నిద్రలో. చల్లని మెడ మీద వేడి వేడి శ్వాస ఎటో తీసుకు పోతున్నట్లుంది నిద్రలో.

పెదిమల మీద తడితో కూడిన వేడి ముద్దు గిలిగింతలు పెడ్తుంటే ఏదో తెలి యని లోకాల్లోంచి హఠాత్తుగా నిద్ర కాదిది వాస్తవమన్న స్పృహలోకొచ్చి కళ్ళు తెరిస్తే —

ఎదురుగా

కిష్టాయ్

(ఆ కథ అలా ఆ రోజు మలుపు తిరిగింది.)

పిలక మేష్టారి మూడో అమ్మాయి జీవితాన్ని చూసింది.

కవిత జీవితాన్ని చూడ్డానికి జీవితం లోకి అడుగుపెడుతూంది.

స్వస్తిశ్రీ చంద్రమాన విభవ నామ సంవత్సర మాఘ శుద్ధ చవితి గురువారం ది. 9-2-89 రాత్రి గం. 1-05 (అనగా 10-2-89 తెల్లవారితే) నిమిషములకు ఉత్తర భాద్ర నక్షత్ర యుక్త వృశ్చిక లగ్న పుష్కరాంశమందు కవితని క్రిష్ణమూర్తి కిచ్చి వివాహం.

ఇంకెన్ని రోజులో లేదు. 'పెట్టుమని పది రోజులు కూడా లేదు' అనుకుంది మనసులో కవిత అలా ఎదురుచూపోయి

# ముత్యాల వాన

రామశాస్త్రి తండ్రి పేరిశాస్త్రిలా సోమ యాజి కాకపోయినా కర్మిష్ఠి. పదిహేనేళ్ళ వయసుకే వేదం ఎనభై రెండు పన్నాలు ఆపోశనపట్టాడు. ఆ పైన తర్కం అభ్యసిస్తూ అంతో యింతో వేదార్థం కూడా గ్రహించాడు.

వటువుగా త్రికాలములందు అగ్నిహోత్రాన్ని ఆరా ధిస్తూ గాయత్రి మంత్రోపాసన ఉచ్ఛ్వాస నిశ్వాసాలుగా కాలం గడుపుతున్నాడు. సభల్లో ఎందరు పెద్దలున్నా పిన్నవాడైన రామశాస్త్రికి పెద్ద పీట వేసేవారు.

పేరిశాస్త్రి కొడుక్కి వయసొచ్చింది గదా, వివాహం చేద్దామని సంకల్పించాడు. కాని రామశాస్త్రి మనస్సు వివాహం వద్దన్నది. 'సంసారం తుచ్ఛమైంది' అని మనస్సు పదే పదే చెప్తున్నా తండ్రి ఆన కాదనడం ధర్మ సమ్మతం కాదని పెళ్ళికి ఒప్పుకున్నాడు. అప్పటిదాకా బ్రహ్మచారిగా వున్న రామశాస్త్రికి దోవతి కట్టుకోటం చేతకాకపోతే, పెళ్ళి పీటలమీద పురోహితుడే కుచ్చిళ్ళు పోసి రామశాస్త్రికి ధోవతి కట్టవలసివచ్చింది. తల్లి దండ్రుల కోరిక తీర్చటం కోసం పిల్ల మెళ్ళో తాళి కట్టాడే కాని, పెళ్ళయింతర్వాత మళ్ళీ తన జపమేమో! తన అనుష్ఠానమేమో!

పేరిశాస్త్రి దంపతులు కొడుకు పెళ్ళి చూడ్డానికే నోచుకున్నారు గాని, కోడల్ని గడపలోకి తెచ్చుకునే సంబ రం చూడకుండానే వెళ్ళిపోయారు. అత్తా, మామ లేని యింట శ్రీదేవమ్మ కోడలుగా అడుగుపెట్టింది. రామశాస్త్రికి దీటైన ఇల్లాలు శ్రీదేవమ్మ. రామశాస్త్రి జపాలకీ, తపాలకీ రోజుకి ఆరు గంటలు పట్టేది. శ్రీదేవమ్మ అత్తింటికొస్తూ కామాక్షి విగ్రహాన్ని తన తోనే తెచ్చుకుంది. ఆమె సేవే అనునిత్యం. ఇక రామశాస్త్రి అనుక్షణ ఈశ్వరార్చకుడు. రామశాస్త్రి భార్యతో 'నాకిది కావాలి' అనడగడు. ఆమె ఏం చేసి పెడ్తే అది తింటాడు. శ్రీదేవమ్మ కామాక్షి విగ్రహాన్ని 'అమ్మా! నీ నివేదనకి ఏం చేయమంటావ్?' అనడిగి తోచింది చేస్తుంది. రామశాస్త్రి జపమైపోయినా శ్రీదే వమ్మ పూజకాక, భోజనానికి పిలవకపోతే రామశాస్త్రి 'తండ్రీ! నా జపం చాలలేదా!' అనుకుని తిరిగి పంచాక్షరి మొదలెట్టేవాడు. వూరందరికీ వాళ్ళు భార్యాభర్తలే కాని, వాళ్ళెప్పుడూ అలా అనుకోలేదు. ఎవరి జపం వారిది. రామశాస్త్రికి ఈశ్వర ధ్యానం. శ్రీదేవమ్మకి కామాక్షి స్తవం. కాని, ఈశ్వరుడూ, కామాక్షీ ఆది దంపతులని వాళ్ళ కెన్నడూ తట్టలేదు.

ఒక రోజున రామశాస్త్రి పొలం వెళ్ళవలసిన పని రావటంచేత కృష్ణ స్నానానికి మధ్యాహ్నం పదకొండు గంటలవేళ వచ్చాడు. అప్పటికి కృష్ణ రేవంతా నిర్మా నుష్యంగా వుంది. రామశాస్త్రి రాగిచెంబు తోముకుని ఒడ్డున బోర్లించి, అంగోస్త్రం నడుంకి చుట్టి ఒక్క మునక వేసి పక్కకి చూస్తే ఓ బండ మీద ఓ ఉప్పర పిల్ల స్నానం చేస్తూ కన్పించింది. ఆ నల్లపిల్ల మంచి వయసులో వుంది. ఉతికిన గుడ్డలు ప్రక్కన పడేసి నామమాత్రంగా ఓ చిన్న గుడ్డ మొలకి చుట్టుకుని హాయిగా, స్వేచ్ఛగా వెచ్చటి ఎండలో కృష్ణలో మునకవేస్తోంది (చాలీ చాలని గుడ్డ పొంగుతున్న వక్షాల్ని దాచలేకపోతోంది). పక్కనో మగమనిషి వున్నాడన్న ధ్యాసే లేకుండా వొళ్ళంతా రుద్దు కుంటూ చెంగున నీళ్ళలోకి దూకి ఈదుకుంటూ మళ్ళీ బండమీది కొస్తోంది.

రామశాస్త్రి ఆ నల్లపిల్లని ఆ రీతిలో చూడగానే లోపలేదో కలుక్కు మంది. మనసు బిగించుకుని మరో మునకేసి సూర్యుడికి అర్ఘ్యమిచ్చాడు. నోట మంత్రం నడుస్తోందే కాని, మనసు ఆ నల్లపిల్ల వైపే పరుగు తీస్తోంది.

ఫెళ్ళుమనే వయసు ఆ నల్లపిల్లది.
కృష్ణలో సుళ్ళులా వొంటి వొంపులు!
తరుముకొస్తున్న కెరటంలా నవ్వులు!
బారలు బారలుగా ఈదుతోంది నల్లపిల్ల.
నల్లటి కృష్ణలో నల్లచేపలా దూసుకుపోతోంది.

రామశాస్త్రికి గాయత్రి సాగటం లేదు. మళ్ళీ మళ్ళీ పక్కకి తిరిగి చూస్తున్నాడు. ఇంకెవరో చూస్తున్నారన్న ధ్యాసే లేకుండా స్వేచ్ఛగా, ఆనందంగా కృష్ణలో కలిసి పోతోంది ఆ పిల్ల. 'కృష్ణ అంత అందంగా వుంది ఆ కన్నె!' అనిపించింది రామశాస్త్రికి. కకావికలైన మన స్సుతో వొడ్డుకొచ్చాడు రామశాస్త్రి.

శ్రీదేవమ్మ అన్నం వడ్డిస్తుంటే భార్యని తదేకంగా చూశాడు. పచ్చటి ముఖం మీద పెద్ద కుంకం బొట్టు. కామాక్షీదేవికి పూజ చేసిన గన్నేరు పువ్వు ఆమె కొప్పులో ఎత్తుగా విచ్చుకుని వుంది. 'నల్లపిల్లే కాదు శ్రీదేవి కూడా అందంగా వుంటుంది!' అనిపించి కళ్ళు విచ్చుకు చూస్తు న్నాడు రామశాస్త్రి. అన్నం కలిపి ఓ ముద్ద నోట్లో పెట్టు కుని రెండో ముద్ద పక్కనే కూర్చుని విసనక్రరతో విసురుతున్న భార్య నోటికి అందించాడు. శ్రీదేవమ్మ అబ్బురపడి 'ఎంగిలి కాదో?' అంది.

'ప్రసాదమనుకోరాదో?' అన్నాడు రామశాస్త్రి.

'అయితే అనుగ్రహించండి' అని నోరందించడానికి బదులు దోసెడు పట్టింది. రామశాస్త్రి ముద్ద దోసిట్లో వుంచితే కళ్ళకద్దుకుని నోట్లో వేసుకుంది ఆమె.

రామశాస్త్రి సాయంత్రం దైవ దర్శనానికి వెళ్తున్నాడు గాని, లోపల అనేక సందేహాలు. గుడినిండా స్త్రీలు. వాళ్ళ జడల్లోని పూలచెండ్ల వాసన మండపం నిండా పరచు కుంది. ధ్వజ స్తంభం దగ్గర ఆరుబయల్లో కూర్చున్నా పూలవాసనే.

గాలి పూల వాసన.

వెన్నెల పూల వాసన.

వస్తూ వస్తూ అప్పయ దీక్షితులవారు అరుగుమీద కూర్చుంటే నుంచునే ప్రశ్నించాడు రామశాస్త్రి "తాతా! సంసారం విషవృక్షం కాదా?"

అప్పయ దీక్షితులు గడ్డం చాటున నవ్వుకుని "విష వృక్షమే! ఆ విష వృక్షానికే అమృత ఫలాలు కాస్తాయి" అన్నాడు.

మరి కొంతసేపటికి రామశాస్త్రి "తెలిసి తెలిసి చేదు తింటామా?" అనడిగాడు.

"చేదు తెలిసిన నోటికే తీపి రుచి బాగా తెలుస్తుం దిరా" అన్నాడు.

రామశాస్త్రి ఇంటికొచ్చాడు. భోంచేసి తుంగచాప మీద పడుకుంటే భార్య కాసేపు కాళ్ళొత్తి, దణ్ణం పెట్టి, మంగళసూత్రాలు కళ్ళకద్దుకొని మామూలుగా వెళ్ళ బోతుంటే అన్నాడు.

'పార్వతీదేవి భర్త సేవ చేసి వేరే వెళ్ళిపోయేదా?'

'ఆ సంగతి కామాక్షీదేవి నడగాలి' అంది శ్రీదే వమ్మ.

'అడగనక్కరలేదు. నాకు ఈశ్వరుడు చెప్పాడులే' అంటూ భార్యని దగ్గరకు తీసుకున్నాడు.

ఆనాటి నుంచీ శ్రీదేవమ్మకి వేరే చాపతో పని లేకపోయింది. మరి రెండు సంవత్సరాలలో ఆ ఇంట అమరేశ్వరుడు, బాల చాముండేశ్వరీ పుట్టారు.

*

కాలి మువ్వలు

నలుపు పులుముకుంటున్న
ఆకాశాన్ని కొబ్బరాకుల్లోంచి
చూస్తూ.
ముసి ముసి మురిపాలు
హృదయంలో ఉవ్వెత్తున
లేస్తుంటే తమా లేచింది
దీపాలు వెలిగించాలని. *

# *The Fastest Way For Your Savings To Grow...*

# STATE BANK OF INDIA

## Earn highest interest

We pay the highest interest rates allowed by law on money deposited in India. No bank can pay higher rates on Foreign Currency Non-Resident (FCNR) or Non-Resident External (NRE Rupee) accounts.

## Multi-Currency option

FCNR deposits are available in a choice of 4 currencies - US Dollars, British Pounds, Deutsche Marks and Japanese Yen.

## Foreign Currency (Ordinary Non-Repatriable) Deposit Scheme

5-year dollar denominated FCNR deposits repayable in non-repatriable rupees are available with attractive features such as high interest rate and the facility of gifting.

## Fast, efficient service

You are a valued customer at SBI, not an account number on a computer screen. Our employees give you fast, efficient service with up-to-date account information. Deposit your money in India and get personal banking service with all the benefits of modern banking technology. Our computerized services are spreading in India to continually improve our services for you.

## It's easy to bank with SBI

Open and operate your accounts by mail. Or call us toll free to get current interest and exchange rates, account application forms or for information about your personal banking needs.

## Branches where you need them

When you bank with India, it is not good enough to have branches only in Calcutta, Bombay, Delhi and Madras. Your choice is not restricted to these 4 centers. You can choose from a wide choice of branches where you can open accounts.

## You can benefit by banking with SBI

* No income, wealth or gift tax in India
* Low minimum balances; Low service charges for various services
* FCNR and NRE deposits are fully repatriable in dollars

CALL TOLL-FREE 1-800-227-4309
(for deposit schemes)

**STATE BANK OF INDIA** where your money grows fast

**NEW YORK:** 460 PARK AVE. (57th St.) New York, NY 10022
1-800-227-4309/1-212-735-9600
42-08 Main Street, Flushing, NY 11355 - 1-718-445-3900
**CHICAGO:** 19 South LaSalle Street, Suite 200, Chicago, IL 60603 • 1-800-621-1299/1-312-621-1200
**WASHINGTON:** 2001 Pennsylvania Avenue, Suite 625, Washington DC 20006 • 1-202-223-5579
**(CALIFORNIA SUBSIDIARY)**
**LOS ANGELES:** 707 Wilshire Blvd., 19th Floor, Suite 1995, Los Angeles, CA 90017 • 1-213-623-7250
**ARTESIA:** 17127 Pioneer Boulevard, Suite A, Artesia, CA 90701 • 1-213-865-5009

## TELUGU JYOTHI'S 20 QUESTIONS OF THE MONTH

In this forum, Telugu Jyothi publishes 20 interesting questions and provides the answers elsewhere in the same issue, on one interesting subject. This month, the subject is DOG. The dog is an intelligent, carnivorous mammal that was probably the first animal to be domesticated. The domesticated dog (canis familiaris) of today probably descended from the wolf. Fossils show that dogs served as hunters for prehistoric people living some 20,000 years ago. Since the subject is vast, it will be presented in two sessions. Here is "DOGS - PART 1" questions :

1. How long dogs have been known to have been domesticated?
2. How many breeds are there?
3. Which is the smallest dog?
4. How heavy is the heaviest dog?
5. Which is the rarest dog?
6. Which is the tallest dog?
7. Which is the most popular breed of the dogs?
8. Which is the costliest dog?
9. Which breeds are used as police dogs?
10. What is the record for high jump of a dog?
11. What is the record for long jump of a dog?
12. What is the life span of a dog?
13. Can you estimate world dog population?
14. Which is the forerunner of dog species?
15. Are dogs color blind?
16. Are there any wild dogs in NY-NJ area?
17. Which dog has the largest litter in one confinement?
18. Are there any 'dog shows' in India?
19. Dog smells funny when the dog is wet. Why?
20. Why does a dog go round in circles before it lies down. Why?

PART-11 will be published in next issue. Answers on p.38

$$$$$$$$$$$$$$$$$$$$$$$$$$$$$$$$$$$$$$$$$$$$$$$$$$$$$$$$$$$$$$$$$$$$$$


Rated "One of the Best" Indian Restaurants in New Jersey by the *New York Times* & "Very Good" by the *Star Ledger*

**CHAND PALACE**

**79 Washington Street (Rt. 24 W.) Morristown**

**539-7433**

FINE EXOTIC INDIAN CUISINE
A MAGICAL DINING EXPERIENCE
Featuring Seafood • Vegetarian • Meat Dishes
Prepared With Mild, Medium Or Hot Spices
Discover & Enjoy The Exotic New Flavors From Our Tandoor (Clay) Oven




Open For Dinner 7 Days
Open For Lunch Mon-Sat 11:30am - 2:30pm
We Arrange For Private Parties, Birthdays, Weddings
Full-Service On & Off-Premise Catering
Parties & Corporate Functions - All Occasions
Complete Take-Out Service

**50% OFF**
**Second Dinner of Equal or Lesser Value (Minimum 2 Dinners)**
With This Coupon • Limit One Per Table
Not To Be Combined With Other Offers
Expires 7-7-90

**$3 OFF**
**Any Luncheon Check of $10 or More. Buffet Excluded**
With This Coupon • Limit One Per Table
Not To Be Combined With Other Offers
Expires 7-7-90

**$3 OFF**
**Any Take-Out Order of $10 or More**
With This Coupon • Limit One Per Table
Not To Be Combined With Other Offers
Expires 7-7-90

**SUNIL V. KOPPAR**

(Certified Public Accountant)
(New York & New Jersey)

* ACCOUNTING SERVICES FOR NEW & ESTABLISHED BUSINESS
* TAX SERVICES - PLANNING, RETURN PREPARATION FOR BUSINESSES & INDIVIDUALS, REPRESENTATION IN TAX AUDITS
* FINANCIAL STATEMENT PREPARTION & CERTIFICATION
* COMPUTER ACCOUNTING SYSTEM - INSTALLATION, TRAINING & SUPPORT
* TOP-NOTCH EXPERIENCE, QUALITY SERVICE, COMPETITIVE RATES

*(Serving New Jersey & New York)*

*Please call*
*(908) 679-0479*



V. SUBBARAO
CHIEF MANAGER AND
CHIEF EXECUTIVE OFFICER
STATE BANK OF INDIA
460 Park Avenue
New York, N.Y. 10022


October 24, 1991

My dear Telugu speaking NRIs,

I have great pleasure in introducing to you all an excellent deposit scheme launched recently by the State Bank of India called the INDIA DEVELOPMENT BONDS. These are 5 year dollar denominated deposits where you even get your principal & interest back in US dollars, at the time of maturity or at half yearly intervals provided you continue to be a Non-resident Indian. Overseas Corporate Bodies controlled by NRIs are also eligible to apply as well as Banks in fiduciary capacity on behalf of NRIs . The rate of interest is 9.5% giving an annualized yield of 11.81% which is very high compared to the prevailing market rates in USA for comparable deposits. The deposits are exempt from Income & Wealth Taxes in India. They are freely transferable and can be gifted also and the first resident donee is exempt from gift taxes also. All these features have made this scheme a very attractive deposit avenue for NRIs. I, therefore, request all of you to deposit as much as possible under this new deposit scheme which has all the attractive features which the NRIs desire but do it soon because the issue closes on November 30, 1991. In case you need any further information or want our package please call at 1-800-527-BOND.

With warm regards,
Yours truly,

V.Subbarao
Chief Manager


# FIND OUT WHAT YOU SHOULD KNOW ABOUT MONEY MANAGERS. INCLUDING WHETHER YOU NEED ONE.

Investment decisions have become more complex and more people are looking to improve the return on their investments by seeking the expertise of professional money managers.

But how do you know if you need one? How do you choose the right one? And then how do you monitor their performance?

These questions and many more are answered in Shearson Lehman Brothers' special report on professional portfolio management.

Since 1973, our Consulting Services Division has advised thousands of investors. And referred over $50 billion of their assets to professional portfolio managers.

So if you have a portfolio of $50,000 to $50 million, call for our valuable new report.

SHEARSON LEHMAN BROTHERS

AMERICAN EXPRESS

**CALL:** 1-800-457-5646
FOR OUR SPECIAL REPORT ON MONEY MANAGERS

Member SIPC ©1990 Shearson Lehman Brothers Inc.

## కవిరుద్ర – శ్రీ ఆరుద్ర

నవ్యాంధ్ర సాహిత్య సార్వభౌమా!
నవనవోత్సాహ కావ్య సంకలనకర్తా
సమగ్ర ఆంధ్రసాహిత్య గ్రంథ నిర్మాణ ధీరా!
చిత్ర విచిత్ర సాహిత్య ప్రయోగ ప్రసిద్ధా
బహువిధ పదప్రయోగ చతురా!
నిఖిల కవికుల సమ్మోహనా
బహుళ జన మానస చైతన్య కారకా–
సరస సంభాషణా చతుర, విజితాభినందనానేక–
విశ్వమానవ కళ్యాణ దీక్ష దక్షా!
అభినవ కవి సంఘ దిగ్గజా!
నమోస్తు ఆరుద్రాయ కవికోకిలాయ
వైశాఖ పట్టణే శోభితా
భాగవతుల వంశ శుక్తిముక్తా ఫలాయ
పరమభాగవతోత్తమాయ
ఆంధ్ర మదరాసు గర్వకారణాయ
తవ దర్శన మాత్రేణ వాణీ కటాక్ష లబ్ధిరస్తు
శుభమస్తు–జయమస్తు–ఆయురారోగ్యరస్తు!

అంతేవాసి,
**–వేణుగోపాల్ ఈశ్వర**
కెండల్ పార్క్, న్యూజెర్సీ

## రుద్రగీతి

ఏది తెలుగు
ఏది వెలుగు
భావము వెలుగు
భాష తెలుగు
ఓ కూనలమ్మా!!!

భావము మెండైన
భాషయే మెండగు
భావము లేని భాష
యెండమావి యగు
ఓ కూనలమ్మా!!!

సత్యం, శివం, సుందరం
లాండు, లేబర్, కేపిటల్
సత్వ, రజస్తమముల్
తమసోమా జ్యోతిర్గమయ
ఓ కూనలమ్మా!!!

ఊసులాట బాసలో
ఆసులాంటి భావముల్
కూర్చు టాలెంట్
ఆరుద్ర పేటెంట్
ఓ కూనలమ్మా!!!

ఆరుద్ర కూనలమ్మ పదాలకు స్వేచ్ఛానుసరణ

**– విజయలక్ష్మి వడ్లమాని**
కెండెల్ పార్క్,న్యూజెర్సీ.

## సమగ్ర ఆంధ్ర సాహిత్యము

చాళుక్య యుగము నుండి
ఆధునిక యుగము దాకా
14 సంపుటములలో వివరముగా
విశదీకరించబడ్డది. అత్యంత
శ్రమ తీసుకొని శ్రీ ఆరుద్ర
గారు రూపొందించబడినది.
ప్రతి తెలుగు వారింట్లో
ఉండదగినది.
ప్రతులకు:
త్రివేణి గురికార్

**For Copies:**
**Please send a check to:**
**Triveni Gurikar**
**14 Hidden Glen Dr.**
**Parsippany, NJ 07054**
**(201) 335-0118**
(Only a few deluxe editions are printed. Please reserve your copy)


## A Message From The Bank Non-Resident Indians Like To Call Their Own....

**Watch Your NRI Deposits In India Grow Fast With Our Highly Competitive Interest Rates!**

EARN:
**Upto 17.92% Per Annum On Your Non-Resident Rupee (NRE) Deposits**
(Yield for a 5-year deposit with reinvestment plan)
**Upto 11.34% Per Annum On Foreign Currency Non-Resident (FCNR) Deposits**
(Yield for a 3-year deposit with reinvestment plan)

Your Deposits Are:
**REPATRIABLE.**
**FREE** of income tax and wealth tax in India.
**FREE** of gift tax for gifts to close relatives.

With our **Personalized Service** we can provide you with details on many more attractive schemes to suit your particular needs. Just contact any of our nearest overseas branches, or one of the 1900 branches in India.

Current Effective FCNR Rates (In US$)

| PERIOD | SIMPLE INTEREST | EFFECTIVE ANNUAL YIELD |
|---|---|---|
| 6 Months | 9.50% | 9.50% |
| 1 Year | 9.75% | 9.99% |
| 2 Years | 10.00% | 10.77% |
| 3 Years | 10.00% | 11.34% |

बैंक ऑफ़ इंडिया **Bank of India**
(भारत सरकार का उपक्रम) (Government of India Undertaking)
HEAD OFFICE: Express Towers, Nariman Point, Bombay 400021, India
NEW YORK BRANCH: 277 Park Avenue, New York, NY 10172 • (212) 753-6100
SAN FRANCISCO AGENCY: 555 California Street, Suite #4444, San Francisco, CA 94104 • (415) 956-6326
WEST INDIES BRANCH: P.O. Box 694, Grand Cayman, Cayman Islands, West Indies
FOR FDIC INSURED LOCAL DEPOSITS & NON-RESIDENT INDIAN DEPOSITS
PLEASE CALL OUR TOLL-FREE NO: 1-800-232-2828

# T. RAPOOR, M.D.

Diplomate American Board of Pediatrics

**PEDIATRICS & ADOLESCENT MEDICINE**

(201) 238-6982
By Appointment

Parlin Center
777 Washington Rd.
Parlin, NJ 08859



# TINT OF GOLD, CO.

**Woodbridge, New Jersey**

(From the family of
Mangalagiri Seetharamaiah
Jewelers
Visakhapatnam, A.P. India)

Offering

CORAL BEADS
CORAL ROSES
JADE LEAVES

Wholesale & Retail Enquiries Welcome
Mail Orders Accepted
Will beat ANY PRICE

**Please call**
**(908) 855-0813**
**Evenings & Weekends**



ITS

## Independent Travel Services

We Handle:

Itinerary Planning
Airline, Hotel, and Cruise Reservations
Special Package Tours, Group and Charter Reservations
International and Domestic Tours
Rail Travel, Corporate Travel, Car Rentals
Airport- Hotel Transportation
Visas and Passports
And Club Med

We Determine The Best Rates According to Client Needs
Personal and Professional Travel Planning
Fully Computerized

We Also Provide Cruise Videos

All Major Charge Cards Accepted

Phone (215) 670-2668

1111 Independence Ct.
West Lawn, PA 19609
Prabha V. Maruvada
Travel Consultant



# MOVIE TIME

42-92 Main ST., FLUSHING, N.Y. 11355

**718 539 2214**

ORIGINAL

TELUGU MOVIES

WE DO CONVERSION:

PAL ↔ NTSC


WITHOUT COLOR DROP

WE CARRY
TAMIL, MALAYALAM & KANNADA
ALSO

WE SHIP BY U.P.S.

# జీవికథ

## పీ యస్సే మురళి



ఇప్పుడతనిపేరు అచ్చిగాడు కాదు-అది చిన్నప్పటి పేరు. ఇప్పు డతనిపేరు అచ్యుతరామయ్యకాదు - అది పెద్దయితే అతని కొచ్చేపేరు. అచ్యుతరామ్ అంటారు అతన్నిప్పుడు. ముప్పయ్యేళ్ళలోపువాడు మనిషి. తెల్లగా వుంటాడు. చామనచాయవాడు. గడ్డం నున్నగా గీసుకుని వారం రోజులయ్యింది. పదిహేను రోజులక్రితం తెల్లగా వుతికిన లాల్చీ పైజామా వేసుకున్నాడు. ఏడ్నెల్లనాడు అతను వేసుకున్న చెప్పులు కొత్తవే! ఈ రోజున మడమల దగ్గర అరిగిపోయాయి. లాల్చీ జేబులు మరీ బాగా మాసివున్నాయి. నలని తెల్ల రుమాలు కొంచెం తొంగి చూస్తోంది పై జేబులోంచి. కాపు మీద తీసిన అశోకాపెన్ను లాల్చీ బొత్తాలు పెట్టుకునే చోట తగిలించు కున్నాడు. అది కారుతూంటుంది కాబోలు ఆ ప్రాంతాల లాల్చీకి సిరా అంటింది.

మొత్తానికి చాకలి మూటలోకట్టి బయటికి తీసిన బట్టలా వున్నాడు మనిషి. నెమ్మదిగా కాళ్ళీడుస్తూ నడుస్తున్నాడు. చేతిలో చిరుగులుపట్టిన పాత గోనెసంచి ఒకటి (చిన్నది) వుంది.

ఏలూరు కాలవ పారుతుందో లేదో అన్నట్టుంది. కాలవగట్లమీద అక్కడక్కడా జనం కాలకృత్యాలు తీర్చుకుంటూనే వున్నారు. మందంగా వీస్తున్న గాలి దుర్గంధాన్ని మోసుకొస్తోంది. నెమ్మది నెమ్మదిగా సూర్యుడు పేదెక్కుతున్నాడు.

రోడ్డుకి ఎడంవైపు గుడిసెలు బోలెడున్నాయి. కొన్ని గుడిసెలు ఎండిపోయిన తాటాకులు. కొన్ని అరిగిపోయిన కాన్వాసు గుడ్డతోటి, గోనె గుడ్డతోటి కట్టుకున్నవి. మరి కొన్ని రేకులతోటి పేకేజీ పెట్టె చెక్కలు తోటి కట్టుకున్నవి. అందులో కొన్నయినా గట్టిగా గాలొస్తే కాగితాల్లా ఎగిరిపోక తప్పదు. నాలుగు నెల్లకోసారైనా నిప్పుల్లో బూడిదకాక తప్పదు. అది బెజవాడ. అక్కడ సూర్యుడు నిప్పులు చెరుగుతాడు. రాజకీయ ముఠాలూ నిప్పులే చెరుగుతాయి.

"వీళ్ళంతా ఎలా బ్రతుకుతున్నారో!" అనుకున్నాడు అచ్యుతమ్.

"వీళ్ళందరికీ ఒక్కో ఎకరం పొలం యిచ్చో,వీళ్ళచేత చిన్నచిన్న కొట్లు పెట్టించో, రాట్నం వడికించో వీళ్ళకి జీవనోపాధి కల్పిస్తే ఎంత బాగుండును." వీళ్ళ పిల్లలకి కూడా చదువులు చెప్పిస్తే.... వీళ్లు మాత్రం సుఖంగా బ్రతకలేరా! కొర్లలో తిరిగి కాళ్ళమీద కాళ్ళు వేసుకుని కూర్చో లేరూ!

వీళ్ళు సుఖంగా వున్నారా అని? వీళ్ళకి సంతృప్తివుందా? జీవితం అంటే వీళ్ళ ఉద్దేశాలు ఎలా వుంటాయో?

"సుఖంగా ఎలా వుంటారు? తిండిలేక బట్టలేక, తలదాచుకునే చోటులేక కృశించి పోతుంటే...."

ఓ చిన్న గుడిసె ముందు ఓ ఆడమనిషి, అయిదుగురు పిల్లలూ, ఓ మగతను కూర్చుని ఉన్నారు.

మగతను గోచీ పెట్టుకున్నాడు. ఆడమనిషి ముతకకండువా లెక్కడో రెండు సంపాదించినట్టుంది. రెండూ ఎక్కడో కుట్టించి వుంటుంది. చాలీ చాలక అందులోనే ఇమిడింది. జాకెట్టు లేదు. ముగ్గురు మగపిల్లలూ అందులో ఒకడు చంటాడు. పెద్దవాళ్ళిద్దరూ చిరిగిన బనీన్లు వేసుకున్నారు. పన్నెండేళ్ళో పదేళ్ళో వుంటాయి. ఇద్దరాడపిల్లలు. గొడ్డు తోళ్ళలా మాసిన పరికిణీలూ, జాకెట్లు తొడుక్కున్నారు, తలొక మట్టి పిడత ముందు వేసుక్కూర్చున్నారు. ఆడమనిషి చంటాడ్ని ఒళ్ళో పడేసుక్కూర్చుని ఓపక్క వాడికి పాలిస్తూ, మరోపక్క ఓ కుండలోంచి చోడంబలి తీసి పిడతల్లో పోస్తోంది. ఆ చేత్తోనే తను కాస్త కాస్త తింటోంది. మధ్యమధ్య ఓ పచ్చిమిరపకాయ నవులుతూ.

అచ్యుతరాం కడుపులో దేవినట్టయింది.కాలవనుంచొచ్చే దుర్గంధం, రోడ్డుమీదవెళ్ళే లారీలు, ఎడ్లబండ్లు రేపేదుమ్ము, అక్కడంతా పశువులు విడిచిన పేడవాసనా, ఉచ్చమరకలూ-వాటిమధ్య కూర్చుని ఆ మట్టి పిడతల్లోంచి అమృతం జుర్రినట్టు జుర్రుతున్నారు వాళ్ళు.

"ఇక లెండి" అంది ఆడమనిషి. మగతను లేచాడు. మరో పిడతలోంచి నీళ్ళు తాగి చేయి కడుక్కుని గుడిసెలోకి వెళ్ళిపోయాడు.

"కొంచెం ఎయ్యే!" అన్నాడు రెండో కుర్రాడు.

ఓపసరు తీసివేసింది ఆడమనిషి.

అది పూర్తిచేసి మళ్ళీ అడిగాడు వాడు. వాణ్ని చూసి మొదటి వాడూ అడిగాడు-

"ఆకలేత్తంది. కొంచెం ఎయ్యే"

"ఆకలేత్తంది! నీ తాత దాచిన సొమ్ము పొర్లిపోతందనీ" అని ఒక చరుపు చరిచింది వాణ్ని.

"ఆడికేయలేదేంటి. ఆడున్నదంతా నువ్వే తింటావా?

"ఏడున్నదిరా యాడ" అంటూ కుండ బోర్లించింది ఆడమనిషి. పాలు తాగడంమాని, ఏడుపు లంకించుకున్నాడు చంటాడు.

పెద్దాడు, చిన్నాడు పిడతలు తన్నేసి మట్టిలోపడి పొర్లుతూ ఏడుస్తున్నారు.

ఏడుస్తున్న చంటాడ్ని ఎక్కన కూలేసి నేలమీదపడి దొర్లుతున్న కుర్రాళ్ళిద్దరీ జుట్టుపట్టి పైకి లేవదీసింది ఆడమనిషి.

"మట్టిలోపడి దొర్లుత్తార్రా దొంగలంజకొడుకల్లారా" అంటూ వీపు మీద బాదటం మొదలెట్టింది. ఆడపిల్లలిద్దరూ గుడిసె తలుపు దగ్గర బిక్కు బిక్కున నిలబడి చూస్తున్నారు.

"నన్ను పీక్కుతినండిరా ఎదవతొత్తుకొడకల్లారా....కడుపునిండా మీకే తొక్కాను కదరా. నే తిన్నదేదిరా యింటులో-" అంటూ కసిగా వాళ్ళ తలలు ఒకదాన్నొకటి వేసి కొట్టింది.

ఊరు బద్దలయ్యేట్టు ఏడుస్తున్నారు ఇద్దరూ. చంటాడు ఆకాశం చిల్లులుపడేలా గీ పెడుతున్నాడు. ఆడమనిషి వాళ్ళిద్దర్నీ వదిలేసి చంటాడ్ని చంక నేసుకుని వెళ్ళబోయింది.

గుడిసెలోంచి మగమనిషి బయటికొచ్చాడు.

చిన్నతుండు మొలకి చుట్టుకున్నాడు. భుజంమీద గొడ్డలి వేసుకున్నాడు. కట్టెలడితిలో కట్టెలు కొట్టి రోజుకి మూడు రూపాయలు సంపాదిస్తాడు వాడు. దాంట్లో సగం టీలు తాగడానికి, బీడీలంటించడానికి మందు ఎక్కించడానికి సరిపోగా మిగిలింది తెచ్చి ఆడమనిషి మొహాన పడెయ్యడం వాడికి మామూలు.

"నీ తల నరికెయ్యాలే నంజకానా. ఆళ్ళ నెందుకలా కొట్టి చంపేశావు" అంటూ ఒక్క విసురున్న ఆడమనిషి జుట్టు చేతికి లంకించుకున్నాడు వాడు.

ఆడపిల్లలిద్దరూ బావురుమన్నారు...."అమ్మో, అమ్మో, అయ్య అమ్మని చంపేస్తున్నాడే" అంటూ.

అచ్యుతరాం గుండెల్లో రాయిపడింది ఆ గొడ్డలి ఎత్తి వాడుదాన్ని చంపేస్తే; కోపంలో ఏమైనా చెయ్యొచ్చు వాడు. ఒక్క పరుగున వెళ్ళి వాడి చేతిలో గొడ్డలి లాగి అవతల పడేశాడు అచ్యుతరాం.

వాడు ఆ ఆడమనిషి తలవంచి వీపుమీద దబీ దబీమని గుద్దేశాడు

"అయ్యో....అయ్యో....చచ్చిపోతున్ననయ్యో" అంటూ గావు కేకలు పెడ్తోంది అది; చంకలో చంటాడు కిందపడి ఏడుస్తున్నాడు.

ఏడుపులూ.... కేకలూ గొడవగొడవగా అయిపోయింది - అక్కడంతా. మగపిల్లలిద్దరూ ఏడుపుమానేసి చూస్తూ నిలబడ్డారు.

అచ్యుతరాం కడుపులో తిప్పుతోంది. అతని కళ్ళలో జాలినీళ్ళు నిండాయి.

ఆ మగమనిషి ఆడదాని జుట్టువదిలేసి "అందరూ కాలవలో పడి చావండే" అంటూ విసురుగా గొడ్డలి తీసి భుజాన పడేసుకుని విసవిసా వెళ్ళిపోయాడు.

అక్కడుండి ఏంచెయ్యాలో తెలియక అచ్యుతరాం నెమ్మదిగా నడక సాగించాడు. పర్లాంగుదూరం దాటినా వాళ్ళ ఆక్రందన, అరుపులూ తరుముతూనే వున్నాయి అచ్యుతరాంని

తలవంచుకుని నడుస్తున్నాడు అచ్యుతరాం.

"ఎందుకు బ్రతుకుతున్నారు వీళ్లు? జీవితంలో ఏం సాధిద్దామని" జాలి, కోపం, దుఃఖం - అచ్యుతరాం గుండెల్లో మంచుగడ్డల్లా కదులుతున్నాయి. తల భారంగా అనిపించింది. కన్నీళ్ళు ఉబుకుతుంటే ముక్కు నొప్పిగా అనిపించింది.

కాలవరోడ్డుదాటి బెజవాడ స్టేషనువైపు నడుస్తున్నాడు అచ్యుతరాం.

పేవ్‌మెంట్లు ఖాళీ లేవు. రెండు పేవ్ మెంట్ల మీదా ముష్టి వాళ్ళు గుంపులుగుంపులుగా కూర్చున్నారు. వేళ్ళువంగిపోయి. కాళ్ళుకుళ్ళిపోయి, ముక్కులు తినేసిన ముష్టివాళ్ళు కొంతమంది నిలబడి ఏవో పాటలు పాడుతూ, డబ్బాలు చప్పుడు చేస్తూ ముష్టి అడుగుతున్నారు.

పదిగజాల్లో పాతికమంది కుష్టువాళ్ళు డబ్బాలు తెచ్చి మొహం దగ్గర పెట్టారు.

"పోండోయ్. ఏదైనా పనిచేసుకు బ్రతకండి" అన్నాడో పెద్ద మనిషి.

"పనా బాబయ్యా! ఎవరిస్తారండి. మాకు పనియ్యారండి" అన్నాడొకడు.

"ఏం-ఎందుకియ్యరు?"

"ఎందుకేంటి బాబయ్యా:" అంటూ రక్తం ఓడుతున్న మడత పడిన మొండి చేతులవేళ్ళు చూపించాడువాడు. ఈగలు వాలుతున్నాయి అక్కడ. అచ్యుతరాం గబుక్కున కళ్లు మూసుకున్నాడు. దోకురాబోతుంటే ముక్కూ నోరూ మూసుకున్నాడు గట్టిగా.

మరి కాస ముందుకెళ్ళేసరికి రకరకాల ముష్టివాళ్ళు-ఆడామగా ఎదురయ్యారు. అందరూ ధర్మం కోరేవాళ్ళే! అందరూ ఆకలికి ఎండి పోయి. జబ్బుపడి కుళ్ళిపోతున్నవాళ్ళే! మురుగు కాలవమీద చేరే దోమల్లా ఆ పేవ్‌మెంట్ మీద పడుకుంటున్నారు. అక్కడే తింటారు. అక్కడే పిల్లల్ని కంటారు. అక్కడే ముసిలివాళ్ళయి చచ్చిపోతుంటారు.

మళ్ళీ జాలి! అచ్యుతరాం గుండెల్లో జాలి మంచు కురిసింది. శరీరం వణికింది.

"ఇదెందుకొచ్చాను?" అని ఒక క్షణం అక్కడే నిలబడ్డాడు.

"నిలబడితే లాభంలేదు. దోమలూ, ఈగలూ ముసిరినట్లు ముసురు తున్నారు ముష్టివాళ్ళు."

స్టేషనువైపు నడుస్తున్నాడు. పేవ్‌మెంటుమీద పడివుంది ఒకస్త్రీ-ముష్టిదో, పిచ్చిదో. ఎండిపోయి వరుగులా ఉంది. అర్ధనగ్నంగా ఉంది. జుట్టు మట్టికొట్టుకుపోయి ఉంది. కళ్ళు గుంటలబడ్డాయి. నోరు నగం తెరుచుకు వుంది. పచ్చగా ఉన్న పళ్ళమీద ఈగలు వాలి ఉన్నాయి. ఓ పక్కగా కారుతున్న చొంగ సురగలాఉంది పీలుస్తున్నాయ్. కదలకుండా శవంలా పడుంది ఆ మనిషి అక్కడ. ఈగలు ఆమెను పెడుతున్నబాధ ఎలా భరిస్తున్నదో అని అచ్యుతరాం అనుకున్నాడు. అతనికి పిడికిళ్ళు బిగుసు కున్నాయ్. శరీరం అంతా బిగిసిపోయింది.

"నడిరోడ్డుమీద జనం మసిలేచోట యిలా పడున్న మాంసం ముద్ద ఎవరికి చెందినట్లు? ఎవరి బాధ్యత ఈ మనిషిని ఉద్ధరించడం? భగవాన్-ఇలా కుళ్ళి కుళ్ళి చావమనా ఈ బ్రతుకిచ్చింది" అని బాధపడ్డాడు అచ్యుత రాం. వెచ్చగా కన్నీటి ధారలు చెంపల మీదకు జారాయి. బలవంతంగా కళ్ళు తిప్పుకుని ముందుకి నడిచాడు.

స్టేషన్‌లో వసారాలో పడుకున్న వాళ్ళందరూ ఇంకా నిద్రలేవలేదు. రకరకాల జనంతో, రకరకాల వాసనలతో వెన్ను చలించేలా వుంది. స్టేషను చావిడి.

బుకింగ్ దగ్గర కెళ్ళాడు అచ్యుతరాం.

"హైదరాబాదువెళ్ళే బళ్ళేమన్నా వున్నాయాండీ?" అని అడిగాడు ఎగాదిగా చూశాడు బుకింగ్ క్లర్క్.

"ప్రొద్దున్నే హైదరాబాదు వెళ్ళే బళ్ళేమిటండీ?"

"గోల్కొండ ఎక్స్‌ప్రెస్ లేదటండీ"

"లేదండీ: అయినా యిప్పుడింకా బళ్ళు నడవడంలేదండి హైదరా బాదు వేపు. వర్షానికి పడ్డ గండ్లు ఇంకా బాగుచెయ్యలేదండీ"

"అవును వర్షాలకి గండ్లు పడ్డాయి కదూ" అని ఇబ్బందిగా ఓ నవ్వు నవ్వి వచ్చేశాడు అచ్యుతరాం.

హైదరాబాదు బండి గురించి ఎందుకడిగానా అని ఆలోచించాడు అచ్యుతరాం. రెండు రోజుల క్రితం ఎవరో ఆ ప్రస్తావన తెచ్చినట్లు జ్ఞాపకం వచ్చిందతనికి.

మొన్న నాలుగు రోజులపాటు పడ్డ తుఫాను తలుచుకుంటే గుండె నీరయిపోయింది అచ్యుతరాంకి. గుడిసెలు కొట్టుకుపోయాయి. నీళ్ళలో కుళ్ళిపోయిన మనుషులూ, పశువులూ ఉబ్బిపోయి బురద కొట్టుకుపోయి దుర్వాసన వేస్తుంటే అక్కడ నిలబడలేకపోయాడు. పంటపొలాలు కుళ్ళి పోయి పేగులు తెంచేసే కంపు.

జనం పెట్టిన గోల - తిండిలేదు. నీడలేదు. చెంబు, తపాలాలు పోయి పసిపిల్లల్ని చంకనేసుకుని రోడ్డుమీద బారులుతీరి కూర్చుని ఏడుస్తుంటే కలిగే ఆవేదనకి ఎలా ఆగానా అని ఆశ్చర్యపోయాడు అచ్యుతరాం.

గజిబిజిగా ఆలోచనలు పీకుతుంటే నిర్లిప్తంగా నడుస్తూ-రోటరీ క్లబ్బు దగ్గరున్న పార్కులోకి వెళ్ళి కూర్చున్నాడు ఓ బెంచీ మీద.

కాలవ గట్టున జనం బట్టలుతుక్కుంటూ, ఇటుకలమధ్య తాటాకులు కాగితాలు పడేసి మంటపెట్టి వండుకుంటుంటేనూ, దిశ మొలలతో, నల్లని రాయితో చేసిన బొమ్మలకి ప్రాణాలొచ్చినట్లున్న పిల్లలాడుకుంటుం టేనూ అలా చూస్తూ మగతలోకి జారిపోయాడు అచ్యుతరాం.

"ఎవరు నువ్వు?"

"నే నెవర్నో తెలీదా నాయనా? నన్నెప్పుడూ చూసినట్లులేదూ?"

"చూశానేమో! నువ్వు దేముడివా?"

"ఊఁ! సరిగ్గా చెప్పావు. దేముణ్ణే బాబూ నేను."

"ఎందుకలా ఏడుస్తున్నావ్?"

"ఏడవక ఏం చెయ్యమంటావ్. దిక్కులేనివాణ్నయిపోయాను. రాళ్ళలోనూ, రప్పల్లోనూ ఇరుక్కుపోయాను. వాటిలోంచి బయటపడలేక బాధపడుతున్నాను. నా కథ విని జాలిపడతావా నువ్వు. నా కథ విని బాధ పడగలవా నువ్వు?"

"నీ కథ విని నేను బాధపడేదేమిటోయ్. దిక్కులేనివాళ్ళందరికీ నువ్వే దిక్కు అని వింటుంటాను. అలాంటి నువ్వు దిక్కులేనివాడివై పోవటం ఏమిటి? సర్వాంతర్యామివనీ, సంకల్ప వికల్పుడివనీ, ఘటనా ఘటన యుగంధరుడివనీ, కరుణా సముద్రుడివనీ ఏమేమో విన్నాను. జాలికి నువ్వే సముద్రుడివి కదా - నేను నీ గురించి జాలిపడేదేమిటి తండ్రీ?"

"ఆగు నాయనా, యుగయుగాల వెనక పుట్టినవాడ్ని. జవసత్వా లుడిగిపోయినవాడ్ని. నీలా వాక్చాతుర్యం ఉన్నవాడ్ని కాను బాబూ. నువ్వు నా గురించి ఏమేం విన్నావో నాకు తెలీదుగాని నువ్వు విన్నవన్నీ కట్టుకథలు. నువ్వు నన్ను తండ్రీ అని పిలుస్తున్నావు. నిజానికి నువ్వే నా తండ్రివి బాబూ! నేను యుగాల క్రిందటనే తొలిసోదరుల మనస్సులో జన్మించినవాడ్ని నాయనా. ప్రకృతిలోని అద్భుతాలు, భీభత్సాలు చూసి సందేహం, భయం కలిగి చిరంజీవి మానవుడు నన్ను వాటిని కల్పిస్తున్న వాడిగా రూపొందించి నాకు దేముడనీ, పరమాత్ముడనీ పేరు పెట్టాడు తండ్రీ...."

"అలాగా."

"....పోనీ అన్ని శక్తులూ నా కంటగట్టినవాడు నన్ను స్వేచ్ఛగా వదిలాడా: దురదృష్టవంతులకు, దౌర్భాగ్యులకు సహాయం చేదామంటే నాకేమన్నా అవకాశం కల్పించాడా చెప్పు. నన్ను మత గ్రంథాల్లోనూ, నల్ల రాళ్ళలోనూ బిగించాడు. మనిషి హృదయంలో నేను నివాసం ఏర్పరచుకుందామనుకున్నాను. ఆ మనసులో నుండి ప్రేమకు కారుణ్యా నికి దీపాలు పెడదామనుకున్నాను. కానీ ఏదీ? నాకు ఊపిరాడకుండా చేశాడు. నన్ను ఎవరికీ అందనివాడిగా చేశాడు. అక్షరాలల్లో నన్ను ఇరికించి నన్నొక దిష్టిబొమ్మని చేశాడు. తన మనసులో ప్రవేశించే స్వార్థాన్ని, దుర్మార్గాన్ని అణచివేసే శక్తి నాకు లేకుండా కటకటాల వెనక బంధించాడు. ఎప్పుడయినా అతడు నన్ను దయతో స్మరిస్తే నేను ఉన్నట్లు లేకపోతే నేను చచ్చిపోయినట్లు. నా కెందుకీ మృతజీవితం చెప్పు....

"అలా చూడు— ఎంతమంది ఆకలికీ, దరిద్రానికీ కొట్టుకు పోతున్నారో. రోగాలతోనూ, కోరికలతోనూ కుళ్ళిపోతున్నారో. రక్తాలు పిండిన శరీరాలతో ఎలా తాటాకుల్లా పడున్నారో; వాళ్ళందరూ "ఓ దేముడా ఎందుకీ శిక్ష మాకు? ఎందుకిలా నరకయాతనలో పడేశావ్

మమ్మల్ని. అనుక్షణం ఎవరో ఒకరు మమ్మల్ని పీడిస్తుంటారే. ఏమయి పోయావ్ నువ్వు? మమ్మల్నెందుకు మీ దగ్గరకు తీసుకోవు?" అని ప్రశ్నిస్తుంటే నా హృదయం ఎలా క్షోభిస్తోందో ఎలా చెప్పను? ఎవరికి చెప్పుకోను తండ్రీ?" అని ధారాపాతంగా ఏడుస్తున్నాడు అతను.

"ఏడవకు...." అన్నాడు అచ్యుతరాం గద్గదికంగా.

"నీకు జాలి వేస్తోందా?"

"ఊఁ."

"వెళ్ళు నాయనా: వెళ్ళు. అలాగని చెప్పు వాళ్ళతో. దేవుడు కాళ్ళూ చేతులూ కట్టేసినవాడయ్యాడు. అశక్తుడు. మీ కష్టాలు తీర్చలేడు. మనిషే మిమ్మల్నెప్పుడయినా ఆదుకోవాలి. అలా ఆదుకోకపోతే మీరే మిమ్మల్ని పీడిస్తున్న దరిద్రం మీద దాడి చెయ్యండి అని చెప్పమన్నాడు అని చెప్తావా నాయనా?"

అక్కడ దేవుడు మాయమయిపోయాడు. ఒక నల్లని రాయి మీద ఏదో ఆనవాలు తెలియని ఆకారం మాత్రం కనబడింది. అచ్యుతరాంకు....

కొంత ముందుకు సాగాడు.

"ఎవరు మీరు?"

"నీకు తెలుసు నాయనా మేం."

"నన్ను గౌతమబుద్ధు డంటారు."

"నన్ను క్రీస్తుదేము డంటారు."

"నన్ను మహమ్మదంటారు."

"నన్ను మహాత్మాగాంధీ అంటారు."

"ఊఁ! విన్నాను మీ పేర్లు విన్నాను. ఎందుకలా ఏడుస్తూ కూర్చున్నారు?"

వాళ్ళు మాట్లాడలేదు. అలా చూడు అన్నట్లు నలుగురూ చేతు లెత్తి ఓ వైపు చూపించారు

అటు చూశాడు అచ్యుతరాం.

అక్కడ జనం వేలాది, లక్షలాది జనం కన్పిస్తున్నారు.

బియ్యం దుకాణాల ముందు తోసుకుంటూ పడేసుకుంటూ గుమి గూడారు కొందరు.

సినిమాహాళ్ళ దగ్గర దొమ్ములాడుతూ కొందరు.

జోలె లాడిస్తూ, వెకిలి మాటలాడుతూ, దీనంగా యాచించే కొందరు.


ఒకచోట....

అదెక్కడో చూసినట్టు గుర్తు....

అదే ఫిల్మ్ ఛేంబర్ ఆఫ్ కామర్స్ భవనంలో బయట దీపాలతో మిలమిలలాడుతున్న మైదానంలో వందలాది ఎండి జనం బల్లల ముందు కూర్చుని విందులారగిస్తున్నారు. బయట గోడల మీద నుంచి నిక్కి నిక్కి తొంగిచూస్తున్నారు కొందరు ముష్టికుర్రాళ్ళు. పోలీసులు వాళ్ళని వెళ్ళిపొమ్మని గదమాయిస్తుంటే వెళ్ళినట్లే వెళ్ళి మళ్ళీ పోగవుతున్నారు. పేవ్‌మెంటు మీద పడేసిన ఎంగిలాకుల్లో వదిలేసిన భక్ష్యాల మీదకు ఉరుకుతున్నారు కొందరు. వాటిమీదికి కొన్ని కుక్కలు, ఒక ఊరెద్దు కూడా దూకాయి. వాటికందకుండా గబగబా తినేస్తున్నారు వాళ్ళు.

అదేదో వీధిలో ఒకమ్మాయి, ఒక శ్రేమిటి అలాంటివాళ్ళు బోలెడు ఓ తాగుబోతువాడ్ని వీధిలోకి పంపించి మరొకడితో లోపలికి వెళ్తోంది.

ముగింపు 15వ పేజీలో



గండపెండేరం వేయించుకోవాలనే కోరిక గంగాధరంగారికి చాలాకాలంగా వుంటూ వచ్చిందిరా అబ్బాయ్. స్వయంగా గండపెండేరం చేయించుకుని వేసుకోగలిగే స్తోమత లేని వారేం కాదు గంగాధరంగారు. అలా వేసుకోవడంలో ఘనతే ముందిరా అబ్బాయ్. గండపెండేరం అంటే తెలుసుగా. కాలికి వేసుకుంటారు. పెద్ద పెద్ద కవులకి, విద్వాంసులకి, ఏదైనా విద్యలో ఉన్నత స్థానాన్ని వహించిన పండితులకి గండపెండేరం వేస్తారు. పూర్వపు కాలంలో మహారాజులు వేసేవారు. అటువంటి మహారాజు లిప్పుడు లేరనుకో. జమీందార్లు, సంస్థానాధీశ్వరులు వున్నా దొరతనం వారి ధర్మమా అని, గండపెండేరాల్లాంటివి తొడగ గలిగే స్తోమతని కోల్పోయారు. అందుకని ఓ పది మంది పెద్దలు కలిసి, ఒక సంఘంగా ఏర్పాటై ఏ ప్రముఖుణ్ణైనా సత్కారం చెయ్యడం, గండ పెండేరాల్లాంటివి వెయ్యడం ఇంకా అక్కడక్కడ జరుగుతోందిరా అబ్బాయ్.

గంగాధరంగారికి గండపెండేరం వేయించు కోవాలనే కోరిక, చాలా తీవ్రంగానే వుందిరా. అది రోజు రోజుకూ బలపడుతోంది తప్ప, తరగడం లేదురా అబ్బాయ్.

# గండ పెండేరం

భీమవరానికి కాల్నడక దూరంలో వున్న వూరు గంగాధరంగారిది. అది బ్రాహ్మణాగ్రహారం. గంగాధరంగారు అగ్రహారీకులు. వారి పూర్వులెవరో తమ కవిత్వంతో ఫతేపురం రాజావార్ని మెప్పించి ఆ అగ్రహారం పొందారటలే. గంగాధరంగారి హయామొచ్చేసరికి ఆ అగ్రహారం చాలా మటుకు చిక్కిపోయిందిరా. సదరు పూర్వీకుల కవిత్వపు వాసన కూడా గంగాధరంగారికి కించిత్తుగా అబ్బిందిలే. భీమవరంలో జరిగే సాహితీ సమావేశాల్లోనూ ఏటా వారి వూళ్లో జరిగే సీతారామ కళ్యాణోత్సవాల్లోనూ, పదాల్ని కొంచెం అటూ ఇటూ మార్చి పంచ రత్నాలు గ్రటా రాసి చదవడం ఆయనకు రివాజు. ఆయన చదివే పద్య రత్నాలు ఒక తప్పని సరి కార్యక్రమమయి పోయిందిరా. ఎందుకంటే పెద్ద మొత్తంగా విరాళాలిచ్చే పెద్దల జాబితాలో ఆయన పేరు కూడా వుండేదిరా మరి.

అగ్రహారీకుల దర్పం స్వతస్సిద్ధంగా అబ్బిందిరా అబ్బాయ్ గంగాధరంగారికి. సదరు పూర్వీకుల తాలూకు పాండిత్య ప్రకర్ష, అగ్రహారంలాగే చిక్కిపోయిందనుకో. అయినా అగ్రహారీకులు అగ్రహారీకులే! ఏవంటావ్. జరీ అంచు పంచెని పింజలు పోసికట్టి, సిల్కు లాల్చీ వేసుకుని, దాని మీద పట్టు ఉత్తరీయమో, కాశ్మీరు శాలువానో వల్లెవాటుగా వేసుకుని, అపర కాళిదాసులానో, శ్రీనాథ కవిసార్వభౌముడిలానో భాసించేవారు గంగాధరంగారు. వేషంలోనే సుమీ. నోటి నిండుగా పచ్చ కప్పుర విడెం. అంత దూరానికి కూడా నాసికానందకరంగా ఘుమ ఘుమలాడే అత్తరు. మహా ఠీవిగా వుండే వారులే. కలం పేర్లు పెట్టుకునే సాంప్రదాయం అప్పటి కింకా వ్యాపించలేదురా అబ్బాయ్.

అలా బహుపసందైన ఆహార్యాన్ని గంగాధరంగారు అమర్చుకున్నా, ఆయనకి గండపెండేరం వెయ్యాలనే ఆలోచన ఎవరికీ రాలేదురా. అంతేకాదు, భీమవరందాటి, ఏ కవితా గోష్ఠులకి ఆయనకి ఆహ్వానమూ రాలేదురా. భీమవరంలోనైనా, ఆహ్వానంతో నిమిత్తం పెట్టుకునే వారు కాదురా అబ్బాయ్. అటువంటి అప్రస్తుత విషయాన్ని పట్టించుకుని మనసుని కష్టపెట్టుకునే వారు కాదాయన.

ఆనాటికి తిరుపతి వేంకట కవులు అవధానాలు అవీ చేసి, కావ్యాలవీ వ్రాసి అటు ప్రభువుల నుంచి, ఇటు ప్రజల నుంచి కూడా మన్ననలు, సన్మానాలు అవీ పొందుతూ ప్రాచుర్యంలోకి వచ్చారు. అక్కడ రాజమహేంద్రవరంలో చిలకమర్తి లక్ష్మీ నరసింహంగారు కూడా "గయోపాఖ్యానం" నాటకం రచించి విశేషమైన జనాదరణ పొందారు. ఇవన్నీ కూడా గంగాధరంగారికి కించిత్తు బాధాకరంగానే వుండేవి. ఆ బాధ అసూయవల్ల కాదు. అంతటి గుర్తింపురాక పోయినా, కనకాభిషేకాల్లాంటివి కాకపోయినా, కనీసం గండపెండేరం వేయించు కోగలిగేటంతటి గుర్తింపైనా, భీమవరంలో వున్న సాహితీ సభ వారి నుంచైనా లభించనందుకు ఆయనకి బాధ కలిగిందిరా అబ్బాయ్. భీమవరపు ఫిర్కాకి చెందిన తిరుపతి శాస్త్రిగారికే అంతటి ప్రాచుర్యం కలిగినప్పుడు అందులో కొంతైనా తనకి, అనే కానేక సాహితీ సభల్లో (భీమవరంలోనే అనుకో) పంచ రత్నాలు ఏకధాటిగా వ్రాసీ, చదివిన తనకి కలుగకపోవడానికి కారణం అంతుబట్టలేదురా పాపం ఆయనకి.

గండపెండేరం చేయించుకుని సొంతంగా వేసుకోడానికి, ఎవరైనా వెయ్యడానికి చాలా తేడా వుంది కదరా అబ్బాయ్.

అక్కడికీ తోటి సాహితీ మిత్రులతో అన్నారు కూడాను "మనం కూడా మన సాహితీ సభ తరఫున మహా కవి కెవరికైనా బయటి వాళ్లకి కాకపోయినా కనీసం మనలో ఎవరికైనా సరే గండపెండేరం వేసి సత్కరిస్తే బావుంటుందనుకుంటాను. అవసరమైతే ఆ గండపెండేరం తాలూకు ఖరీదు నే భరిస్తాను" అని సూచించారు కూడాను.

"నిజమేనండోయ్ గంగాధరంగారూ. మీ సూచన బాగుంది. ఆ విధంగా మన వూరు, మన సాహితీ సభ కూడా ప్రసిద్ధి కెక్కుతాయి. దివ్యంగా వుందండి మీరు చెప్పింది... అయితే తిరుపతి వేంకట కవుల్ని ఆహ్వానిద్దాం. లక్షణంగానూ, సరసంగా కూడాను వుంటుంది అన్నార్రావాళ్లు.

గంగాధరంగారు కించపడ్డారనుకో. అయినా అటువంటి వాటికి జంకే మనిషి కాదుగా. అందుకని "జంట కవుల్ని పిలిస్తే ఇద్దరికీ కూడా గండపెండేరం వెయ్యాల్సొస్తుంది. ఖర్చు తట్టుకోవడం కష్టమవుతుంది కదండీ" అని ముక్తాయింపిచ్చారు.

"పోనీ ఓ పని చేద్దామేమిటండి. చిలకమర్తివారినో, లేకపోతే శ్రీపాదవారినో ఆహ్వానిద్దామేమిటి" అంటూ రస్సా వేస్సా రా ఆ సాహితీ మిత్రులు.

"బాగానే వుంటుందనుకోండి" అంటూ శ్రుతి సరిచేసుకుని, "అయినా పెద్దవాళ్ళని ఎవరైనా గౌరవిస్తారు కదండీ. మనవాళ్ళని మనం గౌరవించుకుంటే బాగుంటుందనుకుంటాను" అని మేఘమల్హార్ రాగంలో పలికించారు వారు.

" గంగాధరంగారి భావం వాళ్ళ కర్థం కాలేదా అంటావా. అయిందిరా అబ్బాయ్. ఆ మాత్రపు ఇంగిత జ్ఞానం లేనివాళ్ళు కాదులే. ఆయన ధోరణికి, అమాయకత్వానికి ఓ ప్రక్కన నవ్వు - మరో పక్క జాలీ కలిగాయిరా. కుర్రకారైతే ఒక ఆట పట్టిద్దామనే అనుకున్నారు. పెద్దలు వారించడం వల్ల ఆగిపోయారులే.

గండపెండేరం వేయించుకోవాలనే కోరిక మటుకు గంగాధరంగారిని వదలలేదు.

భీమవరంలోనే లక్ష్మణశాస్త్రిగారని వుండేవారులే. వారు వైయాకరణులు, ఉభయ భాషా ప్రవీణులూను. భీమవరంలో జరిగే సాహితీ గోష్ఠులన్నీ వారి ఆశీర్వచనంతోనే జరిగేవి. ఏ కవిశ్రేష్ఠుడికైనా, ఏ పండితుడికైనా వారి ఆధ్వర్యంలోనే సన్మానం జరిగేది. కాశీ వరకు కూడా ఆయన కీర్తి వ్యాపించి వుందిరా అబ్బాయ్. అటువంటి లక్ష్మణశాస్త్రిగారి చెవులకి గంగాధరంగారి గండపెండేరం వ్యవహారం సోకింది. 'గంగాపెండేరం

# Viswam Financial Services

*Thoga Viswam*

826 Inman Avenue
Edison, NJ 08820

201-396-4860
201-530-9312

25 Mechanic Street
Red Bank, NJ 07701

*Our Financial Services Team* is a group of experienced advisors dedicated to the responsibility of offering all clients (Personal, Business, and Employer ) quality **Professional, Financial, Investment and Insurance** Services.

We are associated with the **Northwestern Mutual Life** and a large number of other *Quality* Insurance Carriers and Investment Firms.

**INSURANCE PRODUCTS**

*Life Insurance
*Insured Savings Plan
*Disability Income Plan
*Children's Education Plan
*Health Insurance Plan
*Visitors' Medical Insurance


**INVESTMENT PRODUCTS**

*Money Market Funds
*Stocks & Bonds
*Mutual Funds
*Zero Coupon Bonds
*C.Ds

**RETIREMENT PLANS**

*IRA and Keogh Plans
*Pension Plan
*Profit Sharing Plan
*401(k) Plan
**Annuities**
*Funding Options*
- Securities and CDs

- **You can call us with complete confidence that you are getting the best.**
- **Our mission is to enhance the overall financial well-being of our clients.**




• **22 kt. GOLD SETS**
EXCLUSIVELY DESIGNED With.
- Precious & Semi Precious Stones
- Ear Rings, Rings, Bangles,
- Bracelets, Pendants, etc.
- Both South & North Indian Designs.

**24 kt. GOLD BANGLES,**
• **CHAINS, COINS etc.**
• **PEARLS • CORAL**
• **JADE • GARNET**
• **CRYSTALS etc.**

• **FASHION JEWELRY SETS**
(Gold Plated) In Semi Precious Stones, For All Occasions.

**CORAL & JADE NOVELTY INC.**
80-35 159th STREET, JAMAICA N.Y. 11432
CALL SHANTA BHAT • 718-591-5154

అడ్డదిడ్డంగా కట్టుకున్న చీరను సవరించుకుంటూ.

ఆకలికి, మనిషికి జరుగుతున్న ఆ దెబ్బలాటల్లో హాహాకారాలు చేస్తూ పరుగు పెడ్తున్నారు కొందరు.

అందమైన కాడీలాకు కార్లు, రోల్సురాయిస్‌లూ, కొన్ని సుతారంగా దింతుల్లా జారుతున్నాయి.

బక్కచిక్కిన గుర్రాలు లాగుతుంటే ఎగురుతూ, కుసుపుతూ పోతున్నాయి కొన్ని బళ్ళు.

"చూడు ఆ మనుష్యులు, ఆ దరిద్రం.... ఆ ఆకలి.... అందుకే.. అందుకే ఏడుస్తున్నాం." అన్నారు వాళ్ళు నలుగురూ.

"ఎవళ్ళని చూసి జాలిపడమంటారు? పండిన తాట్టెంక మీద జుమ్మని ఎగిరే ఈగల్లా వున్నవాళ్ళ గురించా? మానవత్వం ఎంత దిగజారిందని బాధపడుతున్న మిమ్మల్ని చూశా?...."

అచ్యుతరాం ప్రశ్నకి జవాబు దొరకలేదు. ఒక్కసారిగా మగత జారిపోయింది. కళ్ళు తెరిచి చూసేసరికి – అపరాహ్న వేళ ఎప్పుడో దాటిపోయింది. ఎండ దిగజారుతోంది. అతడు పడుకున్న బెంచీ చుట్టూ నాలుగైదు కుక్కలు ఎక్కడ్నుంచో ఓ చచ్చిపోయిన పిల్లిని తెచ్చి పీక్కు తింటున్నాయి.

కడుపులో దేవినట్లయి కళ్ళు మూసుకున్నాడు ఒక్కసారి.

కళ్ళు తెరిచి నెమ్మదిగా లేచి పార్కు బయట కొచ్చాడు.

"బండి కావాలా బాబూ?" అంటూ ప్రశ్నించాడు ఓ రిక్షావాడు.

తలెత్తి చూశాడు అచ్యుతరాం.

అరవై ఏళ్ళకి తక్కువ ఉండవ్. తాగుడుతోటీ, బండి లాగుడుతోటీ శల్యమైపోయాడు. తెల్లటి గడ్డం, మాసిన జుబ్బా, లోతుకుపోయిన కళ్ళు – ఏదో గడ్డితో చేసిన బొమ్మలా ఉన్నాడు వాడు. "హాయిగా నీడ పట్టున బ్రతికుండాల్సిన ఈ వయసులో రిక్షా లాగుతున్నావా.... అసలింత కాలం ఎలా బ్రతుకున్నావ్? ఏనాడో చచ్చిపోవల్సిందే నువ్వు!" అనుకున్నాడు అచ్యుతరాం.

"వద్దు" అని ముందుకి సాగిపోయాడు

ఆ నిద్ర ఏమిటి? ఆ నిద్రలో ఆకలేమిటి?"

ఈ రోజు ఎందుకీ రోజు యిలా వుంది? ఎక్కడ ఎవర్ని చూసినా మనసులో ఎందుకీ జాలి? అందరికీ వుంటుందా ఈ జాలి? ఇంత నికృష్టమైన బ్రతుకులు చూస్తూ నిమ్మకి నీరెత్తినట్లు ఎలా వుండగలుగుతున్నారు ఈ జనం?

వీళ్ళందరూ బ్రతికున్న మనుషులా! లేక మట్టి బొమ్మలా? బ్రతికుంటే ఈ దరిద్రం, ఈ హైన్యం ఈ ఆకలి ఎలా భరిస్తున్నారు? నిరంతరం ఈ జారిపోతున్న ప్రాణాన్ని ఎందుకంత నిర్లిప్తంగా పట్టుకు వేళ్ళాడు తున్నారు?

ఛ ఛ! ఏమిటీ ఆలోచనలు.......

నడక వేగం హెచ్చించాడు అచ్యుతరాం. నీరసంగా వుంది. కాళ్ళు వణుకుతున్నాయ్. హోటల్లో కెళ్దామనుకుని ఎందుకులే అనిపించి ముందుకే నడిచాడు.

ప్రొద్దున్నే బయలు దేరినవాడు ఇప్పుడా ఇంటికెళ్ళడం?

అంతమందిని చూచి జాలిపడే హక్కు తనకేం వుంది? అసలు తన అంతస్తేమిటని?

ఎందుకు బయలు దేరాడు ప్రొద్దున్న?

"ఎక్కడన్నా రెండు రూపాయలు అప్పు చెయ్యండి; ఓ శేరు బియ్యం తెండి.... రాధకి ఒకటే విరేచనాలు. డాక్టర్నడిగి మందు తెండి" అంది అతని భార్య.

అందుకు బయలు దేరినవాడు యిప్పుడా యింటికెళ్ళడం.

అచ్యుతరాంకు కంగారు పుట్టింది. పరుగు లంకించు కున్నాడు ఇంటివేపు.

స్మశానంలా వుంది ఇల్లు నిశ్శబ్దం. గుండె దబ దబ లాడుతోంది

"ప్రొద్దున్న వెళ్ళిన వారు ఇప్పుడా రావడం?"

"రాధకు కలరా అన్నారు....... చచ్చిపోతుందనే చెప్పారు.... హాస్పటల్లో వేసే లోపలే వెళ్ళిపోయిందండీ.... మన రాధ వెళ్ళిపోయిందండీ...." అంటోంది. అచ్యుతరాం భార్య.

"ఏం చెయ్యను లక్ష్మీ! జాలి పడమంటావా....నాకు జాలి కలగడం లేదు లక్ష్మీ ....... రాధను చచ్చిపోనీ....... సుఖంగా వుంటుంది అక్కడ......."అంటూ జుట్టు పీక్కుంటూ కాళ్ళమీద నిలబడలేక కింద పడిపోయాడు అచ్యుతరాం.

"అయ్యో; ఏమైందండీ?" అంటూ అతని తలను వళ్ళో పెట్టుకుని విభ్రాంతురాలైంది లక్ష్మి. బావురు మంది తేరుకొని.

"ఎందుకేడుస్తావ్ లక్ష్మీ: చచ్చిపోయాననా?.... అంత అదృష్టం నాకా.... ఊరికే సొమ్మసిల్లి పోయానంతే.... ఇక్కడ ఇంకా నా కోసం మిగిలిన దుఃఖం ఎవరేడుస్తారు, నేనప్పుడే వెళ్ళిపోతే....అని అచ్యుతరాం చెప్పలేదు లక్ష్మికి.

చెప్తే లక్ష్మి ఏడ్చేది కాదు. అలా గుండెలవిసేలా?

## గండపెండేరం... ముగింపు

గండధరంగారు' అని కుర్రకారు వ్యవహరించడమూ తెలిసింది.

భీమవరంలో వున్న సాహితీ బంధువుల్లో ముఖ్యుల్ని సమావేశపరిచారు శాస్త్రిగారు. 'మన గంగాధరం పాపం, చాలాకాలంగా సాహిత్యంలో కృషిచేస్తున్నాడ్రా. ప్రోత్సాహకరంగా అతనికి ఏదైనా చిన్న సన్మానం చేద్దామని వుంది. ఏమంటారు?' అన్నార్రా అబ్బాయ్. కొంతసేపు ఎవరూ మాట్లాడలేదురా. ఆయన ఆంతర్యం తెలిసిన పెద్దలు కొందరు, తల పంకించడంతో అందరూ అంగీకారసూచకంగా తలలూపారు.

గంగాధరంగారి సన్మాన సన్నాహాలు అట్టహాసంగా జరుగుతున్నాయి. లక్ష్మణశాస్త్రిగారు స్వయంగా సన్మానం చేస్తారన్న వార్త అంతటా తెలిసిపోయింది.

ఇహ గంగాధరంగారి సంగతంటావా! చెప్పేదేముందిరా? ఐరావతాన్నెక్కే దేవేంద్రుడి బుజం తట్టి 'విశేషాలేవిటోయ్' అనడిగేటట్టుగా వుంది. శాస్త్రి గారంటే గంగాధరంగారికి భయప్రపత్తులు చాలా వున్నాయి. 'ఇన్నాళ్ళకైనా తన కోరిక తీరుతోంది కదా' అన్న ఉత్సాహం ఆయన ముఖంలో ప్రస్ఫుటంగా వుంది. అంత ఉత్సాహంలోను గండపెండేరం విషయమూ, దానికయ్యే ఖర్చు విషయమూ ఎవరూ ఎత్తరేమిటబ్బా అనే ఆందోళన అంతర్లీనంగా వుండనూ వుంది.

మొత్తంమీద గంగాధరంగారి సన్మానసభ ఏర్పాటైంది. వేదికమీద గంగాధరంగారు, లక్ష్మణశాస్త్రిగారు, సభాధ్యక్షులైన సుబ్బారాయుడుగారు, మరి కొందరు పెద్దలు కూర్చుని వున్నారు. సభాస్థలి సాహిత్యాభిమానులతో నిండుగా వుంది.

సభాధ్యక్షులు లేచి నిలబడి 'మన గంగాధరంగారు, మన భీమవరంలో జరిగే ప్రతి సాహితీ సమావేశంలోను క్రమం తప్పకుండా పాల్గొంటూ వస్తున్నారు. మొక్కవోని పాటవంతో, పంచరత్నాలు మనకు వినిపిస్తూ వున్నారు. వారినీ విధంగా సత్కరించే భాగ్యం కలగడం మన సభకి గర్వకారణంగా వుంది. అందునా, పుంభావ సరస్వతులైన లక్ష్మణశాస్త్రిగారి చేతులమీదుగా ఈ వేడుక జరగడం మరీ ఆనందకరంగా వుంది'' అంటూ ముగించారు.

వెంటనే వేద పండితులు ఆశీర్వచన పనసలు చదివారు. పిమ్మట లక్ష్మణశాస్త్రి లేచి నిలబడ్డారు.


'మా గంగాధరం అగ్రహారీకుడు. వారి పూర్వులు భారతికి ఎనలేని సేవలు చేసివున్నారు. ఆ వాసన ఈ చిరంజీవికి కూడా అబ్బింది. అనేక సభల్లో తన పంచరత్నాలతో మనల్ని అలరించి వున్నవాడు. చక్కటి విగ్రహ పుష్టి కలవాడు. ఇతగాడు లేని సాహితీసభ, గంభీరమైన కంఠంతో చదివే పంచరత్నాలు వినిపించని సాహితీ సభ శోభించలేదు. ఇతగాడిని ఉచిత రీతిలో సత్కరించాలని మన వారందరూ అనుకోవడం జరిగింది. అది స్వయంగా చేసి, ఇతగాడిని రంజింపచేయాలనే అభిలాష నేను వ్యక్తీకరించడమూ జరిగింది.


కవిత్వమనేది దిరిసెన పువ్వు లాంటిది. లోహంలా కఠినమైనటువంటిది కాదు. అందువల్ల కుసుమాలలో మహారాజ్ఞి అయిన మల్లె సుమాలతో ఈ చిరంజీవిని సత్కరిస్తున్నాను. గండపెండేరముల వంటి బరువులతో ఇతగాడి సాహితీ ఔన్నత్యాన్ని దిగజార్చదలచుకోలేదు. అంతకన్నా విలువైనటువంటి 'పంచరత్న సార్వభౌమ' అనే బిరుదును ప్రదానం చేస్తున్నాను' అంటూ పొడుగ్గా, దట్టంగా కట్టిన మల్లెల మాలని గంగాధరంగారి మెడలో వేశార్రా అబ్బాయ్, శాస్త్రిగారు.

సభలో ఇతర ధ్వనులేవీ వినిపించకుండా కరతాళ ధ్వనులు చెలరేగాయి. బరువైన మల్లెమాల మెడ నలంకరించగా అవనత శిరస్కులయ్యారు గంగాధరం గారు.

'పంచరత్న సార్వభౌమ' అనే మకుటంతో గంగాధరంగారి మీద పంచరత్నాలు చదివాడ్రా ఒక స్థానిక కవీశ్వరుడు.

అదిరా అబ్బాయ్. ఆ విధంగా గంగాధరంగారి సన్మాన సభ జయప్రదంగా జరిగింది. 'గండపెండేరం' అన్న ఆలోచన ఆయన మనసులోంచి మళ్ళీ బయటకు రాలేదురా.''



UDUPI • UDUPI

# UNDER NEW MANAGEMENT

UDUPI • UDUPI

*GOOD PLACE TO TRY ONCE*

# UDUPI

## Pure Vegetarian Indian Cuisine

**"Authentic" South Indian & North Indian Dishes**
**Prepared By Our Master Chefs**
**Our Quality Is Superb & Food Is Tasty**
**Service Is At Best**

Party Room for 50 persons, Catering Service Available
* 15 Minutes Express Take Out Service *

**************************************************************

**$2.00 off DINNER**
$10.00 Minimum
One Coupon Per Party

**Espresso & Capuccino**
**Full Menu Service**

**FREE DESSERT**
With An Entree Purchase
One Coupon Per Party

Coupons cannot be combined

**************************************************************

**TANDOORY NORTH INDIAN**
**BUFFET LUNCH**
ALL YOU CAN EAT !!
WEEKDAYS ONLY
**$ 4.95**
*****
NORTH/ SOUTH INDIAN
WEEKEND BRUNCH
**$ 5.95**

**1380 Oak Tree Road**
(Next to Green Farms)
**Iselin/North Edison**
**New Jersey 08830**
**(908) 283-0303**

MasterCard VISA AMERICAN EXPRESS

**OPEN 7 DAYS**
**MON-FRI:**
**Lunch**
11:30 to 2:30 PM
**Dinner:**
5:00 to 10:00 PM
**WEEKENDS**
11:30 to 10:00 PM

UDUPI • UDUPI • UDUPI • UDUPI • UDUPI • UDUPI • UDUPI •

## AMERICAN BY DAY - INDIAN BY EVENING

- Murty P. Bhavaraju

**Day and Night**

* Sandwich for lunch - koora and pacchadi for dinner
* English with Telugu accent in the office - Telugu with English accent at home
* Meetings and meetings and office politics on weekdays - parties and parties and Telugu politics on weekends
* Western outfit and Japanese electronics and cars but Indian at heart

**New Immigrants**

Twenty years ago we wondered about the future as new immigrants: How would the children grow up? How much Telugu culture is the correct prescription, for too much turns the children off and too little turns the parents off. We thought the American life was temporary to make a few dollars before returning to India.

**Children's Growth**

All the Telugu culture we knew and did not know, we wanted our children to be exposed to; to speak and write Telugu, learn Indian dance, sing and play Indian music, see Telugu movies, laugh at Telugu humor and appreciate Telugu proverbs. Mothers pushed and most daughters obeyed. The sons usually did not. Perhaps from the male chauvinism borrowed from their fathers, the boys thought that this "culture stuff" is not masculine.

**Children Changed**

Whether pushed or not, children went to college and suddenly wanted to know about their "roots." They felt more comfortable with other Indian students. They were not ashamed anymore of being Indian, but in fact were proud. They were anxious to come home and eat their mother's "vankaya koora." This is a typical story, so dear parents of young ones, do not worry. Our youth know more culture than some youth in India. They assimilated some good values from India and some from America. They are smarter than us! Ignore "bad apples"; there are some everywhere!

**Children Ready for Marriage**

Some go to India for the same "caste" match. Some relax the rules and marry locally -- perhaps even a non-Indian match. Who knows which kind of marriage makes them happy. In the enormous clock time of the world, many cannot keep track of their heritage in more than three or four generations down the line. So why should one be upset if tradition is broken in the marriage decision?

**Getting Older**

Yes we get older and our elders even older. Uncles, aunts and parents prepare to take leave of us. We feel terrible guilt for not having spent time with our relatives and feel even worse when we cannot see someone dear to us 10,000 miles away before they leave the world.

Serious illness or death of someone close here in the United States reminds us of our families even more, as they are not here to shed tears and to share our sorrow. But that's life! As philosophers have observed, we come alone into the world, leave alone, and in between meet many people, some of whom we love and some of whom we hate, but the world goes on for billions of years.

**So What is Culture?**

Kuchipudi dance? Annamacharya krithis? Temples? Telugu feasts and gossip? I guess the answer is in all of these, but only as mechanisms to achieve culture. Someone defined culture as being open-minded and tolerant to others' views. This did not make sense to me at first, but it was certainly interesting to me and thought provoking.

However, Telugus are unique and complex. It appears that the so-called cultural activities sometimes become the basis for people's politics and take us away from the "open-minded and tolerant" attributes of culture. If we only follow the 'new' culture concept, we gain much more in life from the traditional cultural background we already have!

In summary, **THINK THE NEW CULTURE.**

Pure Kanjeevaram SILK SAREES

NEW ARRIVALS

VARIETIES COLORS

Bargavi Sundararajan

Phone : (908) 819-0773
Fax (908) 985-4799

FROM THE PRESIDENT.....

Dear Members/Guests:

Since my last note to you, we had two very enjoyable music programs. On September 21, G.V. Prabhakar sang light music accompanied by Mekala Israel on Tabla and Krishnaveni Sastry (TFAS member) on Keyboard. Prabhakar took us back in the memory lane to many Ghantasala's and other popular songs. He also sang Annamacharya kritis, and Telugu "Ghajals" written by C. Narayana Reddy. Prabhakar gave an introduction to each item in "pleasant Telugu" (a rare opportunity we get outside Andhra Pradesh) and sang it with great melody, and there were no complex background instruments to distract. Bhavani, Krishnaveni's sister, joined Prabhakar and sang too. Pemmaraju Ammiraju gave TFAS mementoes to the artists and commented that he remembered his younger days of artists singing with only "harmonium." Prabhakar's mother Srimati Meenakshi was visiting U.S. and was proud to be in the audience. Thanks to Sudha Devulapalli for hosting the artists and also arranging a practice session with Krishnaveni who is our local artist agreed to accompany Prabhakar. A number of people helped on that evening in particular Murali Kolli at the reception and Prabha Raghunath, Indira Kolli and Bharati Bhavaraju serving refreshments.

The second program was the violin concert by A. Kanyakumari jointly sponsored by TFAS and CMANA. Kanyakumari is one of the few woman violinists and Telugu people should be proud of her. This is her third visit to U.S., and this time it is a violin solo concert tour sponsored by CMANA. She was accompanied by S. Rajarao on Mridangam and V. Nagarajan on Kanjira. Her concert was enjoyed by more than 150 in the audience (strangely dominated by non-Telugus!) Ananthakrishnan, a well-known violinist in NJ, gave the mementoes to the artists on behalf of TFAS and CMANA. I gave the vote of thanks.

I am sorry to say this again, but both the above programs were not well-attended by our members. When neither light nor classical music could attract Telugu audience, should we give up music programs entirely? But again, there are about 50 members who are very much interested in music and they attend our music programs. Perhaps fifty may be a good enough number for us to continue to arrange some music programs, at least light and devotional variety. I do not believe we will ever match the support Tamilians provide to Carnatic music either by Telugu or non-Telugu artists.

We are getting ready for the Deepavali function on November 9 in New Brunswick High School. There will be the dinner, Telugu exhibit, a short business meeting, and entertainment including children's dances, skit and a drama. As I mentioned in the Ausust 1991 Telugu jyothi, the Telugu exhibit was presented at the TANA Conference in Atlanta in July. Dr. N. Raghavaiah requested some of our exhibit material and ideas to arrange a similar exhibit in Memphis on the occasion of the 10th anniversary of their Telugu association. He wrote a very nice thank you letter to us for the help we provided.

By now you must have received my letter with the Nomination Form enclosed. Dama Venkaiah, Ramakrishna Jonnada and Narahari Kondisetti are the members of our Nominating Committee. The nominations for TFAS Board of Trustees for the term 1992-93 must be received by Dama Venkaiah by November 15, 1991. If he receives more than nine nominations, he will send the members who are eligible to vote the ballot by November 30 to select nine trustees. As per our Constitution, the officers and the committee chair-persons will be selected by the nine Trustees among themselves. Our Constitution and By-Laws were printed in October 1991 Telugu Jyothi. Sorry for a slight mixup in printing...the right column on Page 21 and the left column of Page 22 were interchanged. We hope it didnot cause any unnecessary confusion to you.

We hope to see you at the Deepavali Program. With our Best Wishes....

Murty P. Bhavaraju
President-TFAS


# Sari Emporium & Sona Jewellers

A Unique Sari, Fabric, Gold & Gold Ornament Store

*Grand Deepavali Sale Going On*

16 Marconi Avenue
1341 Corner of Oak Tree Road
Iselin, NJ 08830
(908) 283-4768

Exit 131 off Garden State Parkway - Left at light - First Left Turn - Right at the light - Two blocks and make a left and find the store at the right shopping Center

# FORM TO NOMINATE A CANDIDATE FOR TFAS BOARD OF TRUSTEES

(please type or print the information)

Name of the Nominee: ______________________________
(last name first)
Address: ______________________________

______________________________

Telephone: ______________________________

. . . . . . . . . . . . . . . . . . . . . . . . . . .

Name of the Proposer: ______________________________
(last name first)
Address: ______________________________

______________________________

Telephone: ______________________________

Signature & Date: ______________________________

. . . . . . . . . . . . . . . . . . . . . . . . . . .

Name of the Seconder: ______________________________
(last name first)
Address: ______________________________

______________________________

Telephone: ______________________________

Signature & Date: ______________________________


. . . . . . . . . . . . . . . . . . . . . . . . . . .

I accept the nomination to the TFAS Trustee position.
I have been a member in good standing for at least
one year by October 22, 1991.

Signature & Date: ______________________________
NOMINEE

Please send the nomination duly completed to:

**Dama Venkaiah**
**140–14 Laburnum Ave.**
**Flushing, NY 11355.**






# DAMA VENKAIAH ASSOCIATES

## TAXES, INSURANCE & PENSION SERVICES

## (T.I.P.S)

**140-14 Laburnum Avenue**
**Flushing, NY 11355**

(718) 762-7173, (718) 961-3654
(201) 463-0876

Seminars on Taxes, Insurance & Pension Topics
CALL FOR CONVENIENT LOCATIONS

**COMPARE:** WITH U.S. Life, Metropolitan, Prudential, N.Y. Life, Equitable, MONY, Travelers, John Hancock, etc.

**Level premium (does not go up) cash value insurance**—Insurance offered by Northwestern Mutual Life Insurance Co. Home office: Milwaukee, Wis.

**Rated #1 in Low Cost** by A.M. Best's actual 20 year surrender cost index.

**NOTICE: This is not a Universal life product—we *do not* recommend Universal life products.**

| EOL Plan Age | Insurance Amount | Premium | 10th Year Cash Value* | 20th Year Cash Value* |
|---|---|---|---|---|
| 30 | $100,000 | $ 741 | $ 7,774 | $ 29,951 |
| 35 | 100,000 | 893 | 9,355 | 35,422 |
| 40 | 100,000 | 1,094 | 11,270 | 41,857 |
| 45 | 100,000 | 1,357 | 13,638 | 49,272 |
| 50 | 100,000 | 1,709 | 17,183 | 59,802 |
| 53 | 100,000 | 1,979 | 19,716 | 67,237 |
| 55 | 100,000 | 2,189 | 21,661 | 72,897 |
| 60 | 100,000 | 2,856 | 27,484 | 89,470 |
| 65 | 100,000 | 3,805 | 36,012 | 112,320 |

*Includes dividends which reflect current claim, expense, and investment experience and are not guarantees of future results.

## NEW FIVE PAYMENT PLANS

**Insurance Amount $100,000** ACL Plan

| Age | Premium | Age | Premium |
|---|---|---|---|
| 35 | 1,336 | 50 | 3,120 |
| 40 | 1,750 | 55 | 4,158 |
| 45 | 2,332 | 60 | 5,477 |

**WE HAVE PLANS WITH EVEN LOWER PREMIUMS—CALL FOR RATES**

**If you can find a truly less expensive policy we will refund your premiums. Ask for details.**

**Northwestern Mutual Life®**

The Quiet Company.® Where actions speak louder than words.

## దీపావళి

వచ్చింది వచ్చింది దీపావళి
తెచ్చింది తెచ్చింది అందావళి

రకరకాల ముగ్గులతో
బంతి పూల తోరణాలతో .వ

పిండి వంటలకు
క్రొత్త బట్టలకు ...వ
క్రొత్త పెళ్ళి జంటలకు
ఎదురుచూసే అల్లుళ్ళకు ....వ

పండుగ సెలవులు పిల్లలకు
చుట్టాలతో కాలక్షేపం పెద్దలకు .వ
సాయంకాలపు ఆరాటాలకు
బొమ్మల కొలువులు పేరంటాలకు....వ

ఇంటింట వెలిగే దీపాలు
చూడముచ్చట వేసే దృశ్యాలు ..వ

పిల్లలు పెద్దలు అందరు
సంతోషంగా ఉందురు .వ
పండుగ తెచ్చింది అందాలు
అందరి కిచ్చింది ఆనందాలు
తీర్చింది అందరి సరదాలు ...వ


దూసుకు పోయే మతాబులు
చూసిన పిల్లల కేరింతలతో .వ

—జయసుధ

మీ యింట తెలుగు జ్యోతి ని వెలిగించండి.

## గళ్ళనుడికట్టు—30

బి. సరోజినీ దేవి,
యీస్ట్‌హిల్స్,న్యూయార్క్



(జవాబులు3కవ పేజీలో)

**ఆధారాలు — నిలువు**

1. విధేయత
2. పాఠశాల గదులు
3. విలువైన రాయి
4. దయ తలక్రిందులైంది
5. చిన్నాభిన్నమైన బీదబ్రాహ్మణుడు
6. శిరస్సు
7. సంయముడు — తాపసి
13. విశ్వవిచిత్రం — కలగాపులగం
16. అజగరం
15. వస్త్రములు
19. నమ్మిక

**ఆధారాలు — అడ్డము**

1. ఆలోచించి మంచిపనులు చేయువాడు, మంచిగుణములు గలవాడు
8. ప్రజలను పాలించువాడు
9. పుణ్యక్షేత్రము తిరుగబడింది
10. అన్నపు ముద్ద
11. దళసరి గుడ్డ
12. కొంతమంది ఒక మాటకు ఎన్నో కల్పించి చెప్తే వాటిని యిలాగంటారు
17. నూతిలో నీళ్ళు తోడుకోవడానికి ఉపయోగించేది (కలగాపులగం)
18. ప్రజలు
19. సంవత్సరము పేరు
22. తిరుగబడిన కర్ర
23. ఎద్దు వేయునది

### ఆ—కలికాలం

ఆ—కలికాలం కదా
కంచెలు
చేనులు మేస్తే
గడ్డైనా మిగలదు —

కర్మ సిద్ధాంతం
శుష్క వేదాంతం
తాత్విక చింతనం
పేదల కాలే
కడుపులు నింపే
ఫార్ములాలు కావే!

—ఇందిర
సఫర్న్,న్యూయార్క్


**SKYLINE**

**INTERNATIONAL TRAVEL CORPORATION**

307 East 44th Street, Suite 514
New York, NY 10017

ALL DOMESTIC & INTERNATIONAL TRAVEL
PROMPT & EXCELLENT SERVICE
COMPETITIVE AIR TRAVEL FARES

For More Information Please Call:
Mr. Vivian
Chairman

Tel: (212) 573-9016
(212) 370-9392
Tlx: (ITT) 4941370

Member of IATA

ఆమె బస్సు దిగుతూ ఎదరకు చూసింది. అల్లానే అతను జెండా కొయ్యలా నించుని ఆమె వైపు చూస్తున్నాడు. క్షణం ఎందుకో ఆమె గుండెలు టకటకా కొట్టుకున్నాయి. అసంకల్పితంగా పమిట చెంగును భుజాల మీదగా లాగుకుంది. తడబడుతూ గబగబా అడుగులు ముందుకు వేసి ఏవో చూపులు తనని గుచ్చుతున్నట్లు అన్పించి వెనక్కి తిరిగింది. ఇంకా అతను అల్లానే నించుని చూస్తున్నాడు.

అవకాశం వుంటె ఆవిడని నమిలి మింగేయాలన్నంత ఆకలి కన్పించుతోంది అతని కళ్లల్లో! గబగబా నాలుగడుగులు వేసి ఎదరగా వచ్చిన రిక్షాని కేకేసి కూర్చుంది.

# ప్రియ

## ఐ.వి.యస్. అచ్యుతవల్లి

సగం దూరం గడిచాక ఎక్కడికమ్మా అన్నాడు రిక్షా అప్పన్న.

పోస్టాఫీసు వీధికి అంది. పోలీస్టేషన్ వద్ద దిగేవాళ్ళు పోస్టాఫీసువీధికి రిక్షా ఎక్కే అవసరం ఏమీలేదు. సిటీబస్ లన్నీ స్టేట్ బాంక్ వద్ద విధిగా ఆగుతాయి. అక్కడ దిగి ఇంటికి వెళ్ళిపోవచ్చును. 'వూరికి కొత్త కాబోలు' అనుకున్నాడు అప్పన్న. పోస్టాఫీసు అవలవున్న ఇంటివద్ద దిగి రూపాయి ఇచ్చింది. ఆమెకొత్త ఆవిడేఅని నిర్ధారించుకున్నాడు. అప్పన్న. తలుపుతీశాడు శాస్త్రి.

"రిక్షామీద వచ్చేవా!" అంటూనే ఆమె ముఖంలోకి పరిశీలనగా చూసి-

"అదేం అల్లా వున్నావు!" అన్నాడు. దెబ్బతిన్న పావురాయిలా వుంది ఆమె ముఖం. నుదుటినిండా అలసటని సూచించే స్వేద బిందువులు.

"ఏమీ లేదు" అంది. బాత్ రూంలోనికి వెళ్ళి ముఖం కడుగుకుని వచ్చింది. కాఫీ ఫ్లాస్కులోంచి కప్పులోకి కాఫీ వంపి ఇచ్చి "బాగా అలసటగా ఉంటోందా ప్రియా!" అన్నాడు.

"లేదు లేదు" అంది ప్రియ.

"ఏమో! నా రోజులు బాగా లేవు, నీకన్నా ఈ చిన్న ఉద్యోగం వచ్చిందని సంబర పడుతున్నాను. లంకమేతకు గోదావరి ఈత సరిపోయిందన్నట్లు ఇక్కడినించి రోజూ అంతదూరం బస్సులో పోయి రావటం నీకు ఎంతో ఇబ్బందిగా వుంటుందనుకున్నాను ఏం చేయను! నాకు అక్కడ ఏదన్నా ఉద్యోగం దొరికితే మనం ఏకంగా స్కూల్ కి దగ్గరగా వున్న చిన్న ఇల్లు చూసుకుని మకాం పెట్టేయవచ్చును. ఏదీ దొరకటం లేదు" అన్నాడు శాస్త్రి.

"ఫరవాలేదు. నాకేమీ ఇబ్బందిగా వుండటం లేదు" అంది ప్రియ


"అల్లా అంటూనే వుంటావు. కాని ఆరెన్నెల్ల క్రితం నిన్ను చూసిన వాళ్ళు ఇప్పుడు చూస్తే పోలిక పట్టలేరు. అంతలా నీరసించిపోయావు తెల్సా!" అన్నాడు అభిమానంగా శాస్త్రి. అతని అభిమానం, ఆత్మీయత, నెమ్మది, ప్రియకు కంచుకోట లాంటివి! ఆ ఆత్మీయత తెరలను చీల్చుకుని తననెవరూ వేధించలేరు! అని ప్రియ అనుకుంటూ వుంటుంది ఆరెన్నెల్ల క్రితమే ప్రియకు చిన్న కాన్వెంటు స్కూల్లో ఉద్యోగం వచ్చింది. రెండు వందలు ఇస్తున్నారు. స్కూల్ కి ఇంకా స్ట్రెంగ్త్ పెరిగితే ఇంకొక వంద రూపాయలు ఇస్తామన్నారు. ప్రియ బి. ఎ. చదివింది. పైన చదవటానికి ధనము, బలమూ కూడా లేవు. ఇల్లు పాత కాలంనాటిది. శాస్త్రి, ప్రియ వుండగా రెండు వాటాలు అద్దెకు ఇచ్చేరు. అవి వంద రూపాయలు వస్తాయి. శాస్త్రికి అదే ఆదాయం. ఇల్లు బేరం పెడితే పాతిక ముప్పయ్ వేలు వస్తాయి ఇప్పటి ధరల్లో! కాని తనెక్కడ వుంటాడు? బాగు చేయించుకునే స్తోమత లేదు అందుకనే ఆ పాత కాలం పెంకుటింటిలో ఒక రెండు గదుల వాటా తనకి కేటాయించుకున్నాడు. ప్రియకు ఉద్యోగం దొరకటంతో కొంచెం ఇబ్బంది లేకుండా ఇల్లు గడుస్తోంది. అయితే, ప్రియకు ఉద్యోగం దొరికిన కొత్తల్లో వున్న సంతోషం ఇప్పుడు వుండటం లేదు. అతను ఇంచుమించు రెండు నెలల క్రితం కోటవల్లి బస్సు స్టాండులో కనిపించాడు. ప్రియ గబగబా నడిచి, బయలుదేరుతూన్న బస్సులోకి ఎక్కేసింది. 'అమ్మయ్య' అని ఊపిరి గట్టిగా పీల్చుకుంది. కాని- కాని, రెండు రోజులకే అతను ధవళేశ్వరం బస్సుస్టాండులో దిగుతూన్న ప్రియని కళ్ళతో కలిశాడు. ఒక రోజు కాదు. రెండు రోజులు. అలాఅలా రోజులు. వారాలు అయి రెండు నెలలు అయిపోయింది. శాస్త్రి తన నెవరూ గుర్తుపట్టలేనంతగా మారిపోతున్నావు అంటున్నాడు! అతనెల్లా గుర్తుపట్టాడు. ఎందుకిలా వెంటాడుతున్నాడు!' మంచంమీద బోర్లగిలపడుకుని ఆలోచిస్తున్నాది. "తలుపువేసుకో నేనలా మార్కెటు వైపు వెళ్ళివస్తాను" అన్నాడు శాస్త్రి. తలుపు వేసివచ్చి మళ్ళీ మంచంమీద బోర్లగిలపడుకుని ఆలోచిస్తోంది. కిటికీలోంచి ఒక రాయికట్టిన కాగితం వచ్చివీపుమీద పడింది. చివ్వుమని తలెత్తి కిటికీవైపు చూసింది. ఎదురింటిలో అద్దెకు వుంటున్న స్టూడెంటు కుర్రాడు చలపతి. వంకరగా నవ్వుతున్నాడు. చీటీ చదివింది. చలపతి ఇంగ్లీషు పాటేదో బిగ్గరగా గొంతెత్తి పాడుతున్నాడు.

"సిరిమల్లె నీవే. విరిజల్లు కావే! వంతులమ్మ" "హుం" అనుకుంది ప్రియ.

'అందరికీ ఎంత లోకువయిపోయేను!' బాధ వేసింది.

"ఎక్కడికి వెళ్తాం! ఎక్కడికి వెళ్ళినా ఇవే పరిస్థితులు. ఇదే రకం మనుష్యులు! భాష వేరయినా భావం వకటె! ప్రతి మగాడిలోనూ ఒకటే క్రూరత్వం! ఒకటే తోడేలు చూపు! వీళ్ళతోనే నెగ్గుకు రావాలి!" అంటాడు శాస్త్రి. ఎల్లా నెగ్గుకు రావటం!

"టక్ టక్!" ఆమె ఏకాగ్రతను భంగం చేసింది తలుపు చప్పుడు. ప్రియ ఉలిక్కిపడింది. 'శాస్త్రి ఇప్పుడే కదా వెళ్ళాడు! తమ ఇంటికి ఎవరు వస్తారు! ఎదురింటి చలపతి



కాదుకదా!' వంటితో క్రింది పెదవి కొరుక్కుంటూ కూర్చుంది. ఏమి చేయాలి! తలుపు తీయవచ్చా! తీయకూడదా!"

"టక్ టక్! టక్ టక్!" మళ్ళీ చప్పుడు.

"ఎవరది!" అంది. ఎల్లాగో గొంతు పెగల్చుకుని.

"నేను" సన్నటి గొంతు వినిపించింది. ఎవరో చిన్నపిల్ల గొంతు అని ప్రియ లేచి తలుపు తీసింది. పన్నెండేళ్ళ అమ్మాయి! "ఏమిటి!"....అంది. ఆ పిల్ల పట్టు పరికిణీ కట్టుకుంది. రెండు జడలు వేసుకుంది. ముఖం నలుపయినా కళకళలాడుతూ వుంది. స్నేహపూర్వకంగా నవ్వింది.

"నేను ఎనిమిదో తరగతి చదువుతున్నానండి. ఇంగ్లీషులో బాగా పూర్ గా వున్నాను. సాయంకాలాలు కొంచెం పాఠాలు చెబుతారేమో మా అమ్మగారు, నాన్నగారు కనుక్కోమన్నారు".

"ఉదయం తీరిగ్గా వుంటుంది. సాయంకాలం నాకు చెప్పటానికి తీరిక వుండదు" అంది ప్రియ.

"ఉదయమే వస్తాను. నా పేరు భాను." అంది ఆ పిల్ల. వారం రోజులలో భాను తెల్లారి ఆరుగంటలకల్లా వచ్చేది. అలవాటు అయిపోయింది. పాతిక రూపాయల ఆదాయం పెరిగింది.

"భాను చాల కలుపుగోలు పిల్ల" అన్నాడు శాస్త్రి.

"ఏం!" అంది ప్రియ.

"నీవు స్కూలుకి వెళ్ళినా ఆ పిల్లకి తీరిక వుంటే 'ఏమన్నా హెల్ప్ చేయనా అంకుల్!' అంటూ ఇల్లంతా కలయతిరుగుతుంది. ఏ పనిచెప్పినా ఇట్టే చేసిపెడుతుంది" అన్నాడు శాస్త్రి.

"చిన్న అమ్మాయి కదా!" అని పూరుకుంది ప్రియ. స్కూలులో పాఠాలుచెబ్తూంటే ఒక చిన్న పిల్లవాడు ఒక చీటీ తెచ్చి ఇచ్చేడు ప్రియకు. "ఎవరు ఇచ్చేరు!" అంటూ గేటు వైపు చూసింది. 'జెండా కొయ్య' గేటు మీంచి ఆమె వైపే చూస్తూ నించున్నాడు. చీటీ విప్పి చదవింది.

"బ్రతకలేని బడిపంతులమ్మ! ఈతకు లోతు వుండదు! గోచిపాతకు దరిద్ర బాధ లేదు' తెల్సా!" అతనికేసి చూసింది. తమాషాగా నవ్వి చెయ్యివూపి వెళ్ళిపోయేడు. 'ప్రియ'కు 'కళ్ళమ్మట నీళ్ళొచ్చాయి. 'అతనెవరు! ఎందుకు తననిలా చూపులతో హింసించుతున్నాడు! బడిపంతులమ్మలు బ్రతకలేరా! ఎన్నెన్నో హీనాతిహీనమయిన వృత్తులకన్నా విద్యాదానం గొప్పది కాదా! అందరికీ అంత హేళన ఎందుకు!' అనుకుంది ప్రియ.

"ఉపాధ్యాయ వృత్తి ఎంతో ఉత్కృష్టమయిన వృత్తి! అయితే జీతాలు రాక అనేక ఈతిబాధలతో ఒడిదుడుకులతో సంసార భారాలతో దిగజారిపోయిన మధ్య తరగతి ప్రజలు బ్రతకలేక బడిపంతులు అని ఒక నానుడి ప్రచారం చేసుకున్నారు. అదే స్థిరమయిన పలుకుబడి అయిపోయింది" అంటాడు శాస్త్రి.

"నీ వృత్తిని కాదు ప్రజలు చూస్తోంది. నీ వయస్సుని. ఆ వయస్సులోని మెరుపుని! ఆ మెరుపులోని సొగసుని!" అంటాడు శాస్త్రి

"ఈ వయస్సు, మెరుపు, సొగసు ఆరాధనీయంగా కనపడవా! అవహేళనకు అవకాశం ఇస్తాయా!" అంటె.

"అది వాళ్ళ వాళ్ళ పురాకృత సుకృతము అనుకో! ఒకళ్ళని చూస్తే చేతులు ఎత్తి మ్రొక్కాలనిపిస్తుంది. ఒకళ్ళని చూస్తే ఏదో ఒక రకంగా ఏడిపించబుద్ధి పుడుతుంది. పూజనీయత మన ముఖంలో వుండాలి!" అంటాడు శాస్త్రి.

'తను అందంగా వుంటుందంటారు చూసినవాళ్ళు. పెద్ద హంగామాగా షోకులు చేసుకునే స్తోమతు లేదు. ఉన్నవే నాలుగు నేత చీరలు. చిన్నప్పుడెప్పుడో తల్లి చేయించిన పావలా ఎత్తు బంగారపు రింగులు తప్ప ఇంక వంటి మీద నగలేమీ లేవు. ఇంత తన వైపు ఎందుకలా వెకిలిగా చూస్తారు! మగ వాళ్ళని కవ్వించే విధంగా తన ప్రవర్తన వుంటోందా!' ఈ ఆలోచనల వల్ల ప్రియకు మనోవ్యాధి వచ్చేలా తయారయ్యింది. చివరికి ఒక రోజు శాస్త్రికి చెప్పేసింది, తననిలా ఒకతను వెంటాడుతున్నాడని!

"ఇన్ని రోజులూ నీలో నీవే బాధపడుతున్నావా! ఇంత చిన్న విషయం చెప్పటానికి ఇంతలా ఆలోచించాలా!" అన్నాడు శాస్త్రి నవ్వేస్తూ!

'ఇది చిన్న విషయమా! ఇంత సిగ్గు కలిగించే విషయం స్త్రీకి ఇంకేదన్నా వున్నదా! ఒక మగవాడు తనను వేటాడుతున్నాడని ఇంకో మగవాడితో- అది తండ్రి అయినా అన్న అయినా చెప్పగలదా!" అనుకుంది ప్రియ. అయినా శాస్త్రి చెప్పినట్లుగానే అతను కనిపించగానే చరచరా అతని వద్దకు వెళ్ళింది. సాధ్యమయినంత మృదువుగానే,

"మీకేం కావాలి!" అంది. లోపల దడదడ వణుకుగా వున్నా పైకి బింకంగా వుంది. అతను ప్రియను ఆపాదమస్తకమూ పరీక్షించుతున్నాడు. "నువ్వే కావాలి!" అన్నాడు మొరటుగా.

"దానికిదేనా పద్ధతి!" అంది ప్రియ.

"నాకు తెలుసున్న పద్ధతి ఇదే మరి!"

"కాని మాకు కావల్సిన పద్ధతి వేరు. మా ఇల్లు తెలుసుగా. రేపు ఆదివారం శాస్త్రి ఇంటిలో వుంటాడు వచ్చి మాట్లాడండి!"

"ఓ యబ్బో నీకో బ్రోకరు వెధవ వున్నాడన్నమాట!"

"ఆ బైటిలు అతనికి తగునో లేదో నాకయితే తెలియదు. మీరే వచ్చి సంగతులన్నీ కనుక్కోవచ్చును." అంది ప్రియ గంభీరంగా.

'గుండెలు తీసిన బంటు!' అనుకున్నాడు జెండాకొయ్య.

బాగా చీకటి పడిపోయింది. ఇంకా ప్రియ ఎందుకు రాలేదా అన్న తహతహతో

వున్నాడు శాస్త్రి. ఉద్యోగంలో చేరింది లగాయితు ఇప్పటివరకు లేటుగా రావటం లేదు ప్రియ! ఆమె స్వతహాగా చాలా నిదానస్తురాలు. పిరికి మనసు! "ఒకసారి వెళ్ళి కనుక్కుందామా!" అనుకున్నాడు. "తీరా తను బస్సు పట్టుకుని వెళ్ళేవరకు ఆమె ఇంటికి వచ్చి వుంటే తనకి ఇంకా మెంటల్ టార్చర్‌గా వుంటుంది ఆ కాస్సేపూ....' అనుకున్నాడు. భాను వచ్చింది. "పంతులమ్మగారింకా రాలేదా! బియ్యం కడిగి పొయ్యిమీద పడేస్తానుండండి." అంటూ వంటింట్లోకి వెళ్ళింది. బియ్యం డబ్బాలో ఆట్టే బియ్యం లేవు.

"మాస్టారూ ఈ పూటకి ఈ బియ్యం వండేస్తే రేపొద్దుట ఎల్లాగండి?" అంది పెద్ద ఆరిందాలా.

"గోధుమపిండి వున్నదిలే! రొట్టెలు చేస్తుంది" అన్నాడు శాస్త్రి. భాను అన్నం వండేసి ఉల్లికారం చేసి చారు మరిగించింది. "ఇంకా పంతులమ్మగారు రాలేదు" అనుకుంటూ వెళ్ళిపోయింది. ఏదో ఆలోచనలో వుండగానే జెండాకొయ్య వచ్చేడు.

"పంతులమ్మ కస్టోడియన్ నువ్వేనా!" అన్నాడు.

"నేనే. ఏం కావాలి?" అన్నాడు శాస్త్రి. జెండాకొయ్య పొడుగ్గా సన్నగా వున్నాడు. చామనచాయ. కళ్ళద్దాలూ, ఒంకుల ఒంకుల జుత్తు అవటంవల్ల ముఖం అందంగా లేక అల్లరితనంగా కనపడుతుంది.

"పంతులమ్మ లేచి వచ్చిందన్న విషయం నీకు తెలుసుగా!"

"తెలుసు" అన్నాడు శాస్త్రి. 'ఆ సంగతి ఇతనికెందుకు?' అనుకున్నాడు.

"అల్లాంటి దానికి నువ్వు షెల్టరెందుకు ఇచ్చావు?"

"ఒంటరి ఆడది ఆశ్రయం కోరింది. ఇచ్చేను. ఆమెను కాపాడటం నా బాధ్యత! అనుకున్నాను!"

"నువ్వు పెళ్ళిచేసుకుంటావా ఆమెని?"

"అల్లాంటి ఆలోచన నాకు లేదు. ప్రియ నాకు వరస కాదు. దూరపు చుట్టరికం కలిసింది. చెల్లెలి వరస అయింది."

"మా అన్నయ్య దానిని ఎక్కడున్నా జుట్టుపట్టుకుని ఈడ్చుకురమ్మన్నాడు. ఎల్లాగో అల్లాగ ఆవిడకు బుద్ధిచెప్పి పంపించెయ్యి."

"ఆవిడ జీవితం ఆవిడ జీవించటానికి ఆమెకు హక్కు వుంది. ఆవిడ వెళ్తానన్నా ఇక్కడ వుంటానన్నా నేనేమీ అభ్యంతరం చెప్పను."

"మొగుణ్ణి వదిలేసిన దానిని నువ్వు సమర్థించటం ఏం బాగాలేదు. ఎప్పటికయినా ఎవర్నో ఒకర్ని కట్టుకొని సంసారం చేయాలిగదా! అట్టహాసంగా పెళ్ళి అయి, భర్త వుండి ఇదేం పోయే కాలం! ఇల్లు వదిలి పారిపోవటానికి మా ఇంట్లో ఏమున్నా దయ్యాలా భూతాలా వున్నాయా! పెడితే మెతుకులకి బిమ్మల్లోపడి ఈడురోగాతో అంటూ రోజల్లా పిల్లలతో అరిచి అరిచి ఇంటికి అలిసిపోయి రావటం! కట్టుకున్న వాళ్ళకి కన్న తల్లిదండ్రులుండి కూడదంటె ఎల్లాగు!" అన్నాడు జెండాకొయ్య.

"అదంతా ఆమె ఇష్టం అన్నాను కదా!" అన్నాడు శాస్త్రి.

"ఇష్టం కష్టం అంటూ కూర్చోకండి. ఎల్లాగో నచ్చచెప్పి ఆమె ఇంటికి ఆమెని పంపేయండి. అందరికీ మర్యాదగా వుంటుంది. లేకపోతే అనవసరంగా కోర్టుల చుట్టూ తిరగాల్సి వుంటుంది" అంటూ అల్టిమేటం ఇచ్చేడు. రాత్రి పదిన్నర అయినాక వచ్చింది ప్రియ.

"సినిమాకు వెళ్ళాము" అంది. ఆలస్యానికి కారణం చెబుతూ.

"వెళ్ళాము" అన్న బహువచనానికి ఎవరో స్నేహితురాలితో వెళ్ళి వుంటుంది అని నిశ్చయించుకున్నాడు శాస్త్రి.

"అతను వచ్చేడు" అన్నాడు శాస్త్రి.

"ఎవరు?" అంది ప్రియ.

"నిన్నెవరో వెంటబడుతున్నారన్నావు కదా! అతనే"

"అతనా! మొన్న స్కూలికి చీటీ పంపించేడు. నువ్వు చెప్పినట్లే ఇంటికి రమ్మన్నాను. నిజంగా వచ్చేడన్నమాట" అంది ప్రియ.

ప్రియ ముఖంకేసి చూసేడు శాస్త్రి. ఆమె ముఖంలో ఏమీ సందేహచ్ఛాయలు లేవు. ఆవిడకి ఇరవయి నాలుగేళ్ళు వుంటాయి. చామన చాయలో చారెడేసి కళ్ళతో చూట్టానికి ఆకర్షణీయంగా వుంటుంది. ఆమె తనకి బంధువని తెలియకుండానే ఆర్నెల్లు తనతో కలిసి వుంది. ఏదో మాటల సందర్భంలో ఇరపా మరపా అన్ని బంధుత్వాలు చిత్రం గిస్తే. తనకి పినతండ్రి కుమార్తె అని తేలింది. "ఎవ్వరూ లేరు. ఉద్యోగం ఏదన్నా దొరికించుకోవాలని తిరుగుతున్నాను" అంటే "నిజమే" అనుకున్నాడు శాస్త్రి. కాని పెళ్ళి అయి సంసారం అంటూ వుండి ఏవో తగాదాలు వచ్చి వచ్చేసిందనుకోలేదు!

"అతను చాలా మొరటుగా మాట్లాడారు. ఏమిటో నిన్ను వాళ్ళింటికి పంపించకపోతే కోర్టులు, వ్యవహారం అంటున్నాడు. నా స్వభావం నీకు తెలుసుగదా! ఎవ్వరితోనూ గొడవలంటే నాకు పడదుమరి...."

"నీ ఉద్దేశం ఏమిటి శాస్త్రీ! నేనెందుకు వాళ్ళింటికి వెళ్ళాలి!" అంది ప్రియ.

"అతను నీకు మరిది అవుతాడట కదా!"

"మరిదా! అతనా! ఇదెక్కడి గొడవ! అతనెవరో నాకు తెలియదు. అష్టమూ నమ్ము ఎక్కడపడితే అక్కడ మింగేలా చూస్తుంటే భయంవేసి చెప్పాను నీతో! అతనితో నాకు బంధుత్వమేదీ లేదు శాస్త్రీ!" అంది ప్రియ.

"వాళ్ళన్నయ్యని నువ్వు వదిలేసి వచ్చేవట కదా! అతని తల్లిదండ్రులు అతని ఇంట్లో వుండకూడదని దెబ్బలాడి వచ్చేవంటున్నాడు. అత్తగారు, మామగారు లేకుండా ఎక్కడికి వెళ్ళిపోతారు! అంటున్నాడు."

"ఓరి నాయనా!" అంటూ తల పట్టుకుని కూలబడింది ప్రియ.

"ఏమిటి ప్రియా."

"ఈ కథంతా ఏమిటి శాస్త్రీ! అతనెవరో! అతని అన్న ఎవరో. వాళ్ళ నాన్న అమ్మ ఎవరో నాకెవరూ ఏమీ తెలియదు. నాకసలు పెళ్ళే కాలేదు. పెళ్ళి అయినాకో ఇల్లా వాళ్ళివుంటే తిక్కకోసం ఈ జాబ చెత్తెడు ఉద్యోగం వెతుక్కుంటూ ఊళ్ళు తిరగాల్సిన పనేమిటి శాస్త్రీ! అమ్మమ్మ బ్రతికుండగా ఆవిడ వెనకాతలే వున్నాను. ఆవిడ పోయేక మామయ్య పదిమంది పిల్లలతో కుటుంబ భారంతో సతమతమవుతూంటె చూడలేక వాళ్ళకేవిధంగానూ సాయపడలేక ఇల్లా వచ్చేశాను. కావల్సి వస్తే అనపర్తి వెళ్ళి కనుక్కో! నా సంగతి" అంది ప్రియ. అనపర్తిలో ప్రియకు బంధువులున్నారని శాస్త్రికి తెలుసు. ప్రియ ఇదివరకే ఈ సంగతి శాస్త్రికి చెప్పేసింది.

మర్నాడు ప్రియ స్కూలికి వెళ్ళేటప్పుడు కూడా వెళ్ళాడు శాస్త్రి. జెండాకొయ్య కనిపించలేదు. రాజమండ్రిలో కాస్సేపు అటూ ఇటూ తిరిగారు. తెలిసిన వాళ్ళెవరో కనపడితే కబుర్లు చెబుతుంటే దూరంగా నవ్వుతూ కనబడ్డాడు జెండా కొయ్య. గబగబా ఎదురు వెళ్ళాడు శాస్త్రి.

"నిన్న మీ ఇంటికి తీసుకువెళ్తారా" అన్నాడు శాస్త్రి.

"మీరెవరు" అన్నాడు జెండాకొయ్య.

"నిన్న మీరు మా ఇంటికి రాలా - పంతులమ్మ వుంటున్న ఇంటి యజమానిని" "అప్పుడే మర్చిపోయావా" అనుకున్నాడు మనసులో.

"నువ్వా. ఏమంది! చెప్పావా నా సంగతి"

"చెప్పాను. తన అత్తవారిల్లు చూసి రమ్మంది. వెళ్ళిపోవటానికి ఒప్పుకుంది."

"నువ్వెందుకు చూడటం! రేపు శనివారమే కదా! మధ్యాహ్నం వెంట వస్తాను. రావటానికి రెడీచేసి వుంచు...." అన్నాడు జెండా కొయ్య.

"సరే అయితే" అంటూ వెనుతిరిగాడు శాస్త్రి.

"ఏమిటి నీకతనితో కబుర్లు" అన్నాడు శాస్త్రి స్నేహితుడు. ఎందుకయినా మంచిదని ప్రియ సంగతంతా అతనితో చెప్పాడు.

"అయితే ఆవిడ తనకి పెళ్ళే కాలేదంటోందా"

"అవును. పూర్వాపరాలు తిరగేస్తే ఆమె నాకు చెల్లాయి అవుతుంది కూడా! ఇతనేమో తనకి అన్న భార్య అంటున్నాడు!"

"రేపు ఎందుకయినా మంచిది. నువ్వుకూడా తోడుగా వెళ్ళు. అసలు సంగతేమిటో బోధపడుతుంది. పోలీసు స్టేషన్‌లో చెప్పి వుంచు. ఎందుకంటే ఇదేదో తికమకం వ్యవహారంగా వుంది" అన్నాడు అతను.

"మా యింటి ఎదురుగా పోలీసు హెడ్డు సీతారామస్వామిగారు వున్నారు. చెప్పి వుంచుతాను" అన్నాడు శాస్త్రి. అతని సలహా శాస్త్రికి నచ్చింది.

మర్నాడు పొయింటాలానికి కథంతా మాప్పు విడిచిన ఎండలా తెల్లతెల లాడుతూ మొత్తంగా తెలిసిపోయింది. జెండా కొయ్యను అమ్మాయి లని అపహరించి తెచ్చిందని అంటూ వర్ణించడం మామూలు ఇతని మాటిది ఆధారం చేసుకుని కొంత మంది పెద్దలు కూడా రంగంలోకి దిగారు. మొత్తంగా చెప్పాలంటే బందు వర్గం కాని ఆప్తమిత్రులు కాని లేని ఒంటరి ఆడవాళ్ళకి గాలం వేస్తాడు. అచ్చిక బుచ్చిక కబుర్లు చెబుతారు. మర్యాద మన్నన ఆపేక్ష ఆత్మీయుతా. కుప్పలు తెప్పలుగా కురిపించుతారు. తామే పెళ్ళి పెద్దలుగా వ్యవహరించి తమ ముఠాలోని కుర్రాళ్ళకు ఇచ్చి. తూ తూ మంత్రం పెళ్ళి జరిపించి హనీమూన్‌కి. బొంబాయో. హైద్రాబాదో పంపుతారు. హనీమూన్‌కి వెళ్ళిన అమ్మాయి మళ్ళీ లోకం ముఖం చూడదు! తీగతో దొంకంతా కదిలింది ప్రియ ధర్మమా అని. పెద్ద పెద్ద లాడ్జింగ్‌లకి అమ్మాయిలని సప్లయి చేసే 'గాంగ్' పట్టు బడింది. జెండాకొయ్య చేతులకి బేడీలు పడ్డాయి. ప్రియకిప్పుడు ధైర్యం వచ్చింది. "మీ అన్నగారెలా వున్నారు! అత్తగారు మామగారు కులాసాగావున్నారా! అడిగానని చెప్పండి." అంది వెటకారంగా. జెండా కొయ్య ముఖంలో కోపంలేదు.

"పంతులమ్మ! మా అన్నయ్య కోసం కాకపోయినా నిన్ను నాకోసమన్నా తీసుకు పోదామనుకున్నాను. కథ అడ్డం తిరిగింది. కేసులూ. కోర్టులూ. గొడవలూ అయినాక తిరిగి వస్తాను. అప్పుడు నీవు మామూలు అమ్మాయిలా మా యింటికి రావచ్చును. నిజంగానే నిన్ను మోసం చేద్దామనే ఉద్దేశం నాకు లేదు. నమ్మ" అన్నాడు. అతనిలో సంకోచం ఏమీ కనపడలేదు.

అనుకోని విధంగా శాస్త్రికి మంచి ఉద్యోగం వచ్చింది. అయిదారు వందల రూపాయల జీతంతో పేపరు మిల్లులో ఉద్యోగం! అతనికి ఏనుగు ఎక్కినంత సంతోషంగా వుంది.

"ప్రియా! ఉద్యోగం మానెయ్యి! నాకు వచ్చిందిగా ఉద్యోగం!" అన్నాడు శాస్త్రి.

"ఎందుకు వూరికే కూర్చోవడం చేస్తానులే ఉద్యోగం" అంది ప్రియ.

"ప్రియా! అతను శిక్ష ముగిసేక ఇక్కడికు వస్తాడంటావా!" అన్నాడు శాస్త్రి ఆలోచనగా.

"ఏమో అతని గొంతులో నిజాయితీ ధ్వనించింది! కాని వృత్తి మంచిది కాదు. ఎలా అతన్ని నమ్మకోవటం!" అంది ప్రియ. "అతని హాబీని వృత్తిగామార్చినది ఈ సంఘపు ఔన్నత్యానికి మూలస్తంభాలయిన పెద్ద మనుష్యలు! అతనికి మరో మంచి వృత్తి దొరకకపోతే నీ పంతులమ్మ ఉద్యోగం నీకుండనే వుంటుంది. ఇంకెందుకు భయం! చెప్పు !"


"నాకు భయం లేదుకాని వదినగారు వచ్చేలోగా నా దారి నేను వెదుక్కోవాలంటున్నావు కదూ!" అంది ప్రియ.

"ఛఛ! అదేంకాదు. అతను ఆఖరున ఆ మాట అనుండకపోతే నాకీ ఆలోచన వచ్చేదే కాదు!"

"పోనీలే ! ఆ మాత్రం అవగాహన వుంటే చాల్ను. లేకపోతే నిజంగా నాకు పెళ్ళి అయిందేమో అనే అనుమానంతో ఆ జెండా కొయ్యతో తోలేస్తే ఏమయి వుండె దాన్ని!"

"అతని పేరు జెండా కొయ్య కాదు. జనార్ధనరావుట!" అన్నాడు శాస్త్రి. "జెండా కొయ్యలా నిలబడేవాడు. అందుకని అన్నాను. మంచి పేరే!" అంది ప్రియ.

"నాకీ ఆలోచన మా స్నేహితుడు చెప్పాడు. అందుకనే పోలీసు వీరాస్వామికి చెప్పివుంచేను. దెబ్బతో ముఠాఅంతా పట్టుబడ్డారు. అతనితో చెప్పివుండకపోతే!...."





# INDIVIDUAL ASSET PLANNING CORP.

PERSONAL FINANCIAL ADVISORS

## Ram Kolluri, CFP, MBA

Registered Investment Advisor

234 Nassau Street
Princeton, NJ 08542

(609) 683-4488
1-800-637-9955
FAX: (609) 683-7960

Estate Planning and investment management on a fee basis

*FREE initial consultation for TFAS members*

## LAKSHMI PALACE
********************************

HOUSE OF QUALITY PRODUCTS
103 ROUTE 46 WEST, FAIRFIELD, NJ 07006
NEAR THE PARKING LOT OF DISCOUNT LIQUOR

- ★ SAREES
- ★ GROCERIES
- ★ COSTUME JEWELREY & SEMI-PRECIOUS STONES
- ★ 110 / 220 VOLTS SMALL APPLIANCES

VIDEO MOVIE RENTAL IN HINDI, TELUGU, TAMIL,MALAYALAM, KANNADA, PUNJABI, GUJRATI & BENGALI

VIDEO RENTAL OF MOVIES BY MAIL

24 kt GOLD BARS, BANGLES, COINS & CHAINS

HOURS: WEEKDAYS 5 - 8 P.M., SAT. 12 - 6 P.M.
SUN. 12 - 5 P.M

(201) 227-3564

## Livingston Pediatrics
(Limited to infants; children & adolescents)

RAMALAKSHMI YERRAMILLI M.D.

******************************************
VISIT OUR NEW OFFICE IN EAST BRUNSWICK, NJ
******************************************

BY APPOINTMENT

345 LIVINGSTON AVE.
NEW BRUNSIWCK
NJ 08901

(201) 246-7171

85 BRUNSWICK WOOD DR.
EAST BRUNSWICK
NJ 08816

(201) 238-6644

WEEKEND AND EVENING HOURS AVAILABLE

YOUR INDIAN LIAISON
ASSIGN US, WE DO IT BETTER

## PACIFIC CONTRACTS, INC

- * Imports/Exports
- * Offshore Manufacturing
- * Offshore Film Production

Parsippany Plaza Offices
239 New Road, Unit C-3
Parsippany, NJ 07054

Tel: (201) 808-3323, Fax: (201) 808-7016
Tlx: 7101104027

**Srinivas Polavarapu**

## KAMALA ENTERPRISES
### INDIAN GROCERY STORE

(ROUTE 27)
251 FRENCH STREET
NEW BRUNSWICK, N.J.
08901

(201) 246-8262
Y.S. MURTHY

*Full line of Indo-Pak & West Indies Grocer
*Jewelry (Semi-Precious Stones, Crystals etc
*Sarees, *Video Movies, Telugu, Tamil, Hindi Malayalam, English - Rent from $1.00 a day
*Fresh Vegetables every week including

$$ CHECK SALE PRICES ON SELECTED ITEMS $$

OPEN SEVEN DAYS A WEEK
RAIN OR SHINE
STORE HOURS:
8:00 A.M. TO 8:30 P.M.

**MATRIMONIALS:**

**M91102402:** Sister invites correspondence for her handsome 28 yr. old brother, Andhra, Engineer, well placed in a corporation and settled in U.S. Please write with biodata and photo, to Vasu Tadikonda, 6 Lynnfield Dr. Morristown, NJ 07960

**F91092903:** Parents invite from Doctors/Ph.D's/Professional for Andhra Brahmin Girl, 26 yrs., 5'4". Reply with Biodata and returnable photo to the address below.

**F9109303:** Parents invite alliance for a Kamma Doctor with recent green card from Professional/Doctor Bridegrooms around 27-31 years for immediate marriage. Please send photo along with telephone number and details to RAO, 5200 Anthony Wayne Drive, Apt #1102, Detroit, MI 48202.

**F9109313:** Vysya parents invite correspondence from South Indian Medical Doctors (25-28 yrs.) for their daughter, Ivy League School educated, MD (graduating in 1992), 24 yrs. 5'4", slim, interested in Indian Culture. Please contact (908) 264-7422.

**F9110322:** Andhra Brahmin parents seek alliance from Brahmin professional boys, 23-27 for their 22 year old US raised Engineer daughter, 5'4". Interests include performing arts and outdoor sports. Pl. reply to the following address.

*******************************

Matrimonial enquiries & Info. TFAS-MS, 1 Woodlake Drive, Piscataway, NJ 08854. When responding to this address, please send us the particulars of the respondent so that we can forward to the advertiser. **Please note that neither TFAS, Telugu Jyothi nor any of its members are responsible for any consequences arising out of this column.**

*******************************

For Members of TFAS of good standing, the matrimonial ad will appear for three consecutive times free of charge. If they would like to continue the ad for three times in a batch (any number of batches allowed) a written request has to be made. This is only to avoid repetition for a longer period of time. For non-members, the ad donation is $5/per insert.

*******************************

**Coding: 1st ltr. M or F. Next two digits: Year, Next two digits: Month in which the ad appeared first. Next two digits: Serial Number, Next digit: No. of times appeared.**


*******************************

## పెద్దల మాటలు???

మన పాపాలను క్షమించడమే
ఆ దేవుని వృత్తి
ఆలోచించడానికి బద్దకం,
ఎప్పుడూ చదువుతూంటే వచ్చునా???

—చలపతి మానికొండ
ఫ్లషింగ్, న్యూయార్క్.




and no investment opportunities such as these, for NRIs.

Bank of Baroda offers you various investment opportunities with HIGH RETURNS and SECURITY.

**FCNR Accounts**

1. Deposit can be kept in currency of your choice i.e. US $, UK £, DM, Jap ¥
2. Deposit will be free from fluctuations in the rate of exchange.

**NRE Accounts**

1. Interest rate up to 13% p.a. for deposits depending upon the period of deposit.
2. Various schemes available to suit individual needs.

• *Loan/Overdraft facility can be availed of • Tax benefits available • No ceiling on investment amount • Deposit/Interest fully repatriable.

Bank of Baroda also offers portfolio management services to enable NRI's to make investments in India.

For further details please contact:

**Bank of Baroda**
(A Government of India Undertaking)
1 Park Avenue, New York, N.Y. 10016 U.S.A. Tel. No. 212-578-4550

# బెజవాడ కథలు

## —లల్లాదేవి



## అగస్త్యుడు

"అవిఘ్నమస్తు ఆర్యదేవా!

అమేయమయిన అంబురాసిని అవలీలగా ఆపోశనం పట్టినవాడవు. వేద విదుడవు. యోగ పురుషుడవు. నీ రాకతో మూడు సముద్ర వసనాలను ధరించిన ఈ దక్షిణాది పునీతమయినదోయ్!" అంటూ మనః పూర్వకంగా స్వాగతం పలికినాడు కుబ్బారకుడు.

కణ్ణబెణ్ణానదీ తీరాన నాగయక్షపుంగకులింద జాతీయులందరూ సమీకృతులయినారు.

అగస్త్య మహర్షి చిరు దరహాసం చిందించినారు.

"ఓయీ! కుబ్బారకా! కుశలమేనా? నీ పాలనలో ఈ ఇంద్రకీలాద్రి ప్రాంతాలలో ఆవాసముంటున్న జన గణాలు సుఖశాంతులతో వర్ధిల్లుతున్నాయి కదా! ఈ దక్షిణాది వసుంధర పవిత్ర! పావని! ఉత్తరాదిన వున్న గంగా తరంగిణికి యీడు వచ్చే గౌతమీ సలిలధారలు ఈ నేలను పవిత్రం చేశాయి. ఈ కణ్ణబెణ్ణా నది జీవజల ధారలు అమృతధారలై మీకు ఆయువునూ, ఆరోగ్యాన్ని, ఐశ్వర్యాన్ని సమకూర్చుతున్నాయి కదా!

సమస్తలోక కల్యాణ కాంక్షతో దేశాటనం చేస్తూ మీ ప్రాంతాలకు వచ్చాను. గుండెపరచి స్వాగతం పలికినావు. ధన్యుడవోయ్!" అంటూ కణ్ణబెణ్ణానది సైకత వేదికల మీద కృష్ణాజినం పరచుకున్నారాయన!

దండకమండలాలను ప్రక్కనే వుంచుకున్నారు.

అది సాయం సంధ్య!! సాంధ్యరాగాలు సలిలధారల మీద ప్రతిఫలిస్తున్నాయి.

రక్త రంజితాలై తరంగాలు తరలిపోతున్నాయి. ఒక వంక ఇంద్రకీల కుల గిరులు! మరో వంక సుదూర తీరాలకు పరుచుకుపోయిన పచ్చిక మైదానాలు!

అన్నింటి మీద రక్తవర్ణం నీడలు పరుచుకున్నాయి.

"మహర్షీ! మా జీవితాలను మేము చెప్పవలసిన దేమి? ఈ ప్రకృతి మా సమస్యలను ప్రతిఫలిస్తున్నది కాదా?" అంటూ వివరించాడు. దక్షిణాది వసుంధరలోని జనగణ మనోనాయకుడయిన రాజుకుబ్బారకుడు.

"అవునయ్యా! విన్నాను. అదృష్టమో, దురదృష్టమో తెలియదుకాని ఈ జాతి జనులకు శాంతిని మించిన సంపదలు లేవు కదా! దానికి ముప్పవాటిల్లినప్పుడు మనం దరిద్రులమవుతున్నాము. ఎందుకిలా జరుగుతోంది?" అని ప్రశ్నించారు మహర్షి!

తనవారివంక చూచినాడు కుబ్బారకుడు. వారు అగస్త్యునిపట్ల ఆరాధనాభావంతో వున్నారు. కాని తమ సమస్యలపట్ల ఆవేశంతో ఊగిపోతున్నారు. ఒక యువకుడు మెరుపులా ముందుకు ఉరికాడు.

"మహర్షీ! ఈ సమస్యలు ఈనాటివి కావు కదా! ఇంద్రకీలాద్రి అగ్నిపర్వతంగా మారిపోతోంది. కణ్ణబెణ్ణా నదిలో ప్రవహించుతున్నది శీతల జలాలు కాదు. లావా ద్రవాలు మండుతున్నాయి.

ఈ కథ ఒక పూటదా? ఒక నాటిదా? ఒక ఏటిదా? రామాయణ కాలం నించి రగులుతున్న అగ్ని! మునిముచ్చులు ముందుగా మా ప్రాంతాలకు రావడం తమ శీల సంపదతో శాంతి జీవనంతో ప్రజలను ఆకర్షించడం అంతవరకూ బాగానే వుంది. ఆ తరువాతనే ప్రారంభమవుతోంది అసలు కథ!" అంటూ ఆవేశంతో ఊగిపోయినాడు యువకుడు.

చెరగని శాంతిముద్రతో అతని మాటల్ని ఆలకించాడు మహర్షి.

} ఆయన కన్నులు అర్ధనిమీలితాలయినాయి.

"అవునయ్యా రుషి రాజా! నాగులూ, రాక్షస గణాలూ, పిశాచ గణాలు ఈ ప్రాంతాలలో జీవిస్తున్నాయి. వారి సంస్కృతి వారికి వుంది. వేదవిహితమయిన జీవితం వొదిలిన వారికి రౌరవాది నరకాలు సంప్రాప్తమవుతాయని ముని జన గణాలు ప్రచారం చేస్తున్నాయి.

ప్రజలను పిరికిపందలుగా మార్చుతున్నాయి. భయభ్రాంతులను చేస్తున్నాయి. అందుకే వారు ప్రతీకారం తీర్చుకుంటున్నారు" అంటూ అభియోగాన్ని వివరించాడు కుబ్బారకుడు.

అతడు యక్షుడే! అయినా పక్షపాతం లేనివాడు. విజ్ఞానపు వెలుగు వాకిళ్ళు, వేద విద్యాసాగరాలు అయిన కన్నులు తెరచినారు మహర్షి!

ముని జనుల వంక చూపులు మరల్చినారు.

"ఆర్యదేవా! ఎక్కడో అరణ్యాలలో తాపస జీవనం సాగిస్తున్నవారము. మౌనులము. క్రతుకార్యాలు వైదిక సంప్రదాయాలు! అవి మా విధి!

యజ్ఞాలు చేయాలని వేదాలు నిర్దేశించినాయి.

యజ్ఞము నుంచి మేఘము, మేఘము నుంచి వర్షము, దానివల్ల పంటలు సంభవిస్తాయని వేద వాక్కు! మా యజ్ఞవాటికలలో వీరు రక్తభాండాలను ప్రబద్దలుకొడుతున్నారు. మునికాంతలను ఎత్తుకుపోతున్నారు. ముని పల్లెలను జనావాసం కాకుండా మలినం చేస్తున్నారు. ఇంక మా కెక్కడ నిలువ నీడ?

ఇంక మాకేది దారి? ఈ పవిత్ర కృష్ణాపగని, ముని ఆవాసయోగ్యమయిన ఇంద్రకీలాద్రిని విడిచిపోవాలని మునులంతా ఆలోచిస్తున్నారు" అంటూ విన్నవించుకున్నారు మునిజనులు!

అగస్త్య మహర్షి పశ్చిమాద్రిన అస్తమిస్తున్న సూర్యుని వంక చూచినాడు. క్షీణమవుతున్న కిరణాలను అపంగాలతో పరామర్శించినారు.

కృష్ణానది ఒడ్డున సముద్రుడే వచ్చి కూర్చున్నంత గంభీరంగా వున్నారాయన!

"సోదరులారా! వేదము సర్వ ప్రమాణమే! వేద విహితమైన వైదిక జీవితం సర్వజనాదర్శమే!

కాని దానిని ఎవరి మీదా బలవంతంగా ప్రయోగించరాదు. అదే వేదానికున్న ఆదర్శము. అందుకే దానికి మృతి లేదు. వారి జీవితం వారిది! వారి సంప్రదాయాలు వారివి! ఒకరు లొంగివుండడం ద్వారా నడిచేది నెయ్యము కాదు. ఒకరు ఆధిపత్యాన్ని చెలాయించడం ద్వారా నిలిచేది స్నేహమూ కాదు.

భిన్నత్వానికి చోటు ఇచ్చేదే సహజీవనం!

అదుగో చూచినారు గదా! రవి అస్తమించినాడు. రజనీకాంతుడు ఆకాశ మార్గాన్ని అధిరోహించాడు. రవిచంద్రుల దివారాత్రాల దోబూచులాటతో మానవ జీవితం, వారి ఆదర్శం అంతా ఒక ఆభాస! నేను శాంతి హోమం ప్రారంభిస్తాను. అది ఆదర్శంగా మీరు శాంతి జీవనం సాగించండి. మీ రెండు సంస్కృతులూ కృష్ణా తీరానికి రెండు తీరాలవంటివి. అద్దరి ఇద్దరి లేనిదే ఆ పగ లేదు కదా!" అన్నారాయన.

అలలన్నీ నిలిచిపోయిన సముద్రంలా వున్న ఆ మహనీయమూర్తి పాదాల ముందు వైదికులు, అవైదికులు సాగిలపడుతున్నారు.

కృష్ణమ్మ జలధారల్లో రక్తారుణిమ అదృశ్యమయింది. ఇంద్రకీలాద్రి మళ్ళీ మునిజన సంకీర్ణమయింది! *

కృష్ణవేణి నదినే పైశాచిక భాషలో కణ్ణబెణ్ణానది అంటారు. ఆ రోజుల్లో ఇరుకైన ఇంద్రకీలాద్రి మధ్య నుంచి ఆ నది ప్రవహించేది. పిశాచి తెగ గణాలు ఆ దారిని వెడల్పు చేసిన చారిత్రక కథ ఇది.

"కణ్ణబెణ్ణా నది కల్లోలిని అయింది.. ఇంద్రకీల పర్వతాల నడుమ అప్పటికున్నది ఇరుకైనదారి! మానవ సంస్కృతి పూర్తి వికాసాన్ని పొందని తొలినాళ్ళు అవి.

నాగరికులుగా మనుష్యగణాలు రూపొందని తొలి ఉషస్సు! భౌగోళికంగా ఇంకా సరిఅయిన రూపురేఖలు అమరలేదు. మనిషి అడవులను, కొండలను నదులను తన ఇష్టానికి అనుకూలంగా మలుచుకోవడం ఆరంభించలేదు.

## కృష్ణవేణి

అప్పటి రోజులలో ప్రకృతికి భయపడి మనవాళ్ళు ఈ నదీ ప్రాంతాలకు దూరంగా నివశిస్తూ వచ్చారు.

కాని, జన సంఖ్య పెరుగుతోంది. వేటకీ, వ్యవసాయానికీ, ఇంకా కొంగ్రొత్త భూములు కావాల్సి వస్తున్నాయి. చాలా సంవత్సరాలుగా ఇంద్రకీల పర్వతాల మధ్య సన్నని దారిలోంచి కణ్ణబెణ్ణానది వెళ్ళలేకపోతోంది. ఎగువకు నీరు తన్నిపట్టి పల్లపు ప్రాంతాలన్నీ మునుగుతున్నాయి. ఇక ఆ నీరు సముద్ర సంగమానికి వెళ్ళా

లంటే ఒక్కొక్కసారి సంవత్సర కాలం పడుతోంది.

వెంట వెంటనే వర్షాలు పడుతున్నప్పుడు ఈ నీరు వెళ్ళిపోయి నేల తడియారడానికి పదేసి సంవత్సరాలు పడుతున్నాయి. ఈ సమస్యకొక పరిష్కారం ఆలోచించాలి. సింధు, గంగ, యమున మహానది వంటివాటిని ఔత్తరాహులు సక్రమ మార్గంలో నడిపి వినియోగించుకుంటున్నారు.

మన దక్షిణా పథంలో గౌతముడు అనే మహర్షి గోదావరిని సప్త గోదావరిగా విభజించి సక్రమ మార్గంలో పెట్టాడు. కాని, మన కణ్ణబెణ్ణానది సమస్య మాత్రం అలాగే మిగిలిపోయింది. దీన్ని మనం వెంటనే పరిష్కరించాలి.

ఈ ప్రాంతాలను పాడి ప్రాంతాలుగా, ఆవాస యోగ్యాలుగా మార్చుకోవాలి. ఇందుకోసం మన సర్వ శక్తులను పణంగా ఒడ్డి పోరాడాలి. అందురూ సంసిద్ధులేనా?'' అని కంఠస్వరాన్ని పెద్దదిగా చేసి అడిగిందామె.

''అవునవును''టూ అందరూ కేకలు పెట్టారు.

''పిశాచగణాలు మహోత్సాహంతో కేరింతలు కొట్టాయి. పిశాచగణ పాలిక అయిన భద్రమాలి ఉద్యమించింది.

రాజులు లేరు, నగరాలు లేవు, స్థిరమయిన ఆవాసాల కోసం పోరాడుతున్నాయి సంచార గణాలు! పైశాచిక గణాలు ఈ విద్యలో మిగిలినవారందరి కన్నా ముందున్నారు. ఇప్పుడు కణ్ణబెణ్ణ దిగువ ప్రాంతంవారికి చాలా గొప్ప సమస్య అయిపోయింది.

శ్రీశైల ప్రాంతాలలో కణ్ణబెణ్ణానదీ తీరాన్ని ఆవాస యోగ్యంగా మార్చడం జరిగిపోయింది. నాగులకు, యక్షులకు, కిరాత జాతులవారికి ఉన్న ప్రతిష్ఠ పిశాచ గణాలవారికి లేదు. అందుకు కారణాలున్నాయి. అయినా వారు శ్రమజీవులు!

పశుపతి ఆశ్రయమివ్వడంతో నాగులు, యక్షులు నాగరికులయినారు. నగరాలను నిర్మించుకుని గర్వంగా తలయెత్తుకుని జీవిస్తున్నారు. పిశాచగణాలు మాత్రం కొండ గుహలలో చెట్టుకొమ్మల మీద కాలం వెళ్ళబుచ్చుతున్నాయి. నగర ప్రవేశానికయినా నోమకోని దుర్భరమయిన స్థితిలో కొట్టుమిట్టాడుతున్నాయి. వారి నాయకురాలయిన భద్రమాలి జాతి జనులందరిని సమీకరించింది. అందరూ ఆమె ఉద్యమానికి చేయూతనిచ్చారు. ఇంద్రకీలాద్రిపైకి చేరిపోయి ప్రయత్నాలను ప్రారంభించారు. వంశవృద్ధి కావాలంటే ఆవాసయోగ్యమయిన మెరక భూమి కావాలి. కొందరు పడవలు నిర్మించి నీటిలో వేట సాగించి ఆహారం తెచ్చి ఇస్తున్నారు. మిగిలినవారు కొండల మధ్య బెజ్జాన్ని పెద్దది చేసే ప్రయత్నాలు మొదలెట్టారు.

భద్రమాలి నిర్ణయించిన విధంగా ఇంద్రకీల పర్వతం నించి నేరుగా దక్షిణానికి త్రవ్వకం పనులు చేస్తున్నారు. శరత్తు, వసంతాలు గడిచాయి. బెజ్జం పెద్దది అవుతోంది. క్రమంగా నీరు సాగర సంగమానికి జారిపోతుంది. గ్రీష్మం వచ్చింది. నీటి ముంపులతో పోరాడుతున్న పిశాచగణాలకు అది అనుకూలమయిన కాలం. ద్విగుణీకృతమయిన ఉత్సాహంతో పనిచేస్తున్నారు వారు. ఈ వార్తలు కణ్ణబెణ్ణా తీరవాసులందరికీ తెలిసాయి!

**''పిశము అనగా మనుష్యమాంసము కదా! పిశ అశనులు అనగా మనుష్య మాంసం ఆహారంగా కలిగినవారు కదా! నరమాంస భక్షకులయిన పిశాచగణాలవారు కణ్ణబెణ్ణా తీరంలో స్థిరనివాసం ఏర్పరుచుకుంటారా?**

పంటలు పండించి, నదీ తీరాన్ని సస్యశ్యామలం చేస్తారా? ఎంతో కాలం ముంపులో వుండిపోయి ఒండ్రు మేటలు పెట్టిన ఆ భూమి మెరక భూమిగా మారిందో!? ఇంక పంటలు అద్భుతంగా పండుతాయి. నదీ తీర నివాసం! పుష్కలమయిన పంటలు! ఇంకేమి కావాలి? ఆ గణాలు వంశవృద్ధి చేసుకుంటాయి. నరమాంసాన్ని ఆహారంగా స్వీకరించే పిశాచగణాలు స్థిర సుఖ ఆవాసంలో వంశవృద్ధి చేసుకుంటే మిగిలిన నాగ, యక్ష, కిరాత గణాలకు ప్రమాదం కదా?'' అని ఆలోచించారు మిగిలిన దక్షిణ ప్రాంత నివాసులు.

చారిత్ర ప్రభాత సంధ్యలో మానవ కథ వికాసం స్వార్థాన్ని నింపుకుని సంకులమైపోయింది. ఇతరులకు అనుకూలంగా గ్రీష్మరుతువు వెళ్ళిపోయింది. వర్ష రుతువు ఆరంభమయింది.

కుంభపోతగా వర్షాలు పడుతున్నాయి. కణ్ణబెణ్ణ కల్లోలిని అయిపోయింది. వరదలు పొంగినాయి.

పిశాచగణాలు మూడు రుతువుల కాలం శ్రమించి సాధించిన పని నిష్ఫలంగా మారిపోయింది.

ఇంద్రకీల పర్వతాలను ముంచెత్తేలా వచ్చాయి వరదలు. అది తట్టుకుని ఆగిపోయిన వరద నీరు వేద్రాది వరకూ అడవులు కొండలు గుట్టలను ముంచివేసింది. ఇంద్రకీల పర్వతం కణ్ణబెణ్ణలో దీవిలా ఒంటరిగా జాలిగా నిలిచిపోయింది. దాని మీది పిశాచగణాలు నిస్సహాయంగా చిక్కిపోయినాయి.

ఆహారం లేక పిశాచగణాలు వికృత నృత్యం మొదలెట్టాయి. భద్రమాలి భూమిలోకి కృంగిపోయింది. పనిని కొనసాగించే దారి లేదు. ఆశలు అడుగంటాయి. బయట పడాలంటే జాతి విచ్ఛిన్నమైపోవాలి. మళ్ళీ పిశాచులు చెట్టుకొక్కరు అయిపోతారు. జాతి చరిత్ర హీనంగా అయిపోయింది. అలాంటి సమయంలో గోదావరిని సప్త గోదావరిగా చీల్చి సముద్రానికి పారించిన గౌతమ మహర్షి ఆమెకు జ్ఞాపకం వచ్చాడు.

''ఉత్తిష్ఠంతు భూత పిశాచాః!
ఏతే భూమి భారకాః!!''

అంజలితో గోదావరి సలిల ధారలు నింపి సాయం సంధ్యా వందనం ప్రారంభించినాడు గౌతమ మహర్షి! ఆయన శరీర కాంతులు సూర్యకాంతితో పోటీపడుతున్నట్లుగా వున్నాయి.

గోదావరి జలాలు వృధా అయిపోవడమేకాక ముంచెత్తి ప్రజలను బాధలు పెడుతున్నాయి. ఆ సమయంలో వాటిని సక్రమంగా సముద్రం వైపు నడిపించాడు.

అంతేకాక గోదావరి జలాలను సప్త గోదావరులుగా పారించి ప్రజలకు పంటలు పండే సౌకర్యం కలిగించాడు.

అంతటి జల సాంకేతిక నిపుణుడు ఆ మహర్షి! ఆయన శరీరకాంతి చూచి విభ్రాంతం అయింది భద్రమతి! ఆ యోగ పురుషుని వంక రెప్పవేయక చూస్తూ వుండిపోయింది. సంధ్యావందనం ముగించి గౌతమి సమీరాలను గుండెల నిండుగా పీల్చి ఒడ్డు చేరినాడు

## గౌతముడు-బెజ్జవాడ

మహర్షి!

''ఆర్యదేవా! రక్ష! రక్ష!!'' అంటూ పాదాలను ఆశ్రయించిందామె.

''పిశాచకుల కాంతా! అభయమిచ్చానే! వచ్చిన ఉపద్రవమేమిటో విన్నవించుకో!'' అంటూ అనుగ్రహించినాడు మహర్షి!

''గౌతమా! పిశాచ జనగణమనః కేదారాలు సంకులితమైనాయి తండ్రీ! మమ్ములను నీవే రక్షించాలి!

''వచ్చిన ఉపద్రవమేమిటే?''

''కణ్ణబెణ్ణా నది ముంచిన వరదల్లో నా ప్రజలు ఇంద్రకీల పర్వతాలమీద ఇరుక్కుపోయారు. నీ వంటి జలసాంకేతిక విద్యాధురంధరుడు దక్షిణాదినే కాదు, యావత్తు జంబూద్వీపంలోనే లేడు కదా. నీవే ఆ జలాలను సింధువులో కలిసేటట్టు చేసి మాకు రక్షణ కల్పించాలయ్యా. కాకున్న మా జాతి నశించిపోగలదు. కాలకేతువు కబళించగలదు. అన్యథా శరణం నాస్తి! నీవే మాకు దిక్కు'' అంటూ మహర్షి పాదాల ముందు మోకరిల్లింది భద్రమాలి!

అప్పటికే అభయ ప్రదానం చేశాడు మహర్షి!

''మీ జాతికి ఇలాంటి ముంపు దాపురించిందా? నిజంగా దయనీయమే అది! అయితే మీరు నరమాంస భక్షకులై మిగిలిన జాతుల నుంచి దూరమయినారు. వారికి మీమీద సోదరభావం లేదు. మీరు శాపగ్రస్తులై వున్నారు కదా! మా రుక్కులలో ఉత్తిష్ఠంతు భూత పిశాచాః అని ప్రారంభిస్తున్నాము కారణం తెలుసా పిశాచ భామినీ?

నరమాంస భక్షకులు భూమి భారకులు అని మా నివాదం! మీరు భూమి భారకులు కాబట్టి ఎక్కడకు వెళ్ళినా ముందు మేము ఈ మంత్రాన్ని పఠిస్తాం.

''భూమికి భారమయిన భూత పిశాచాలు ఇక్కడ నుంచి లేచిపోవుగాక!'' అని ఆ మంత్రానికి అర్థం.

అలాగే నాగులు యక్షులు కిరాతులు వారు రాగానే మిమ్మల్ని మీ ఆవాసాల నుంచి లేపేస్తున్నారు. అదంతా మంచిదే. కాని, ఇలా ఒక జాతి ఒకేసారి మరణించడం చూస్తూ ఊరుకోలేను. అంతేకాదు. ఈ భారతావని వివిధ నీతులతో, మంచిచెడుల మేలుకలయికతో తిల తండుల న్యాయంగా నిండిపోవాలన్నది నేను కొన్ని యుగాలుగా కంటున్న కల. మీరు భూమి భారకులే కాని చనిపోవాలన్నది నా కోరిక కాదు. మారిపోవాలన్నదే నా ఆశయం'' అన్నారు మహర్షి!

''తాతా! మీరు ఆశించిన మార్పు నా ప్రజలలో ఒక శాసనంగా అనుష్ఠించుతారు. అనుగ్రహించండి''.

''మీరు నరమాంస భక్షణం మానివెయ్యాలి. ఎందరు మనుషుల పుర్రెలు మెడలో మాలగా ధరిస్తే అంత గొప్ప అనుకోవడం మానాలి. ఒంటరిగా వృక్ష శాఖలమీద నివసించడం విరమించాలి. మిగిలిన ప్రజలతో కలిసిపోయి సహజీవనం సాగించాలి. నువ్వు ఈ విధులకు ఒడంబడిక అయితే నేను మీకు సాయం చేస్తాను. నువ్వు అడుగుతున్న కోరికలో కేవలం నీ జాతిని రక్షించుకోవాలన్న స్వార్థం ఒక్కటే కాదు. దక్షిణాపథాన్ని సస్యశ్యామలం చెయ్యాలన్న లోకకల్యాణ కారకమయిన మహదాకాంక్ష కూడా ఇమిడి వుంది. అందుకని నిన్ను ప్రశంసిస్తూ నీ కోరికను మన్నిస్తున్నాను'' అన్నారాయన.

భద్రమాలి సంతృప్త అయింది.

''ఆర్య దేవా! నీ మాటలు మాకు శిరోధార్యం. దయచేయండి'' అన్నదామె సంతోషం నిండిన కంఠ స్వరంతో.

ఈ రాత్రికి నా ఆశ్రమంలో ఆతిథ్యం స్వీకరించు! సుప్రభాత చందర వేళ మన ప్రయాణం''.

ఆ రాత్రి విశ్రాంతి తీసుకునేందుకు సప్త గోదావరుల మధ్యలో వున్న గౌతముని ఆశ్రమానికి వెళ్ళింది భద్రమాలి!

ఆ రాత్రి ఆశ్రమంలోని ఆర్యజనులెవ్వరూ నిదురించలేదు. ఒక పిశాచి తమ మధ్య వున్నదన్న భావం వారిని కలవరపరచింది. ఆ రాత్రి ఎవరి కేమి మూడుతుందో అని ప్రాణాలు అరచేత పట్టుకున్నారు. కంద

''పైడితల్లీ! నువ్వెప్పుడూ ఎవరూ లేకుండా చూసి పాలు తీస్తావు. ఆ తీసిన పాలుకూడా ఎవరూలేకుండాచూసి. కొంగు మూతకప్పి పట్టుకెళతావు రహస్యంగా. ఎందుకలా చేస్తావ్ ?" పైడితల్లిని అడిగింది రాధ.

"నరుడి కంటపడితే నల్లరాయి బద్దల వుద్దమ్మాయ్‌గోరూ! మీకు తెల్దుకాని ఒకోసారి కన్నడిందంటే గేదెలు పాలు పరిగా ఇయ్యవమ్మాయ్‌గోరూ! పాలు తగ్గిపోతాయి దిష్టి అమ్మాయ్‌గోరూ! దిష్టి." అంది పైడితల్లి. "ఏం- నరుడి కళ్ళల్లో దైనమైటుందేమిటి? నల్లరాయి బద్దలవటానికి. అదంతా మీ చాదస్తం. మీ మూఢ నమ్మకం కాని" అంది రాధ పైడితల్లిని కొట్టిపారేస్తూ.

"సదువుకున్నోరు. మీకలాంటియ్ అరదంగావు. దిష్టిదోషంవుంటుందమ్మాయ్ గోరూ" అంటూ పైడితల్లి రాధని నవ్వుతూ కొట్టిపారేసింది. పాలు మూత పెట్టి లోపలకు తీసుకుపోయింది. రాధ నవ్వుకుంటూ మనిషి మూర్ఖత్వానికి మరోసారి బాధపడుతూ లోపలకు వెళ్ళిపోయింది.

* * *

ఇంతలోనే విజయ వచ్చింది.

"ఇదేమిటి? ఈ రోజు మరీ ఇంత అందంగా కనిపిస్తున్నావ్! దిష్టి తగిలేటట్లు! ఈ వరంగా ఎవరైనా పెళ్ళికొడుకు వచ్చి నిన్ను చూట్టం జరిగితే. వదిలిపెడతాడన్నది

గాలిలో తేమని భరించలేక కిందకు వచ్చిన రాధ ముసుగుతన్ని పడుకుంది. దీపాలు వెలిగేయి.

"అమ్మాయ్ రాధా! భోజనానికి రా!" అంటూ రాధ తల్లి పిలిచింది.

# తనదాకావస్తే

ఎ.రంగ



ఆ రోజు రాధ ఏదీగాని వేళ తలంటు పోసుకుంది. డాబామీద చల్లనిగాలిలో వాలు కుర్చీలో పడుకుంది. లేత గులాబీ రంగు సిల్కు చీరలో మృదువుగా, అందంగావున్న రాధ నీలాకాశంలో హడావిడిపడుతున్న నల్లని మేఘాలని చూస్తూ. ఆ చల్లని ఆహ్లాద వాతావరణాన్ని అనుభవిస్తోంది. గాలి హుందాగా. చల్లగా శరీరాన్ని తాకుతూ ఏదో తెలియని హాయినిస్తోంది.

అబద్ధం." అప్రస్తుత విషయాలు హడావిడిగా. గబగబా మాట్లాడటం విజయకు అలవాటయిన విషయంగా రాధ బాగా ఎరిగిన కారణంగా. బదులుగా రాధ చిన్నగా నవ్వుతూ "ముందు కూర్చో" అంటూ కుర్చీ చూపించింది విజయకు. కాసేపు అవీ ఇవీ మాట్లాడుకున్నాక రాధ ఇచ్చిన టీ తాగి వెళ్ళిపోయింది విజయ.

"నాకు జ్వరం తగిలిందమ్మా! భోజనం చేయను. మిరియాల పాలు పంపు" అంటూ మళ్ళా ముసుగులో దూరింది రాధ.

"అయ్యో తల్లీ! ఇప్పటివరకూ బాగానే వున్నావు కదటే! ఇంతలో ఏం కొంప మునిగిపోయిందే తల్లీ! బైటకయినా వెళ్ళలేదు దిష్టి తగిలేందుకు. అన్నట్లు ఇందాక విజయ వచ్చినట్లుంది కదూ? దాని కళ్ళు ఎప్పుడూ నీ మీదనే వుంటాయి. నరుడి కంటపడితే నల్లరాయి బద్దలవుతుందంటారు. వుండు. ముందు మిరపకాయలు. ఉప్పు దిగతుడిచి పారేసి. పాలు ఇస్తాను" అంటూ హడావిడిగా. కంగారుగా లోపలకు వెళ్ళింది రాధ తల్లి.

"చాలా రోజులకు ఏదీ కాని వేళ. చాలా సేపు చన్నీళ్ళతో తలంటుపోసుకున్న కారణంగా ఒళ్ళు అలసి. నలవరం వచ్చిందమ్మా! దిష్టికాదు." అని చెప్పటానికి బదులుగా బుద్ధిగా మిరపకాయలు-ఉప్పు దిష్టి తీయించుకుంది రాధ.

"దిష్టి"ని ఒకరి విషయంలో మూఢ నమ్మకంగా కొట్టిపారేయగలిగి. తన దాకా వచ్చే సరికి కొట్టిపారేయలేని బలహీనతతో రాధ-దిష్టి తీయించుకుంటుంటే- పైడితల్లి నవ్వుతోంది అదోలా!

## బెజవాడ కథలు ... ముగింపు

మూలాలు తిని, నిత్యం ధాన్యపు పిండితో తయారు చేసిన కుడుములు ఆరగించి, తేనె త్రాగి నిశ్చింతగా నిద్రించింది భద్రమాలి. తన జాతి జనులు ఉద్ధరించబడతారని ఎన్నో కలలు కంటూ ఆ రాత్రని తెల్లవార్చుకుందామె.

వేగుచుక్క పొడచిన వేళ ప్రయాణం ప్రారంభమయింది. ప్రొద్దు పొడిచే వరకు వారు గౌతమీ తీరాన్ని దాటి వచ్చారు. వారి ప్రస్థానం ఆశలతో అమిత వేగంతో సాగుతోంది.

వజ్రభూమి సరిహద్దుల వరకు వరదలలో మునిగిపోయి వుంది. అక్కడ నుంచి పడవ మీద ప్రయాణం సాగించారు.

ఆ జల ప్రళయాన్ని చూసి గౌతముడు బాధపడినాడు. వజ్రభూమి జనావాస యోగ్యంగా లేదు. ఇదంతా కణ్ణవెణ్ణా నదివల్లనే జరిగింది. ఆ నీటిని సముద్రానికి తరలించగలిగితే నాగ యక్ష కిరాత పిశాచ ప్రజలు సుఖంగా బ్రతుకుతారు.

ఆహారం, నీరు, రక్షణ ప్రధానమయిన అవసరాలు. కాగా, అక్కడ జల ముంపు సమస్యను పరిష్కరించాలని ఆలోచించాడు గౌతముడు.

కృష్ణా తీరానికి పడవలమీద వచ్చారు. ఇంద్రకీలాద్రి కూడా మునిగిపోయేలా వుంది. ఆ జల ప్రళయం చూసి గౌతముడు నిర్ఘాంతపడిపోయాడు. పిశాచ యక్ష నాగ గణాలవారు అతని పాదాలను ఆశ్రయించారు.

ప్రాదేశికత, నీటి వేగము, రాసి అన్నీ గణించాడు. తన జల సాంకేతిక నైపుణ్యంతో లక్ష్యాన్ని నిర్దేశించాడు. పిశాచగణాలతో కొండల మధ్య దారి వెడల్పు చేయించాడు.

''దేవుని పెళ్ళికి అందరూ పెద్దలే! ప్రజా సమస్యల పరిష్కారానికి అందరూ కార్యకర్తలే!'' అంటూ పీచుపల్లి, ఏలేశ్వరం, విజయపురి, శ్రీశైలం, సత్రశాల, వాడపల్లి, మట్టుపల్లి, రామగిరుల నుంచి జనం తండోపతండాలుగా వచ్చి చేరారానాడు. కొండల మధ్య దారి వెడల్పు అయింది. బిరబిరా కృష్ణమ్మ కదలిపోయింది.

''మీరు పిశాచ నామాన్ని వదలివేయండి. నరమాంసం తినకండి. ఇక నుంచి 'పిశాంగ' అనే పేరుతో సమాజంలో కలిసిపొండి.

బెజ్జము కొట్టి కృష్ణమ్మను కదలించడం ద్వారా మీ ఊరికి బెజ్జమువాడ అనే పేరు సార్థకమవుతుంది'' అంటూ బెజవాడకు నామకరణం చేసి గౌతమీ తీరానికి కదలిపోయినారు జలసాంకేతిక విద్యావిశారదుడయిన గౌతమ మహర్షి!

కష్టాలు పడుతున్నావు అంటే ---
నిజంగానే బ్రతికివున్నావు అని
గుర్తింపు.
ఆనందం, బాధల మధ్య విరామం
లాంటిది.
మంచిగా ఆలోచించడం, వెధవగా ప్రవర్తించడం
మానవధర్మం.

—చలపతి మానికొండ
ఫ్లషింగ్, న్యూయార్క్.

# అత్తగారూ ఒకమనసున్న మనిషే

—సుభద్ర నోరి,ఫీజంట్ రన్, న్యూయార్క్

రాత్రంతా ఆలోచనల్తో నిద్దరపట్టని మీనాక్షమ్మకు తనకి తెలియకుండానే ఎప్పుడో కన్నంటుకుంది. పక్షుల కలరవాలు, పాలవాళ్ల కంఠారావాలు ఉండక పోవటం చేత గామోలు తొందరగా మెలుకువ రాలేదు.

వచ్చినా చేసే పనేమంత వుంది కనుక. ఎక్కడి వాళ్ళక్కడ కార్లల్లో ఉద్యోగాలకు వెళ్ళిపోయారు. ఇక ఈ ఊళ్ళల్లో యిరుగు పొరుగూ అనేది ఎవరూ లేకపోవడం చేత మీనాక్షమ్మకు కాలక్షేపం కష్టంగానే ఉంది. గది కిటికీ దగ్గరకొచ్చి కూర్చుంది, బయటకు చూస్తూ, వచ్చేపోయే కార్లు, ట్రాఫిక్ లైట్స్, వాక్—నో వాక్ అనే సిగ్నల్సును బట్టి మనుష్యులు నడవడం, కొంతసేపే ఆనందాన్ని, ఆశ్చర్యాన్ని కలిగించాయి.

తాను తనవారిని చూడటానికి ఈ దేశానికి వచ్చి నెలయింది. మనుమలు మాట్లాడే మాటలు మొదట్లో అర్థం కాకపోయినా రానురాను అర్థంచేసుకుందికి అట్టే టైం పట్టలేదామెకు.

మీనాక్షమ్మ స్థితిమంతురాలు కాకపోయినా—ఉన్నదాంట్లో ఉన్నంతకి లోటు లేదు. పిల్లల చదువు సంధ్యలు చెప్పించడంలో—పెళ్లిపేరంటాలు చెయ్యడంలో ఒక పద్ధతి ప్రకారం — ఒక ప్లాన్ తో నిర్వహించిందంటే అతిశయోక్తి కాదు. చక్కగా సాఫీగా నడుస్తున్న మీనాక్షమ్మ జీవితంతో విధి ఆడుకుంది. భర్త ఆకస్మిక మరణం ఆమె దృక్పథంలో కొంత మార్పుని తెచ్చింది.

ఎవరి మీద చూపలేని ఆ మార్పు—దాని పరిణామం కోడలి మీదకు మళ్ళింది. కోడలు తన కళ్ళకు ఇదివరకులా ఆనటం లేదు. కోడలు బంగారాలు భాగ్యాలు తేకపోవడం అనే పాతకథ ఇప్పుడు తన మనస్సును తట్టి తట్టి లేపుతోంది.కోడలి ప్రతి నడవడిక తనకు ఎబ్బెట్టుగా కనపడటం మొదలెట్టింది.

మీనాక్షమ్మ తన తరానికీ—కోడలి తరానికీ మధ్య గల తరాల అంతరాన్ని మట్టుక్కి అర్థం చేసుకోలేదనే చెప్పొచ్చు. సరళ గుణవంతురాలు. చదువుకున్న నేటి తరం పిల్ల. సంగీతంలో ప్రవేశం లేకున్నా, లోపలి గుణగుణాలు బయటకు నాడు కనపడకపోయినా—కేవలం రూపురేఖలను బట్టి మీనాక్షమ్మ సరళను తన కోడలుగా అంగీకరించింది. కాలగమనంలో సరళకి ఇద్దరు పిల్లలు పుట్టేరు. పబ్లిక్‌స్కూలు స్టూడెంట్స్, మీనాక్షమ్మ కొడుకు, ఉద్యోగం, జీవితగమనం అన్ని విధాలా బాగున్న రోజుల్లో మీనాక్షమ్మ విధి వక్రించింది. బహుశా ఇదే మీనాక్షమ్మలో వచ్చిన మార్పుకు కారణం కావచ్చు.

తనకి తగిన స్థానం ఇవ్వటం లేదనో—తనను గౌరవించటం లేదనో—తనకి పెద్దరికం ఇవ్వటంలేదనో తలుస్తూ బాధపడుతున్న మీనాక్షమ్మకు—కొడుకు కాపురంలో తను జోక్యం చేసుకోకూడదని—వారి ఆనందాలకు తను అడ్డు రాకూడదని—వారి ఆంతరంగిక విషయాల్లో తన జోక్యం పనికిరాదన్న భావన మీనాక్షమ్మకి తట్టలేదు. అంత ఆలోచించడానికి ఆమె ప్రయత్నించలేదు కూడా.

సరళ ఉద్యోగ బాధ్యతలతో ఎప్పుడైనా ఇంటికి ఆలస్యంగా వస్తే ఓర్చలేకపోయేది. టైం అయిపోయి వెళ్లేటప్పుడు వెడుతున్నానత్తయ్యా అని చెప్పలేకపోతే—దాన్ని ఒక గర్విష్టి లక్షణంగా భూతద్దంలో చూసేది. అత్తగార్ని వదలి వెళ్ళాలంటే ఇంచుమించు సరళ సందేహించేది. ఇలా చాలా చిన్న చిన్న విషయాల్లో కూడా భేధాభిప్రాయాలు వచ్చేవి.

కొంతకాలం తరువాత మీనాక్షమ్మ వేరే వూర్లో వున్న తన కూతురు దగ్గర వుందామనివచ్చింది. అందంగా ఉన్న లాన్ లో నడుస్తున్న మీనాక్షమ్మ కళ్ల పక్కింట కామాక్షమ్మని పరీక్షగా గమనించడం మొదలెట్టింది. రెండేళ్ళ మనుమడితో పరుగెట్టలేక, వాడిని పట్టుకోలేక ఆవిడ పడుతున్న అలసటను అయ్యో పాపం అని అనకుండా ఉండలేకపోయింది. కామాక్షమ్మ గారికి అసలు ఇంగ్లీషు రాదు. అమ్మమ్మనో — అమ్మమ్మ కం అంటూ ఏదో అవస్థగా తనభావాన్ని మనుమడితో చెప ప్రయత్నిస్తోంది. ఆవిడ పడుతున్న అవస్థకి చాలా బాధపడింది మీనాక్షమ్మ.

పక్కింటి విషయాలు గమనించడంలో తనకి అంత ఆసక్తి ఎందుకూ? యువతరం నడవడికలను అక్కడి వివయాలతో పోల్చుకుంటోందా? ఈలోగా తన కూతురుకి ఆఫీసుకు వెళ్ళవలసిన టైం అయిపోయి చెప్పకుండానే వెళ్ళిపోయింది. సాయంత్రం వచ్చింది తన కూతురు. ఏదో ఆదుర్దాగా చెప్పబోయింది.— తినేది ఒక్క భోజనమే మేము. తినేసియ్యమ్మా—అంది కూతురు. మీనాక్షమ్మ నోటికి టక్ మని తాళం పడింది. భోజనం అవగానే తన కూతురుని సంగీతం క్లాసులో దించడానికి వెళ్ళింది పిల్లల స్పెషల్ క్లాసుకనో, సంగీతం అనో, డాన్సు అనో ప్రతి రోజు తీసుకువెళ్ళవలసివచ్చేది. కొత్తల్లో అయ్యో పాపం—బిడ్డ ఎంత కష్టపడుతుంటోందో అని అనిపించినా—ప్రతి తల్లీ తన పిల్లల కోసం పడకతప్పదు—అని అప్పుడుగానీ మీనాక్షమ్మకు అవగాహన కాలేదు. తనకేమీ మాట్లాడడానికి సమయం యివ్వలేకపోతోంది తన కూతుర అని బాధపడడం మానేసింది. నదీ ప్రవాహం ముందుకే సాగాలిగానీ వెనుకకు ప్రవహించదుకదా అనుకుంది. రాలిపోయేతరం రానున్న తరాన్ని కాపాడకపోతే సృష్టి ధర్మం నిలిచేనా! అని ఒక కథకుడు రాసినది పదేపదే జ్ఞప్తి చేసుకుంది.

ఇక్కడ గమనించిన విషయాలూ—ఊపిరి పీల్చుకునేందుకైనా తీరికలేని ప్రజల యాంత్రిక జీవనవిధానం—మీనాక్షమ్మ హృదయకవాటాలను తెరిచింది. మామ్మా కథ చెప్పరా అంటూ తన కొంగు పట్టుకొని తిరిగే కొడుకు పిల్లలు గుర్తుకు రావడం మొదలెట్టేరు. కన్నపండూ—చిన్న తండ్రీ అంటూ పిలుస్తే ఏంటి మామ్మా అని మెడచుట్టూ చేతులు మెలేసి కౌగలించుకునే మనుమడు కళ్ళ యెదుట నిలబడినట్లయింది.

తన కూతుర్ని చూసిన దృక్పథంతో కోడలిని ఎందుకు చూడలేకపోయానని తనని తాను విమర్శించుకుంది. ఈ మార్పు తనలో కలగడానికి సప్తసముద్రాలు దాట ఖండాంతరాలు రావలసివచ్చిందా అని తలచుకొని కొంత సిగ్గుపడింది మీనాక్షమ్మ.

రాత్రి నిద్రపోయేసరికి కొంచెం ఆలస్యమైనా ఎందుకో నిద్రపట్టలేదు. రాత్రి ఆ మగతనిద్రలోనే అనుకుంది తన కోడలి పేర ఆత్మీయతతో ఒక ఉత్తరం రాద్దామని కాగితం, కలం కోసం వెతికింది. రాసింది. అమ్మా ఇంకాలేవలేదేమిటి—లాన్ మూవ్ వాడొస్తాడు. ఈ చెక్కు యియ్యి. ఈ లెటర్స్ మైల్ బాక్స్‌లో పెట్టు—వార్డ్‌రోబ్ కాబినెట్ పెట్టడానికి ఒకడు ఫోన్ చేస్తాడు. వీకెండ్ కు రమ్మను— ఇలా వరుసగా కూతురు చెప్తున్న మాటలకు నిద్ర మత్తు వదిలి కళ్ళు విప్పిచూసింది మీనాక్షమ్మ. పక్క టేబుల్ మీద లెటరు ఏమీ లేదు—కానీ అత్తగారూ ఒక మనసున్న మనిషేనమ్మా, సరళా — అన్న వాక్యం ఉంది. అదే లైను కవరులో పెట్టి సరళకు పోస్టు చేసి తేలికపడింది మీనాక్షమ్మ.

## అమెరికా — అప్పుల అప్పారావులు

అప్పుచేసి పప్పుకూడు తినరా!
అప్పయినా సప్పయినా నిప్పంటి సారా తాగరా!
అప్పయినా రోజువారీ రిలీజు సినిమా చూడరా!
అంటున్న త్రిలింగదేశం నుంచి ముప్పతిప్పలు పడి
తప్పించుకొని యిక్కడకు వచ్చిన నాకు అనిపిస్తుంది—
అమెరికా అంతా అప్పుల అప్పారావులమయం అని!

అమెరికన్ ఎక్స్‌ప్రెస్ మాష్టర్ కార్డ్ వీసాలు
అప్పులు చెయ్యమని అడక్కుండానే వీసా లిస్తుంటే—
మంచి క్రెడిట్ హిస్టరీ పెంచుకోవాలంటే
అప్పులు తప్పక చెయ్యి అని చెప్పే టీవీలు
అప్పులు చేసి గొప్పలు చెప్పుకోకపోతే
ముందు నీకు తిప్పలు తప్పవు సుమ్మీ
అని నమ్మించే పత్రికలు!

అప్పు కావాలా? తప్పక ఫోన్ చెయ్యి
అని ఆహ్వానించి హామీలిచ్చే ప్రకటనలు
చూస్తుంటే—
అమెరికా అంతా ముళ్ళపూడి వారి
అప్పుల అప్పారావుల మయం అని
భయం భయంగా వుంది నాకు!

—పిప్పళ్ల సూర్యప్రకాశరావు
మోర్గన్‌టౌన్, వెస్ట్‌వర్జీనియా

మీ యింట తెలుగు జ్యోతి ని
వెలిగించండి.

# మోజు

—విశ్వనాథ పావనిశాస్త్రి

**ఎంకి మహా పెంకి. నెమలి కంఠం నీలిరంగు జరీబుటా బెనారస్ పట్టుచీర కొనాలని క్రితం సంక్రాంతి రోజుల్లో అనుకుంది. మళ్ళీ సంక్రాంతి వచ్చేసింది. చీర యింటికి వచ్చేసింది.**

మడత కూడా సరిగ్గా ఊడదీయకుండానే ఆనందంతో మీద కప్పేసుకుని మంచంమీద అలానే పడుకుంది ఎంకి. అంచు అంతా జరీనగిషీ పని పైట అంతా ఉదయ సూర్యుని కిరణాలల్లే రంగు రంగుల "డిజైను." చీర అంతా జరీ బుటా.బుటా బుటాకి మధ్యలో నుంచి. బుటాకి తాకకుండా త్రాచుపాము మెలికలల్లే జరీపోగులు. ఓహ్.......

ఆ రోజు ఎప్పటిలాగానే పొలం మీద వున్న నాయుడికి భోజనం తీసుకెళ్దామని గుమ్మంలోకి వచ్చింది ఎంకి. మోకాళ్ళ దాకా కాసె బిగించి కట్టిన మడత నలగని చేనేత గళ్ళకోక; చింత పూల రైక: జడ చుట్ట చుట్టి కనకాంబరాలు. జాజులు తురిమిన కొప్పు; చెవులకు రాళ్ళ దుద్దులు; పుష్యరాగపు ముక్కుపుడక; పావలా బిళ్ళంత బొట్టు; కంటినిండా కాటుక; మెడలో నాల్గు పేటల నల్లపూసలు—ఎంకి అందమే అందం.అలా గుమ్మంలోకి వచ్చిందో. లేదో పక్కింటి పెద్దయ్యగారి మేడ ముందు చిన్నకారాగింది. పెద్దయ్యగారి కోడలు కిన్నెర కొత్తగా కాపురానికి వస్తోంది! నెమలికంఠం నీలిరంగు జరీబుటా బెనారస్ పట్టుచీర కట్టి. వాలుజడలో మల్లెపూలు పెటి. జారిపోతున్న పైటను— పొంగిపొరలుతున్న వాగు. విడిపోతున్న మంచుతెరను. తన కెరటాల హస్తాలతో తిరిగి ఎదమీదికి లాక్కుంటోందా అన్నట్లుగా—సర్దుకుని కారు దిగింది.

కిన్నెర బాగా కలిగిన వాళ్ళ యింటి పిల్ల. పెద్ద చదువులు చదివింది. ఊరికి కొత్త కోడలు. పైగా పల్లెటూరులోనే కాపురం ఉంటానని వస్తోంది. దరిమిలా ఊళ్ళోని ఆడవాళ్ళంతా అక్కడే చేరారు. అంతమందిలో ఎంకినే చూస్తూ వెలిగిపోతున్న కళ్ళతో అలాగే నిలబడి పోయింది కిన్నెర. గుడ్లప్పగించి కిన్నెరనే చూస్తూ తనని తాను మరచిపోయింది ఎంకి. ఆ క్షణం నుంచీ ఆచీరమీదే మనసు పోయింది ఎంకికి....

మంచం మీది నుంచి లేచింది ఎంకి. కొప్పు తీసి వాలుజడ వేసింది. మల్లె పూలు తురిమింది. దుద్దులు తీసి కిన్నెరల్లే జూకాలు పెట్టుకుంది. నుదుటిన దోసగింజల్లే తిలకం దిద్దింది. రెండు చేతులకి రెండు జతల గాజులే ఉంచింది. లోపల పావడా తొడిగి. నెమలి కంఠం చీర కట్టింది. "మ్యాచింగ్" జాకెట్టు వేసుకుంది.

తలొంచుకుని ఒక్కసారి తనను తాను చూసుకుంది. అద్దాల గదిలో వెయ్యి దీపాలు వెలిగించినట్టు. వెయ్యి స్తంభాల మంటపంలో లక్ష గంటలు మోగించినట్టు అయింది ఎంకి మనసు. అబ్బ! ఇలా కాదు. నిలువెల్లా నిలువుటద్దంలో చూసుకోవాలి. తనింట్లో నిలువుటద్దం లేదు. ఏమైనా సరే! ఈసారి నాయుడి చేత అది కూడా కొనిపించాలి. ఈసారికి కిన్నెర వాళ్ళ యింట్లో వుంది కదా! నాయుడు వచ్చేలోగా తనివి తీరా ఈ చీరలో చూసుకోవాలి. కిన్నెర పెనిమిటి గిరి కూడా సాయంత్రానికిగాని పట్నం నుంచి రాడు.

వాకిట్లోకి చూసింది ఎంకి. వీథిలో ఎవరూ లేరు. పొంగిన వాగల్లే ఛెంగున ఈ గుమ్మంలోంచి ఆ గుమ్మంలోకి పరిగెత్తింది. బయటి గదిలో ఎవరూ లేరు. కాసేపు తటపటాయించింది. తనేమో నల్లనిది. పొలం పనులతో మోటుతేలిన మనిషి. తననీ. ఈ సుకుమారమైన చీరనీ చూసి కిన్నెర నవ్వుతుందేమో? తనెప్పుడూ యిలాంటి చీరలు కట్టలేదు. అందులోనూ యిలా కట్టలేదు. ఎట్లాట్టుగా వుందేమో? ఎవరైనా చూస్తే నవ్వుతారుకూడా! తిరిగి వెళ్ళిపోదామా అనుకుంది. ఊహుఁ! పొంగిన వాగు ఆగుతుందా? కిన్నెరవాళ్ళ గదితలుపు దగ్గిరగా వేసివుంటే తోసి లోపలికి తొంగి చూసింది.

ఆరె! ఆశ్చర్యం! ఎదురుగా నిలువుటద్దంలో ఎంకి! మోకాళ్ళ దాకా కాసెబిగించి కట్టిన మడత నలగని చేనేత గళ్ళకోక! చింత పూల రైక! జడ చుట్టచుట్టి కనకాంబరాలు. జాజులు తురిమిన కొప్పు! చెవులకు రాళ్ళ దుద్దులు! పుష్యరాగపు ముక్కుపుడక: పావలా బిళ్ళంత బొట్టు! కంటినిండా కాటుక! మెడలో నాల్గుపేటల నల్లపూసలు!

మతిపోయింది ఎంకికి. తనసలు నెమలికంఠం చీర కట్టుకోనే లేదా? కట్టుకున్నాననే భ్రాంతిలో అలానే వచ్చేసిందా? తలొంచుకుని తనని తాను మళ్ళీ చూసుకుంది. నెమలికంఠం చీర తన ఒంటినే వుంది. అర్థంకాలేదు ఎంకికి. మరదేమిటి? అద్దంలో తన గళ్ళచీర!

ఇంతలో ఎంకి మెదడులో ఏదో మెదిలింది. తను అద్దంలో చూసింది తన ముఖం కాదే! కిన్నెర ముఖం. ఔను! సందేహంగా తలెత్తి చూసింది ఎంకి. ఓరగా వున్న తలుపవతల నుంచి నవ్వుతూ యివతలకి వచ్చింది కిన్నెర.

గుడ్లప్పగించి అలానే కిన్నెరని చూస్తూ నిలబడిపోయింది ఎంకి. వెలిగిపోతున్న కళ్ళతో ఎంకిని చూస్తూ తనని తాను మరిచిపోయింది కిన్నెర.

ఎంకి నవ్వింది. కిన్నెర సిగ్గుపడిపోయింది.

కిన్నెర నవ్వింది. ఎంకి సిగ్గుపడిపోయింది.

ఇద్దరూ నవ్వితే నిలువుటద్దం సిగ్గుపడిపోయింది.

ఆ రాత్రి నాయుడూ. గిరీ నవ్విన నవ్వుకి పున్నమ చంద్రుడు తెల్లారేదాకా సిగ్గుపడిపోతూనే వున్నాడు.

---

—నందిని సిధారెడ్డి

ఆ సందులోకి అడుగు పెడుతుంటే
సవరించుకుంటున్న కళ్ళద్దాల మీదికి
జీవితం ఉదుటై దూకుతుంది
సందులోంచి నడుస్తుంటే నా కెప్పుడూ
బాల్యం భుజమ్మీద చెయివేసి
మా వూళ్ళో నడుస్తున్నట్టే ఉంటుంది
చెప్పొద్దూ, ఆ సందు బస్తీ వస్త్రానికి కుట్టిన మాసికలా ఉంటుంది
ఆ సందు పట్టణానికి సన్నటి చిటికెన వేలులా ఉంటుంది
ఆ సందు మొజాయిక్ ఫ్లోర్ మీద కిళ్ళీ మరకలా ఉంటుంది
సందులోకి చేతులూపుకుంటూ గబగబా నడుస్తుంటే
చీమిడి చెంపల మీదికి తుడుచుకుంటూ
చిట్టిపాపడు అడ్డం పడతాడు
సందులో పాదం పడగానే
ఆరబెట్టిన మట్టి కుండలు ఎంతాప్యాయంగా ఆదరిస్తాయని!
క్రర పలకల్తో
పెళ్ళలు పగలగొట్టి మట్టి చేయటంలోనే
ముసలమ్మ పండిపోతుంది
క్షణమాగుతావో లేదో
గిరగిరా తిరిగే కుమ్మరి సారె మీద
మట్టిముద్దను ఆ చేతులెంత జాగ్రత్తగా మలుస్తాయో
ఆ మోటు వేళ్ళు ఎంత నాజూగ్గా కదులుతాయో
అందమైన పాత్రలు అలా తీసి ఆరబెడతాయి
అడుగు వేస్తావో లేదో
బియ్యమేరుతూ ఆవిడ
కుండలు మన్నుగా చరుస్తూ అతనూ
తిట్ల దరువులు వేస్తూనే ఉంటారు
అర్రలోంచి గొంగళ్ళు తెచ్చి
వాకిట్లో లెక్క పెడుతూ చీకాకు పడుతుంటాడొకాయన
సందులో మూల మలుగుతుంటే
అబ్బ! ఎండు చేపల వాసన ఎంత కమ్మగా సోకుతుందనీ...!
తళతళా మెరిసే సందమామల్ని
వాకిల్నిండా ఆరబోసి ఒకామె నేరుపుతూ ఉంటుంది
వలలు సిద్ధం చేస్తూ
మళ్ళా సమరానికి తయారు వాళ్ళు!
సందులోంచి నడుస్తున్నంతసేపూ
చిన్న పిల్లాడినై పోవాలని పరదా పడుతూవుంటా
సందు దాటి రోడ్డు మీద పడతావో లేదో
మళ్ళా నా నాగరక ముఖంతో...
నా వృత్తి దాంబికంతో...
నేను నేనే!
ఎప్పట్లా నేను పాత నేనే!

# మానర్స్

"ఇదిగో! మీ ముద్దులకూతురు సంగతి మీరే చూసుకోండి! ఏనాడన్నా తండ్రీ. కూతురు నన్ను ఖాతరు చేశారు గనకనా?" చిరాకూ, నిష్ఠూరమూ కలబోసిన స్వరం, వంటింట్లోంచి.

"ఏమైందే ఇప్పుడు?" షర్టు వేసుకుని తీరిగ్గా గుండీలు పెట్టుకుంటూ వంటింటి గుమ్మందాకా వచ్చారు వెంట్రావు. "అదిగో! ముంగిలా మాట్లాడుతుందేమో చూడండి! నామీదకైతే గయ్యిన లేస్తుంది. మరి?" ఆవిడ మాటలకు మధ్యలోనే అడ్డొస్తూ—

"అమ్మడూ! నా కళ్ళద్దాలు కనిపించ లేదు కాస్త చూసి పెట్టు తల్లీ"— అన్న తండ్రి మాటలకి సమాధానంగా, ఒలుస్తున్న ఆలుగడ్డ అక్కడపెట్టి, చేతులు కడుక్కుని, కొంగుకి తుడుచుకుంటూ వంటింట్లోంచి యివతలికొచ్చిందికూతురు.

అమ్మాయి ముందుగదిలో కెళ్ళిందాకా ఆగి. "ఎన్నిసార్లు చెప్పానే! నీకు? పిల్లల ముందు దురుసుగా, నిష్ఠూరంగా మాట్లొద్దని. సర్లే! ఇంతకీ సంగతేమిటి?" అన్నారు,

"ఆ! ఏముంది? దాని మనసులోని మాట చెప్పమంటే చెప్పదు. పోనీ పెద్దోడితోనైనా చెప్పొచ్చుగా! వాడెంత బుజ్జగించినా—ససేమిరా అంటుంది. అసలా కుర్రాడికేం వంక చెప్పండి? కోరికోరివచ్చిన సంబంధం. కానీ కట్నం లేకుండా చేసుకుంటామన్నారు. అసలు మీరే దానికి అలుసిచ్చి నెత్తికెక్కించుకున్నారు అయినా—"

"అబ్బబ్బ!! నీ ధోరణి కాస్త ఆపు. ఏ కారణం లేకుండా అమ్మాయి మాత్రం ఎందుకిష్టం లేదంటుంది. నువ్వు దానితో ఇక ఆ విషయం ఏం మాట్లాడక— నేను కనుక్కుంటాగానీ!"

"ఇదిగో నాన్నా: బయట అరుగుమీద మర్చిపోయావ్!"అంటూ కూతురు అందించిన కళ్ళజోడుతీసుకుని బయటికెళ్ళిపోయారాయన.

సాయంత్రం ఆరు గంటలప్పుడు "అమ్మడూ అలా గుడిదాకా వెళ్ళొద్దాం రారా!" అన్న తండ్రిమాటల్లో అంతరార్థం వూహిస్తూ, చెప్పులేసుకుని తండ్రితోబాటు బయలుదేరింది.

"చూడు తల్లీ! ఏ విషయమైనా సంకోచ పడకుండా మనసువిప్పి నాతో చెప్పే చనువు నా దగ్గర నీకుందనే నా నమ్మకం. అందుకే ఉపోద్ఘాతాలు లేకుండా సూటిగా అడుగుతున్నాను. చెప్పుతల్లీ! ఆసంబంధం నువ్వెందుకు కాదంటున్నావు?"

"అబ్బాయి అందంగా లేడా?"

"అతనికేం? అందగాడే"

"ఉద్యోగం నచ్చలేదా?"

"బ్యాంక్‌లో ఆఫీసర్ కదా!"

"ఇంకా ఇద్దరు చెల్లెళ్ళ బాధ్యత ఉందనా"

"నాదీ! అంకెల జీతమేకాబట్టి అది భారం కాదనుకో!"

"మరి: కాబోయే అత్తగారు నిన్ను ప్రశ్నలడిగిన తీరుకి ఆవిడంటే భయపడి వొద్దంటున్నావా?"

"ఉహూ—పెద్దవాళ్ళకి, పైగా అత్తగారికి ఆమాత్రం చాదస్తం సహజమే!"

"లేకపోతే—అతను నీతో మాట్లాడాలంటే మేమంతాబయటిగదిలోకెళ్ళినప్పుడు అతనేమైనా చనువుగా ప్రవర్తించాడా?"

"ఛఛ! అదేంలేదు:"

"మరేమిటి తల్లీ! నీ అభ్యంతరం! రేపు ఉదయానికి వాళ్ళకే సంగతీ చెప్పాలి కదా! కాదన్నందుకు సమర్థించుకోడానికి కారణం మనకైనా స్పష్టంగా తెలియాలికదా:"

"ఎలా చెప్పాలో తెలియడంలేదు నాన్నా! తీరా చెప్పాక— మీరంతా వెక్కిరించి తేలిగ్గా కొట్టేస్తారేమోనని భయం!"

"లేదమ్మా: నీ అభిప్రాయానికి నేనెప్పుడూ విలువిస్తానని నీకు తెలుసుగా! చెప్పు తల్లీ! అది ఎలాంటి కారణం అయినా సరే!"

"మరే, అతను మనింటికొచ్చినప్పుడు"

"ఆ(.... వచ్చినప్పుడు ?"

"స్వీటు, హాటు పెట్టాం కదా! కాఫీ యిచ్చాం కదా:"

"అవునూ! అయితే?"-

"అబ్బ! ఎంత అసహ్యంగా - పెద్ద చప్పుడు చేసుకుంటూ తిన్నాడో! నోరంతా పెద్దగా తెరిచి, అలా కసా, పిసా నములూంటే...నాకెంత కంపరమేసిందో? నీకు తెల్సుగా నాన్నా! అలా తినడం నాకెంత అసహ్యమో? ఆఖరికి కాఫీ కూడా- జుర్ జర్ మంటూ- ఛీ! అతనెంత అందంగా వున్నా ఆ శబ్దాలు నాకిప్పటికీ వినిపిస్తున్నట్లే. చీదరగా వుంది! మీ అందరికీ యిష్టమైన సంబంధమే. ఏ విషయంలోనూ ఏవంకా పెట్టలేవి సంబంధమే! కానీ....!"

"ఆ(....ఆ(....అవుననుకో : కానీ.... ఇంత చిన్న...." యింట్లో తరచూ ఈ విషయంలో అమ్మాయికీ, తమ్ముళ్ళకీ అయ్యే గొడవలూ అప్పుడప్పుడూ పెద్దాడుకూడా, తమ్ముళ్ళతోపాటు అమ్మాయిని వుడికించడానికి ఇదే ఆయుధంగా వుపయోగించడమూ తను చూసీ చూడనట్లు ప్రవర్తించడం గుర్తొచ్చి, ఏం మాట్లాడాలో....ఎలా సర్ది చెప్పాలో అర్థం కాక ఆలోచనల్లో పడ్డారాయన.

—ఎం. కమల

# పురుగు

పురుగు చాలా పురాతనమైందంటే
మన మన్మథరావు నమ్మడు, అంతే
ఎవడి బతుకు వాడికి కొత్త
ఎవడి పురుగు వాడికి ప్రశ్న, నిజానికి
మనం పెద్దమనిషి తరహాగా బజార్లోనికి వెళ్ళినప్పుడు
అంతా సజావుగానే ఉంటుంది
చెయ్యి నమస్కారం పెడుతుంది
నోరు అమ్మా, చెల్లీ అంటుంది
మనసు వంటి పతివ్రత మరి వొకర్త లేదుగాని
చూపే మాకావిది జాకెట్లను చీలుస్తుంది
పురుగు ఉండి ఉండి ఆవులించి ఒళ్ళు విరుచుకుంటుంది
అప్పుడు
జేబుల్లోని దువ్వెనలు చేతుల్లోకి వస్తాయి
చీరలు విస్కారణంగా సిగ్గు పడతాయి
కళ్ళూ మనసులు కలిసేయని కవి
విన్నా నమ్మా వంచిస్తాడు గాని
అసలు పురుగూ పురుగూ కలిపి
మనం నోళ్ళిప్పకుండానే ఒక తియ్యని విషాన్ని తాగిస్తాయి
యథార్థం చెపుతున్నాను
హాలీవుడ్ మార్లిన్ కంటే అల్లిపురం మాలతి కంటే
సెంటూ లిప్‌స్టిక్ కంటే సెక్సావతి నవలల కంటే
పురుగు చాలా పురాతనమైంది
నువ్వే చెప్పు
పురుగే కదా మనల్ని మనకిచ్చింది
మనకి వేమన నిచ్చింది చౌడప్పనిచ్చింది
మన మన భార్యలకు మనని హీరోల్ని చేసింది
మన మన భర్తలను మనకి బంటుల్ని చేసింది
తరతరాల్నుండీ మనను శాసిస్తూ వచ్చింది.
పురుగు మనకు మనకంటే బలమైన శత్రువు
పురుగు మనకు మనకంటే మెరుగైన మిత్రుడు

—కనకప్రసాద్

## గళ్ళనుడికట్టు – 30 (జవాబులు)

| | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|
| 1వి | 2త | 3ర | 4ణ | 5గు | ణ | 6శీ | ల | 7దు |
| 8న | ర | వ | రు | డు | ■ | ర్ష | ■ | వా |
| 9యు | గ | ■ | 10క | బ | ళ | ము | ■ | ని |
| 11ము | ఖు | క | ■ | డు | ■ | ■ | ■ | లే |
| ■ | 12ల | వ | ల | ప | 13చి | 14ట | 15వే | ల |
| 16అ | ■ | ల | ■ | 17బా | వి | గి | ల | క |
| 18జ | నం | ■ | 19ద్వి | ■ | 20సౌ | భా | వ | 8 |
| గ | ■ | 21వి | శ్వా | మి | త్ర | ■ | ల | 22క్లో |
| 23రం | కె | ■ | సం | ■ | శ్వ | ■ | ■ | ■ |

 K.V.Rao

## ANSWERS TO THIS MONTH'S 20 QUESTIONS

1. Although fossils indicate dogs as hunters 20,000 years ago, and paintings in Egypt indicated their usage as hunters some 8000 years ago, the 3000 year old wall carvings at Balkh, Afghanistan is definitely a proof that our ancients have definitely domesticated and used the dogs 3000 years ago.
2. The American Kennel Club recognizes 122 pure breeds of dogs, divided into 6 groups : Sporting dogs (sniff the air), Hounds (sniff the ground), Hounds, Terriers, Working dogs (guards), Toy dogs and nonsporting dogs. (all others). Even the tamest dog can suddenly develop the insticts of its wild cousin !
3. The smallest breed of dogs arethe Yorkshire terrier, the Chihuahua and the toy poodle. At adult age, "Sylvia" weighed a mere 10 ozs!
4. The heaviest breed of domesticated dog, is St Bernard group. One of them, "Bendectine" weighed 305 lbs !
5. Portugeese water dog, is considered as the rarest of all dogs; about 500 in the world; more than 90% of them are in USA only.
6. Irish wolfhound and Great Dane varieties of dogs are the tallest, growing upto 40½" at shoulders. St Bernards also grow upto 39".
7. The popularity of dog breeds varies from country to country and every year! According to American Kennel Club, presently the most 'popular' ones are : Cocker spanniel, Poodles, Labrador retriever, German shepherds, etc.
8. Dogs are sold when they are in puppy stage because it is very difficult for an adult dog to get used to a new master. Puppies of German shepherds are sold in NY at about $500.00 each. Highest paid for a puppy, is $22,000 for a Labrador retriever puppy.
9. The hound breed of dogs are used by police to track crime by scent or by sight. Greyhounds and Afghanhound track by sight, while foxhounds and bloodhounds track by scent. German Shepherds (Alsatians) are more 'guard' dogs. All these varieties are used by police. They are best trained from age 8 weeks and teach them to listen to one master only.
10. "Sabre" and "Harvey", two German Shepherds, both made high jump and scaled 11'6" wall at Nottingham, England in 1979.
11. "Bang" a greyhound, made a long jump of 30', over a gate, while chasing a hare at Brecon Lodge, England in 1849
12. Usually they live for 20 years, but most American, or well fed dogs make upto 30 years. Euthanasia is used when they reach even partial disability.
13. About 50 millions in USA, while the rest of the world has another 50 mil.
14. Although wolves are the precursors of dogs, 'dingos' were the actual forerunner of dogs. Dingo was taken to Australia by aborigines some 8000ys.ago.
15. Dogs have weak eyes and are color blind. They rely on smell and hearing.
16. Wild dog packs are all over in every country. Abandoned dogs when they group themselves in the wild, get back their primitive instincts and attack. 2 groups of such wild dogs have been sighted in Pallisides Parkway.
17. Although all may not survive, 23 puppies born at one confinement was recorded twice, one of St Bernard, and one of foxhound.
18. You bet there are !Unlike USA and other advanced countries, which have dog shows almost every fortnight at some part of the country or other, India also has lots of these dog shows.
19. Not all dogs smell funny or bad; but some especially cocker spanniels and dogs which are not regualrly bathed or taken care by owners, do smell. Dogs do develop skin infections and skin conditions like dandruff and on top of this, the dogs playfully roll over in lawns, sand wherever, and this brings the extra credit for the bad smell. In other words, a clean and well maintained dog per se does not smell bad.
20. This is the toughest question. Nobody knows the correct answer. But, all of us would have observed that a dog walks around in circles before lying down, unless it has a set place to lie down. It has something to do with spreading their property scent around their nesting site to say "keep away-this is my bed". A mother dog circles many times before it lies down to feed its sightless, deaf newborns, spreading her scent and directing to to the milk bar !

**JYOTHI SILKS & SAREES**

889 Edwards Road, Suite D23
Parsippany, NJ 07054
(201) 882-2829

Importers & Retailers

SILK SAREES * SILK SAREES * SILK SAREES

Pure Mysore Silk, Zari, Crepe, Plain & Printed Sarees

EVERY SAREE COMES WITH A BLOUSE PIECE

*****

*AND ALSO*

*Custom Made 22K Gold Jewelry*
*Made to Order As Per Samples*


THE TELUGU FINE ARTS SOCIETY, INC.

(A TAX EXEMPT AND NOT FOR PROFIT CORPORATION)
P. O. Box 11104, New Brunswick, NJ 08906.

TELUGU FINE ARTS SOCIETY

తెలుగు కళాసమితి

## MEMBERSHIP APPLICATION FORM

19___(New/Renewal)

MEMBER: (Dr./Mr./Mrs./Ms.) ____________ Last ____________ First

SPOUSE: (Dr./Mr./Mrs./Ms.) ____________ Last ____________ First

CHILDREN/: DATE OF BIRTH ____________ ____________

____________ ____________

____________ ____________

ADDRESS: ____________ No. Street

____________ City ____________ State/Zip Code

PHONE: ____________ Home ____________ Office

OCCUPATION: ____________ Member's ____________ Spouse's

I do not have any objection to publish my name/spouse's name/ children's names/chilrdren's ages/dates of birth/address/phone number/my occupation/spouse's occupation/ in TFAS annual directory. (PLEASE STRIKE OUT UNWANTED ITEMS)

SIGNATURE:____________ DATE:__________

MEMBERSHIP: ( ) LIFE $125 ( ) FAMILY $20/YR
( ) SINGLE $15/YR ( ) STUDENT $10/YR

**Please make checks to TELUGU FINE ARTS SOCIETY and mail along with duly completed application form to:**
**TFAS, P.O. BOX 11104, NEW BRUNSWICK, NJ 08906.**

Children of the members automatically become members of the TFAS Youth Association. Children above 18, working and living away from home should seek membership separately.


**WE CAN SAVE YOU MONEY**

**VISITOR'S MEDICAL INSURANCE**

NO AGE LIMIT • BEST RATE IN TOWN
MORE THAN ONE COMPANY TO CHOOSE FROM

**CALL:**

**RAMESH PATEL**

**1-800-344-9540**

CIA COMMUNITY INSURANCE AGENCY INC

QUALITY SERVICE TO THE COMMUNITY SINCE 1980


Telugu Jyothi is being sent every month to the members of the Telugu Fine Arts Society by THIRD CLASS BULK MAIL. The US Postal Authorities tell us that it normally takes one to three weeks to deliver. We cannot afford to send it by First Class Mail as it costs about $0.85 per issue. **The Post Office will not redirect the Third Class Mail unless specific instructions are given to the mail person.** When the magazine is returned to (as we have specified that the address correction is requested) TFAS is charged $0.30 -$0.45 for each such returned issue. **Therefore it is imperative on the part of the members to send in their CHANGES IN ADDRESSES AS SOON AS THEY ARE AVAILABLE.** Telugu Jyothi is the only Telugu Magazine published in the United States and distributed nationally to all members since 1984 without fail. Please help us to help you.

Change in Address:
Name:____________
Address:____________

City/State/Zip Code____________

తెలుగువారికి ప్రత్యేక వసతులతో తెలుగులో వ్యవహారం

# TASNEEM, M.D.,

PEDIATRICS

Infants, Children and Adolescents

**Office Hours By Appointment**

**136-30 Sanford Avenue, Suite B**
**Flushing, NY 11355**

**(718) 358-3100**

# LAKSHMI VADAPALLI, M.D.

Board Certified in Internal Medicine

* SPECIALIZING IN DIABETES *

New Patients Always Welcomed

Accept Co-Med, Medicare, Pro-Care, Healthways

**(201) 821-0873**

**1950 Highway 27**
**North Brunswick, NJ 08902**

Call for Hours and Appointment
Weekend and Evening Hours Available

WITH BEST COMPLIMENTS FROM

Dr. PRASAD R. GUDAVALLI

and

GOOD CARE NURSING AGENCY

1 Hanson Place, Suite 1412
Brooklyn, NY 11243

**(718) 622-4300**

Corals, Pearls, Jade, Crystals
Turquoise and Costume Jewelry
AT DISCOUNT PRICES

# *NEETHA CORALS*

IMPORTER

Call: Neeta Acharya
34-36, 70th Street
Jackson Hts. NY 11372

* 4 Blocks from Sam & Raj
* 2 Miles from Hindu Temple via Northern Boulevard
* Open 7 days by appointment
* Mail Orders Welcomed

**(718) 779-2947**

# Shanthi Travel, Inc.

194 DIAMOND BRIDGE AVENUE
HAWTHORNE, NEW JERSEY 07507

**Phone: (201) 423-4444**
**Fax: (201) 423-4459**

AUTHORIZED AGENT FOR AIR INDIA

FULLY COMPUTERIZED SYSTEM

FRIENDLY & COURTEOUS SERVICE

ASSISTANCE WITH VISAS

ALL DOMESTIC & INTERNATIONAL TRAVEL PLANNING

COMPLETE VACATION & BUSINESS TRAVEL

Please call

**Satyam or Shanthi Srikonda, CTCs**


Hours
Mon, Thurs, Fridays: 10 am - 7 pm
Tue, Wednesdays: 10 am - 6 pm
Saturday: 10 am - 2 pm

AMERICAN EXPRESS **Travel Agency** Representative

Member
ASTA
American Society of Travel Agents

# SAM & RAJ





**NEW YORK'S NEWEST LANDMARK**

Sam Raj

KING OF OVERSEAS AND DOMESTIC APPLIANCES

SEIKO AND CITIZEN
WATCHES - UP TO 50% OFF
•
LARGE SELECTION OF COLOR TV'S
•
STEREO
•
LARGE SELECTION OF HOUSEWARE PRODUCTS
•
MICROWAVE OVENS, MAJOR APPLIANCES, TELEPHONES
•
ALL KINDS OF AUDIO AND VIDEO CASSETTES
•
LARGE SELECTION OF CAMERA, V.C.R.'s & CAM CORDERS
•
CANON COPIERS

(718) 651-6969

(718) 446-1004

Sam and Raj

**The Appliance People**
37-08 74th Street, Jackson Heights, N.Y. 11372
(718) 651-6969 / (718) 651-6971

**Transfer of residence customers should call for special deals on all major appliances and shippings**

Open 7 Days A Week ➘ Years of Savings & Service